ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 02 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 204 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:25 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

బ్రిక్స్ దేశాలపై వంద శాతం పన్ను

డొనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్

ఇండియా, రష్యా, చైనా, ఇరాన్ సహా అన్ని బ్రిక్స్ దేశాలకు అమెరికా తదుపరి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆయన జనవరి 2025లో అధ్యక్ష పదవి చేపట్టగానే అన్ని బ్రిక్స్ దేశాలపై వంద

మిగతా 2లో..

నేరపూరిత ఉద్దేశ్యం ఉంటేనే శిక్షలు

కొన్ని ఆత్మహత్య కేసుల్లో శిక్ష విధించాలం

ప్రేమ, వైవాహిక బంధాల్లో ఆత్మహత్యలపై సుప్రీం

ప్రేమ, వైవాహిక బంధాల్లో బ్రేకప్, విడిపోవడం వల్ల మనస్తాపానికి గురై ఆత్మహత్య జరుగుతుంటాయి. కానీ ఈ ఆత్మహత్యల కేసుల్లో బ్రేకప్ చేసుకున్న వారిని శిక్షించేందుకు వీల్లేదని.. ఏదైనా నేరపూరిత ఉద్దేశ్యం

మిగతా 2లో..

రైతు భరోసాను కొనసాగిస్తాం

సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా

- ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- కేసీఆర్ ప్రభుత్వం బకాయి పెట్టిన రైతుబంధును చెల్లించాం
- అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల నిధులు చెల్లించాం
- 'రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం
- రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం
- రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది కాంగ్రెస్ ఒక్కటే
- నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రైతులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభవార్త తెలిపారు. రైతు భరోసాను కొనసాగిస్తామని అన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తామని తెలిపారు. ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దని చెప్పారు. వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పులమయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని చెప్పారు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ రూపంలో వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని అన్నారు. బీపీటీ, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో..

రెండేళ్ల కనిష్టానికి జీడీపీ వృద్ధి రేటు

- 6.21 శాతానికి పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణం
- 84.50కు పడిపోయిన రూపాయి విలువ
- దేశంలో కొద్ది మంది బిలియనీర్లకు మాత్రమే లబ్ధి
- దేనివల్ల ఆర్థిక వ్యవస్థలో ఎలాంటి పురోగతి ఉండదు
- పేదలు ఆర్థిక సమస్యలతో పోరాడుతూనే ఉన్నారు
- భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఆలోచన అవసరం
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచన

భారతదేశ జీడీపీ వృద్ధి రేటు రెండేళ్ల కనిష్ట స్థాయి 5.4 శాతానికి పడిపోయిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో కొద్ది మంది బిలియనీర్లు మాత్రమే లబ్ధి పొందుతున్న వరకూ ఆర్థిక వ్యవస్థలో ఎలాంటి పురోగతి ఉండదని ట్వీట్ చేశారు. రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజానీకం, పేదలు ఆర్థిక సమస్యలతో పోరాడుతూనే ఉన్నారని రాసుకొచ్చారు.

మిగతా 12లో..

ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి

- రికార్డు స్థాయిలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి
- సన్న రకం ధాన్యం 2800 కంటే తక్కువ ధరకు ప్రైవేట్ లో అమ్మకుండా చర్యలు
- లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లి లో బహిరంగ సభ
- 10 నెలల కాలంలో 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగు నీరు అందే ప్రాజెక్టు చేపట్టాలి
- రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా

మిగతా 12లో..

తీరందాటిన ఫెయింజల్ తుపాన్..

- హడలెత్తిస్తున్న ఫెయింజల్ తుఫాన్
- తమిళనాడు, పుదుచ్చేరిపై విరుచుకుపడిన తుఫాన్
- భారీ వర్షాలు, వరదలతో ఇరు రాష్ట్రాలు అతలాకుతలం
- జలసంద్రంగా మారిన చెన్నై
- తీరం వెంబడి 100 కి.మీ. వేగంతో ఈదురుగాలులు
- చెన్నైతో పాటు 6 జిల్లాల్లో రెడ్ అలర్ట్ జారీ
- వర్ష బీభత్సంతో మూతపడిన చెన్నై ఎయిర్‌పోర్ట్

బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెయింజల్ తుఫాన్ తీరం దాటింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి మధ్య కారైకాల్ మహాబలిపురం వద్ద తుఫాన్ తీరం దాటింది. ఫెయింజల్ తుఫాన్ హడలెత్తించింది.. తమిళనాడు, పుదుచ్చేరిపై విరుచుకుపడింది.. దీంతో భారీ వర్షాలు, వరదలతో ఇరు రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి.. ఈ క్రమంలో ఫెయింజల్ తుఫాన్ శనివారం రాత్రి 10:30 నుంచి 11:30 మధ్య పుదుచ్చేరి

మిగతా 2లో..

ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్టు బృందం సంయుక్తంగా కూంబింగ్

ఏటూరునాగారం అటవీప్రాంతంలో కాల్పుల మోత

ఇరు వర్గాల మధ్య భీకరకాల్పులు .. బద్రు సహా ఏడుగురు నక్సల్స్ మృతి!

ములుగు జిల్లాలోని ఏటూరునాగారంలో ఈ ఉదయం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కీలక నేతలైన నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు అలియాస్ పాపన్న సహా పలువురు ఉన్నారు. చల్పాక అటవీ ప్రాంతంలో తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్టు బృందం సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తుండగా ఇరు వర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. మృతి చెందిన మావోయిస్టులను కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35), ఎగొలాపు మల్లయ్య అలియస్ మధు (43), ముస్సాకి దేవల్ అలియస్ కరుణాకర్ (22), ముస్సాకి జమున (23), జైసింగ్ (25), కిషోర్ (22), కామేశ్ (23)గా గుర్తించినట్టు సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. వారిని నుంచి రెండు ఏకే 47 రైఫిళ్లు సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. దీనిపై ములుగు జిల్లా ఎస్పీ శబరీశ్ ప్రకటన చేశారు. మావోయిస్టులు ఇటీవల

మిగతా 12లో..



కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.16.50 పెంపు

చమురు కంపెనీలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. వాణిజ్య సిలిండర్ ధరను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధర రూ.16.50 పెరిగింది. పెరిగిన ధరలు ఆదివారం నుంచి అమలులోకి వచ్చాయి. పెంపు తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1818.50కి పెరిగింది. ధరలు పెరుగడం వరుసగా ఇది ఐదోసారి. అలాగే, ఐదు కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్

మిగతా 12లో..

6అబద్ధాలు, 66మోసాలు..

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీజేపీ చార్జిషీట్ విడుదల

ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలు ప్రచారం చేసిన కాంగ్రెస్

ఈ ఏడాదిలో ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదు

కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు

తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపాటు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచినా ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ తాజాగా చార్జిషీట్ విడుదల చేసింది. "కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ: 6 అబద్ధాలు, 66 మోసాలు" పేరుతో ఈ చార్జిషీట్ రూపొందించారు. దీనిపై తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 100 రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీని ఈ ఏడాది కాలంలో నెరవేర్చలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని కిషన్ రెడ్డి తెలిపారు. ఏమీ చేయకుండానే, కాంగ్రెస్ జరుపుకుంటున్న విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వ్యాఖ్యానించారు. విజయోత్సవాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. కాంగ్రెస్ విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని చెప్పారు. విజయోత్సవాల కోసం

మిగతా 2లో..

సిఎంగా దేవేంద్ర ఫడ్నవీస్!

మహారాష్ట్ర కుదిరిన ఏకాభిప్రాయం!.. ఎట్టకేలకు కొత్త సీఎం ఎంపిక!!

షిండే, ఎన్సీపీ నుంచి ఇద్దరు ఉప ముఖ్యమంత్రులుగా అవకాశం

మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి పేరు దాదాపు ఖరారైనట్లు తెలిసింది. మహారాష్ట్ర కొత్త సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ ఎన్నికైనట్లు సమాచారం. ఆయా వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం తెలిసింది. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లను ఉప ముఖ్యమంత్రులు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై చర్చించేందుకు గురువారం రాత్రి మహాయుతి నేతలు దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్నాథ్ షిండే, అజిత్ పవార్ హోంమంత్రి అమిత్ షాను కలిసేందుకు ఢిల్లీ చేరుకున్నారు. ఈ సమావేశంలోనే ఈ సమీకరణ ఖరారైనట్లు సమాచారం. బీజేపీ నేత ముఖ్యమంత్రి అయితే ఇరు పార్టీలకు ఎలాంటి అభ్యంతరం ఉండదని సమావేశంలో ఇరు పక్షాలు అంగీకరించాయి. ఢిల్లీలోని తన నివాసంలో మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన రెండు గంటల సుదీర్ఘ సమావేశం అర్ధరాత్రి ముగిసింది. కథనాల ప్రకారం ముఖ్యమంత్రి పదవి బీజేపీకి ఉంటుందని సమావేశంలో అంగీకరించారు. హోంమంత్రి అమిత్ షా కూడా ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల పేర్లకు అంగీకరించారు. వారిలో ఒకరు శివసేన షిండే వర్గానికి చెందినవారు, మరొకరు ఎన్సీపీ నుంచి

మిగతా 2లో..

కేసులు ఎదుర్కోవడం కొత్త కాదు

సమస్యలు, దాడులు తమను మరింత దృఢంగా మార్చుతాయి

అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ

రాజస్థాన్ రాజధాని జైపూర్ లో జరిగిన జెమ్ అండ్ జ్యుయెలరీ అవార్డుల ప్రదానోత్సవంలో అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తమపై అమెరికాలో కేసులు నమోదు కావడం పట్ల ఆయన స్పందించారు. ఇలాంటి కేసులు ఎన్నో

మిగతా 12లో..

సంపాదకీయం

తెలంగాణలో ఉత్సవాల రాజకీయం

అధికారంలో ఉన్నపుడు రాజకీయ పార్టీలకు గతం గుర్తుకు రాదు. పవర్ ఒకసారి చేజారాకే వాటికి తత్వం బోధపడుతుంది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో నెల కొన్న రాజకీయ పరిస్థితులు అందుకు తాజా ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్ విషయాన్ని ప్రస్తుతానికి అటుంచితే...ప్రస్తుతం తెలంగాణలో రాజకీయాలు వాడివేడిగా సాగుతున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన నాటి టీఆర్ఎస్ ..ప్రస్తుత బీఆర్ఎస్ నేతలు గత ఎన్నికల్లో ఓటమిని ఇప్పటికీ జీర్ణించుకున్నట్టు లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నెల నాటికి ఏడాది పూర్తవుతుంది. కాబట్టి, తెలంగాణలో సమీపంలో ఎన్నికలు లేవు. మరో నాలుగేళ్ల తర్వాత ఎన్నికలు వస్తాయి. కేంద్రం జమిలీ ఎన్నికలు ఆలోచన చేస్తే.. మరో ఐదారు నెలలు ఆలస్యం అవుతుంది. ఎందుకంటే తెలంగాణ ఎన్నికలను లోక్ సభతోనే కలుపుతుంది కానీ ముందే నిర్వహించరు. అయినా రాజకీయాలు మాత్రం వేడి తగ్గడం లేదు. పోటాపోటీగా అధికార విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. తాజాగా సెంటిమెంట్ రాజకీయాలు కూడా ప్రారంభించాయి. తెలంగాణ సాధనలో కీలక ఘట్టం బావించే కేసీఆర్ ఆమరణ దీక్షను ప్రారంభించిన రోజును 'దీక్షా దివస్'గా బీఆర్ఎస్ పార్టీ సెలబ్రేట్ చేసుకుంటోంది. ఇందులో విశేషం ఏమీ లేదు. నిజానికి బీఆర్ఎస్ పార్టీ అస్థిత్వమే తెలంగాణ సెంటిమెంట్. దీక్షాదివస్ వెనక ఉన్నది తెలంగాణ ప్రజల్లో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ని రగిలించటం మినహా మరొకటి కాదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా దీక్షా దివస్ నిర్వహించేవారు. కానీ అప్పట్లో క్యాడర్ సాదాసీదాగా చేసుకునేది. అధికార పార్టీగా ఉండటంతో అంత ఊపు ఉండేది కాదు. కానీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు. ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరంలో ఉన్నారు. రాజకీయంగా యాక్టివ్ గా ఉండటానికి ఇది చాలా అవసరం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు క్రెడిట్ మొత్తం తనదే అని దీని ద్వారా గులాబీ పార్టీ చెప్పదలుచుకుంది. ఆ పార్టీ నేతల ప్రకటనలను చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. తెలంగాణలో ఏడాది కాంగ్రెస్ పాలన లోని వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ కు ఈ సందర్భం ఒక వేదికైంది.

మరోవైపు, తెలంగాణ ఏర్పాటు ఘనత తమదే అని కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమం చేపట్టింది. తెలంగాణ ఏర్పాటుపై నాటి హోం మంత్రి చిదంబరం తెలంగాణ ప్రకటన రోజు 2009, డిసెంబర్ 9ని బీఆర్ఎస్ దీక్షా దివస్ కన్నా బలంగా ..ఘనంగా నిర్వహించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. అంటే ఇప్పుడు తెలంగాణలో ఉత్సవాల రాజకీయం జోరుగా నడుస్తోందన్నమాట. చిదంబరం ప్రకటన వెలువడిన రోజును కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిన రోజుగా సంబరాలు చేయబోతున్నారు. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరిం చబోతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఎట్టి పరిస్థితుల్లోనూ గతంలో బీఆర్ఎస్ ÷నైల్ చేసిన విగ్రహం కాదు. అంతే కాదు పాలనలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మూడో తేదీన బహిరంగసభ నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నారు. అసలు తెలంగాణ అంటేనే ఓ ఎమోషన్ . పొలిటికల్ గా అది చాలా బలమైన ఆయుధం. ఇప్పుడు రెండు పార్టీలు మళ్లీ ఈ ఆయుధాన్ని తమ వద్దకు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని అర్థమవుతోంది. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడం ద్వారా చాలా నష్టపోయామని అనుకుంటున్న టీఆర్ఎస్ మరోసారి పాత చరిష్మాను పొందాలంటే ఉద్యమ గుర్తులన్నీ మళ్లీ ప్రజల ముందు ఉంచాలని అనుకుంటోంది. అందులో భాగమే దీక్షాదివస్. కాంగ్రెస్ కూడా సోనియా గాంధీ అంగీకరించకపోతే అసలు తెలంగాణ వచ్చేదే కాదని తెలంగాణ తల్లి సోనియా అని అంటున్నారు. వీరి పోటాపోటీ రాజకీయం మరోసారి తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది.

6అబద్ధాలు, 66మోసాలు..

మొదటిపేజీ తరువాయి..

రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అలవికానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఆక్షేపించారు. హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్‌కు ఏడాది గడువు ఇచ్చామని అన్నారు. ఏడాది గడిచినా రుణమాఫీ అందరికీ పూర్తి కాలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అహంకారిపూరిత వైఖరినే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాలో అవుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాలేదని చెప్పారు. మోదీ నాయకత్వంలో తెలంగాణలో అధికారం బీజేపీదేనని తెలిపారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా సహాయం అందించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా 15వ ఆర్థిక ప్రణాళిక సంఘం నుంచి నిధులు ఇస్తుందని.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రజలు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఇక కాంగ్రెస్‌కు ప్రజా ఉద్యమాల ద్వారానే బుద్ధి చెప్పాలని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

రైతు భరోసాను కొనసాగిస్తాం

మొదటిపేజీ తరువాయి..

తమ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తుందన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గుజరాత్ గులామని విమర్శించారు. ఆయనకు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలపై చర్చిద్దాం రావాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు.

ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.2023 వానాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు.తాము అధికారంలోకి రాగానే రూ. రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. "రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది కాంగ్రెస్ ఒక్కటే. నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును మేం చెల్లించాం. అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించాం. ఆగస్టు 15నాటికి 22.22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. ఆగస్టు 15నాటికి రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేశాం. నిన్న 3.14లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ2,747కోట్లు వేశాం. ఇప్పటివరకు 25.35 లక్షలమంది రైతుల ఖాతాల్లో.. రూ.21వేల కోట్లు జమ చేశాం. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ రైతులను మోసం చేసింది. రైతు భరోసాను కొనసాగిస్తాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తాం. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దు" అని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. సన్నరకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనాలు అందించేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పులమయంగా చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. ఇది దేశంలోనే ఒక రికార్డు అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని కోరారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని తెలిపారు. గుజరాత్ గులామ్ గిరి చేసే కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి...తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలపై చర్చకు రావాలని కిషన్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.తెలంగాణపై రూ. 7లక్షల కోట్లు అప్పు ఉందని సీఎం తెలిపారు. ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీ కట్టాల్సి ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామన్నారు. 2023 వర్షాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై ప్రజలకు సన్న బియ్యం అందిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు జమ చేశామన్నారు.

సిఎంగా దేవేంద్ర ఫడ్నవీస్!

మొదటిపేజీ తరువాయి..

అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రి అవుతారు. దేవేంద్ర ఫడ్నవీస్‌ను ముఖ్యమంత్రిని చేస్తే హోం శాఖను ఆయనే కొనసాగించే అవకాశం ఉంది. ఆర్థిక శాఖ ఎన్సీపీకి వెళ్లాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో మంత్రివర్గంలో కనీసం ఒక పదవిని డిమాండ్ చేశాయి. ఎన్‌సీపీ సీనియర్ నాయకుడు ప్రఫుల్ పటేల్ నరేంద్ర మోదీ ప్రభుత్వంలో భాగం కావాలని కోరుకుంటుండగా, శివసేన కూడా క్యాబినెట్ మంత్రిత్వ శాఖపై తన వాదనను వినిపించింది.

షిండే నేతృత్వంలోని శివసేన %ఖణణ, ్రాఔణ%ని పొందుతుందని భావిస్తున్నారు. కేబినెట్‌లో పదవుల పంపకం, శాఖలు, చట్టబద్ధమైన బోర్డులు, కార్పొరేషన్ల పంపిణీ, కేంద్ర ప్రభుత్వంలో శివసేన, ఎన్‌సీపీలకు అదనపు ప్రాతినిధ్యంపై కూడా సమావేశంలో చర్చించారు. మహాయుతి కూటమిలో ఒక్కో పార్టీ గెలిచే సీట్ల సంఖ్యను బట్టి శాఖలు కేటాయించాలని భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. 43 మంది సభ్యుల కేబినెట్‌లో బీజేపీకి అత్యధిక వాటా, అంటే ముఖ్యమంత్రి పదవితో సహా 22 పదవులు దక్కుతాయని అంచనా. శివసేన, ఎన్సీపీలకు వరుసగా 12, 9 కేబినెట్ పదవులు వస్తాయని భావిస్తున్నారు. పార్టీ అంతర్గత సమాచారం ప్రకారం, శివసేన, ఎన్‌సీపీ కేంద్ర వ్యక్తిగత ఆశయం కంటే సమిష్టి పాలనకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మైత్రి ధర్మానికి ఉదాహరణగా నిలిచినందుకు తన తండ్రి పట్ల గర్వం వ్యక్తం చేస్తున్నట్లు షిండే కుమారుడు శ్రీకాంత్ షిండే సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఈ క్రమంలో శ్రీకాంత్ మహారాష్ట్ర ప్రజలతో తన తండ్రితో ఉన్న లోతైన అనుబంధాన్ని ప్రస్తావించారు. సమాజంలోని అన్ని వర్గాలకు సేవ చేయడంలో ఆయన కనికరంలేని అంకితభావాన్ని గుర్తు చేశారు. శివసేన ముఖ్య నాయకుడు, తన తండ్రిని చూసి గర్విస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాలపై విశ్వాసం ఉంచి, తన వ్యక్తిగత ఆశయాన్ని పక్కనపెట్టి కూటమి ధర్మానికి ఉదాహరణగా నిలిచారని తెలిపారు. కాగా మహారాష్ట్ర సీఎం పదవిపై నెలకొన్న ఉత్కంఠ దాదాపు తొలగిపోయినట్టే. తదుపరి ముఖ్యమంత్రి రేసు నుంచి ఏక్ నాథ్ షిండే తప్పుకున్నట్టు ఆయన మాటల ద్వారా అర్థమవుతోంది! బీజేపీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా పాటిస్తానని షిండే స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏక్ నాథ్ షిండే ఆపద్ధర్మ సీఎంగా కొనసాగుతున్నారు. ఇటీవల మహాయుతి కూటమి నేతలు కీలక సమావేశం ఏర్పాటు చేయగా, ఉన్నట్టుండి షిండే అనారోగ్యం పేరిట తన స్వగ్రామం వెళ్లిపోవడంతో ఆ సమావేశం జరగలేదు. దాంతో, సీఎం పదవిపై పీట ముడి పడింది. మీడియాతో మాట్లాడిన షిండే.... సీఎం పదవి అంశంపై స్పందించారు. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై రేపు (సోమవారం) నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. "నేను ఇప్పటికే ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట జవదాటనని బేషరతుగా మద్దతు ఇచ్చాను. మహారాష్ట్ర కోసం వారు ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని తెలిపాను" అని షిండే వెల్లడించారు. అంతేకాదు, షిండే తన అస్వస్థత గురించి తొలిసారిగా మాట్లాడారు. అనారోగ్యం నుంచి కోలుకుంటున్నానని, ప్రస్తుతం తన స్వగ్రామం దరే తాంబ్ లో విశ్రాంతి తీసుకుంటున్నానని చెప్పారు. గత రెండున్నరేళ్లుగా విశ్రాంతి తీసుకోకుండా పనిచేశానని, అందుకే ఇప్పుడు అనారోగ్యానికి గురయ్యానని వివరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. సొంతంగా బీజేపీ 132 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. శివసేన (షిండే) 57 స్థానాలతో సరిపెట్టుకుంది. దాంతో, బీజేపీ నేత, గత ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర తదుపరి సీఎం రేసులో ముందు నిలిచారు. ఫడ్నవీస్ నే తదుపరి సీఎం చేయాలన్నది బీజేపీ అధిష్ఠానం నిర్ణయంగా తెలుస్తోంది. ఇప్పుడు షిండే వ్యాఖ్యలతో ఫడ్నవీస్ కు ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్టే భావించాలి. ఏదేమైనా రేపటితో ఈ సస్పెన్స్ కు తెరపడనుంది.

తీరందాటిన ఫెయింజల్ తుపాన్..

మొదటిపేజీ తరువాయి..

సమీపంలో తీరందాటినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది పశ్చిమ-నైరుతి దిశగా నెమ్మదిగా కదులుతూ క్రమంగా బలహీన పడనుందని.. ఈ నేపథ్యంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఫెయింజల్ తుఫాన్ తమిళనాడును వణికిస్తోంది. తమిళనాడులో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. వణికిస్తోంది. నార్త్ తమిళనాడు, పుదుచ్చేరి మధ్య తీరం దాటిన తుఫాన్.. కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. తీరం వెంబడి 100 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి.. భారీ వర్షాలతో చెన్నై జలసంద్రంగా మారింది.. చెన్నైతో పాటు 6 జిల్లాల్లో రెడ్ అలర్ట్ జారీ చేసింది.. ఈదురుగాలులు, వర్ష బీభత్సంతో చెన్నై ఎయిర్‌పోర్ట్ మూతపడింది. చెంగల్‌పట్టు, మహాబలిపురం, కడలూరులో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీని కారణంగా పుదుచ్చేరిలో అత్యధికంగా 47 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా భారీ వర్షాలు కురిశాయి. నివాస ప్రాంతాలు, వీధులు నీట మునిగాయి. దీంతో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్డీఆర్ఎఫ్) సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొంటోంది. ఈదురుగాలుల ధాటికి పుదుచ్చేరిలో పలుచోట్ల చెట్లు నేలకూలాయి. ప్రభుత్వ ఉద్యోగులు దాన్ని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. పుదుచ్చేరి గతంలో ఎన్నడూ లేనంతగా కురిశాయి వర్షాలు. దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రభావిత ప్రాంతాల్లో ఒకటిగా ఉంది పుదుచ్చేరి. సహాయక చర్యల కోసం భారత ఆర్మీ కూడా రంగంలోకి దిగింది.నివాస ప్రాంతంలోకి ప్రవేశించిన వరద కారణంగా వాహనాలన్నీ నీటిలో మునిగిపోయాయి. దీని వల్ల చాలా మంది తీవ్రంగా ప్రభావితమయ్యారు. ఫెంజల్ తుపాను కారణంగా వర్షాలు, కొండచరియలు విరిగిపడ్డాయి. పుదుచ్చేరిలోని కృష్ణా నగర్ ప్రాంతంలో తుపాను, భారీ వర్షాలకు ప్రభావితమైన 2,000 మందికి పైగా ప్రజలను జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), పారామిలటరీ దళాలు పడవల ద్వారా రక్షించాయి.

తుఫాన్ బీభత్సంతో చెన్నైలో జనజీవనం స్తంభించింది. వరదల ధాటికి రహదారులు చెరువులుగా మారాయి. వరదనీటిలో వాహనదారుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. తుఫాన్ భయంతో%ా% ఫ్లై ఓవర్లపై కార్లను పార్కింగ్ చేశారు. చెన్నైలో స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటించారు. చెన్నై ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేశారు. పలు విమాన సర్వీసులను రద్దు చేశారు. తుఫాను ప్రభావంపై తమిళనాడు సీఎం స్టాలిన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాగా చెన్నై విమానాశ్రయంలో ఫెయింజల్ తుఫాను కారణంగా విమానం ల్యాండింగ్ విఫలమైంది. చెన్నై విమానాశ్రయంలో ల్యాండింగ్ సమయంలో ఇండిగో విమానం క్రాస్ గాలులో ఇరుక్కుపోయి ఊగిసలాడింది. రన్‌వేపైనే విమానం మళ్లీ టేకాఫ్ చేయాల్సి వచ్చింది. బలమైన గాలి, రన్‌వేపై నీరు నీరు నిలిచిపోవడంతో విమానం ల్యాండింగ్‌లో ఇబ్బందిగా మారింది. దీంతో మళ్లీ టేకాఫ్ చేయాల్సి వచ్చింది. తుపాను కారణంగానే విమానం ల్యాండింగ్‌లో సమస్య తలెత్తింది. కానీ, పైలట్ నేర్పుతో పెను ప్రమాదం తప్పింది. వాతావరణం అనుకూలంగా లేదని గ్రహించిన పైలట్ చాకచక్యంగా వ్యవహరించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కానీ, ఈ ఘటనకు సంబంధించి ఇండిగో నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఫెయింజల్ తుఫాన్ ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతోపాటు నెల్లూరు, కడప, చిత్తూరు జిల్లాలతోపాటు మరికొన్ని చోట్ల కూడా వర్షాలు కురుస్తాని తెలిపింది.

ఇప్పటికే.. ఫెయింజల్ ప్రభావంతో నెల్లూరు, తిరుపతిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ నేపథ్యంలో ఆదివారం, సోమవారం దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలో వర్షాలు కొనసాగే అవకాశముందని వివరించింది. రానున్న 24 గంటల్లో ఉత్తర కోస్తా జిల్లాలు కాకినాడ, కోనసీమ జిల్లాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని చెప్పింది. ఇక నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. దీంతో దక్షిణ కోస్తా తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్లు వేగంతో గాలులు వీస్తాయంది. దక్షిణ కోస్తా తీరంలో చేపల వేటకు వెళ్ల వద్దని మత్స్యకారులకు వాతావరణ విభాగం స్పష్టం చేసింది. ఇక తుఫాన్ కారణంగా రాష్ట్రంలోని అన్ని పోర్టులల్లో జారీ చేసిన ప్రమాద హెచ్చరికలు ఉప సంహరించినట్లు ప్రకటించింది. అయితే తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశ ముందని హెచ్చరించింది. ఫెంగల్ తుపాన్ కారణంగా.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లూరు పేటలో 17 సెంటిమిటర్ల మేర వర్ష పాతం నమోదు అయిందని వాతావరణ విభాగం వెల్లడించింది. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. దీంతో తగు జాగ్రత్తలు పాటించాలని ఇప్పటికే పలు జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. మరోవైపు ఈ తుఫాన్‌పై సీఎం చంద్రబాబు నాయుడు శనివారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు రియల్ టైంలో అంచనా వేసి చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

నేరపూరిత ఉద్దేశ్యం ఉంటేనే శిక్షలు

మొదటిపేజీ తరువాయి..

ఉంటేనే శిక్షించేందుకు అవకాశం ఉందని సుప్రీం కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది.తాజాగా ఒక వ్యక్తి ఆత్మహత్యకు కారణమని శిక్ష పడిన ఒక నిందితుడు సుప్రీం కోర్టులో పిటీషన్ వేయగా.. కేసు విచారణ చేసిన ద్విసభ్య ధర్మాసనం ఈ విధంగా చెప్పింది. "ఇది ఒక బ్రేకప్ చేసుకున్న కేసు. ఇద్దరు కలిసి ఉంటేనే బంధం అంటారు. కానీ ఈ కేసులో ఒకరు ఆ బంధాన్ని తెంచుకున్నారు. ఇందులో నేరం లాంటిదేమి లేదు. అందుకే నిందితుడు శిక్షార్హుడు కాదు". అని జస్టిస్ పంకజ్ మిఠాల్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ తో కూడిన ద్విసభ్య ధర్మాసనం 17 పేజీల తీర్పు వెలువరించింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కమరుద్దీన్ దస్తగీర్ సనాదీ అనే వ్యక్తి తన ప్రియురాలితో గతంలో బ్రేకప్ చేసుకున్నాడు. ఆ తరువాత ఆమె ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆమె ఆత్మహత్యకు కమరుద్దీన్ వేధింపులే కారణమని ఒక ట్రయల్ కోర్టులో ఇండియన్ పీనల్ కోడ్ లోని చీటింగ్, ఫ్రాడ్ (సెక్షన్ 420), ఆత్మహత్యను ప్రేరేపించడం (సెక్షన్ 306), రేప్ (సెక్షన్ 376) ఆరోపణలలో కేసు నడిచింది. కానీ స్థానిక కోర్టు.. కమరుద్దీన్ నిర్దోషి అని అతడిని విడుదల చేసింది. అయితే ట్రయల్ కోర్టు తీర్పునకు వ్యతిరేకంగా కర్ణాటక ప్రభుత్వ న్యాయవాది హై కోర్టులో అప్పీల్ చేశారు. ఈ కేసుని విచారణ చేసిన కర్ణాటక హై కోర్టు కమరుద్దీన్ ని చీటింగ్, ఆత్మహత్యకు ప్రేరేపించడం వంటి నేరాలపై దోషిగా తేలుస్తూ 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.25,000 ఫైన్ విధించింది.హై కోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. కమరుద్దీన్ సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేశాడు. అయితే సుప్రీం కోర్టు ఈ కేసుని మళ్లీ ముందునుంచి విచారణ చేసి.. ఈ కేసులో ముందుగా మృతురాలి తల్లి ఫిర్యాదు చేసిందని.. మృతురాలు కమరుద్దీన్‌ని ప్రేమించి అతడితో 8 ఏళ్ల పాటు రిలేషన్ లో ఉందని ఆగస్టు 2007లో ఆమె మరణించిందని వివరాలు పరిశీలించింది. నిందితుడు కమరుద్దీన్ పెళ్లి చేసుకుంటానని చెప్పి 8 ఏళ్ల వరకు మృతురాలితో శారీరక సంబంధాలు కలిగి ఉన్నాడని ప్రభుత్వ లాయర్ వాదించారు. కానీ ఆత్మహత్య చేసుకున్న యువతి తన సూసైడ్ లెటర్ లో నిందితుడే తన చావుకు కారణమని ఎక్కడా రాయలేదని దీంతో అతడు నేరస్తుడని నిర్ధారణ చేయలేమని చెబుతూ హై కోర్టు తీర్పును తప్పబట్టింది. "ఒక వేళ మృతరాలు మానసిక హింసికు గురైనా, మన సమాజంలో ఆత్మహత్యలు ఎక్కువగా డిప్రెషన్, భావోద్వేగం కారణంగా జరుగుతుంటాయి. దీంతో ఆత్మహత్యలు చేసుకునేవారు ఆ సమయంలో ఎలాంటి మానసిక స్థితిలో ఉన్నారు? ఏ కచ్చితమైన కారణాలతో ఆ నిర్ణయం తీసుకున్నారో చెప్పడం కష్టం" అని అత్యున్నత న్యాయస్థానం చెప్పింది.

బ్రిక్స్ దేశాలపై వంద శాతం పన్ను

మొదటిపేజీ తరువాయి..

శాతం పన్నులు వేస్తానని చ్చెరు. ప్రపపంచ దేశాల మధ్య వ్యాపార లావాదేవీలకు ఉపయోగించే అమెరికా డాలర్ కు బదులుగా బ్రిక్స్ దేశాలు మరో కరెన్సీని తీసుకువస్తే.. అన్ని దేశాలపై ఆంక్షలు, వంద శాతం పన్నులు మోపుతానని ట్రంప్ బెదిరించారు. అక్టోబర్ 2024లో రష్యాలోని కజకస్తాన్ ప్రాంతంలో బ్రిక్స్ దేశాల సదస్సు జరిగింది. అన్ని దేశాలు డాలర్ కు బదులుగా అంతర్జాతీయ వాణిజ్య కోసం మరో కొత్త కరెన్సీ లేదా ఆయ దేశాల కరెన్సీలోనే లావాదేవీలు చేయాలని చర్చలు జరిపారు. బ్రిక్స్ సమూహంలో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణ ఆఫ్రికా, ఈజిప్ట్, ఇరాన్, యుఎఇ తదితర దేశాలున్నాయి. ఈ దేశాలు తమ ప్రయత్నాలు మానుకోకపోతే వారితో అమెరికా వ్యాపార సంబంధాలు తెంచేసుకుంటుందని ట్రంప్ హెచ్చరించారు. దీనికి సంబంధించి సోషల్ మీడియాలో ఆయన ఒక పోస్ట్ చేశారు. బ్రిక్స్ దేశాలు డాలర్‌ని కాదని వెళితే తాను చూస్తూ ఊరుకోనని ఆ పోస్ట్ లో రాశారు. "ఈ బ్రిక్స్ దేశాలు అ

నిత్య జనగణమన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటుడు ఆనంద్ భారతి

బెల్లంపల్లి, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి)
బెల్లంపల్లి పట్టణంలో ప్రముఖ సినీ నటుడు ఆనంద్ భారతి పర్యటించి జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో పోలీసు శాఖ వారి సహకారంతో నిర్వహిస్తున్న నిత్య జనగణమన

జాతీయ గీతాలాపన కార్యక్రమంలో మరియు తిలక్ వాకర్స్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని దేశ భక్తి మరియు సమైక్యత కొరకు నిర్వహిస్తున్న నిత్య జనగణమన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని నిరుపేదలు కూలీల ఆకలి తీర్చేందుకు తిలక్ వాకర్స్ వారు నిర్వహిస్తున్న అల్పాహారం పంపిణీ మరియు జనహిత ద్వారా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం మరియ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సభ్యులని అభినందించారు నిత్య జనగణమన జాతీయ గీతాలాపన కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయం అని అన్నారు.

పోలీసులు విధులను అంకిత భావంతో నిర్వర్తించాలి

బెల్లంపల్లి, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి)
పోలీసులు తమకు అప్పగించిన విధులను అంకిత భావంతో నిర్వర్తించి ప్రజల్లో మంచి గుర్తింపు పొందాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ సూచించారు. ఇటీవల పోలీసు శిక్షణ పూర్తి చేసుకుని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు కేటాయించబడ్డ నూతన కానిస్టేబుళ్లను ఆయన ఆదివారం బెల్లంపల్లి రూరల్ సిఐ కార్యాలయంలో పరిచయం

చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏసీపి నూతన కానిస్టేబుల్లను ఉద్దేశించి మాట్లాడుతూ..... విధుల పట్ల అంకితభావంతో ఉండాలని, విధుల నిర్వర్తించే క్రమంలో ఎటువంటి రాజీ పడకూడదని, శాంతిభద్రతలు నిర్వహించడంలో తమదైన పాత్ర నిర్వహించాలని, ప్రజల రక్షణ మన కర్తవ్యం గా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ అష్టలుద్దీన్ , బెల్లంపల్లి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దేవయ్య మరియు బెల్లంపల్లి రెండవ పట్టణ ఎస్ఐ మహేందర్, తాళ్ళగురిజాల ఎస్సై రమేష్ మరియు నెన్నెల ఎస్ఐ. ప్రసాద్ లు హాజరు అయినారు.

అమ్మబడి ఆధ్వర్యంలో అన్నదానం

బెల్లంపల్లి, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్

మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ పేరు చెప్పుకోని గుప్తా దాత పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 298వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య, మేడిపల్లి రమేష్, యం డి యుసుఫ్, పాల్గొన్నారు.

సింహగర్జనకు బయలుదేరిన పట్టణ మాలలు

రామకృష్ణాపూర్, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి):
సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఆదివారం ఏర్పాటు చేస్తున్న మాలల సింహగర్జనకు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ మాల కుల సంఘం నాయకులు సుమారు 3వందల మంది హైదరాబాదుకు బస్సులలో బయలుదేరారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ మాలల ఐక్యతను చాటడమే కాకుండా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాటమే ఈ మాలల సింహగర్జనను ఏర్పాటు చేశారన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణ అవసరం లేదన్నారు. రాబోయే రోజులలో మాలలకు అన్యాయం జరుగుతే ఉద్యమ బాట తప్పదన్నారు. మాల సింహగర్జనకు తరలి వెళ్ళిన వారిలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బైరమళ్ళ మొగులయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి కనకరాజు, జిల్లా కార్యదర్శి గోక శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ దండు సదానందం పట్టణ అధ్యక్షుడు నల్లాల మురళి, ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బత్తుల మీనయ్య,క్యాతం శ్రీధర్, ప్రభు శంకర్ జంజర్ల కృష్ణ, ప్రచార కార్యదర్శి పోతుల మురళి తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల బాటపట్టిన బి ఆర్ ఎస్ వి నాయకులు.. గురుకుల ముందు ఆందోళన

బెల్లంపల్లి, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల్లో జరుగుతున్న అనేక సంఘటనలు దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో గురుకులాల బాట పట్టారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలో కాసిపేట గురుకులను బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ ల ఆధ్వర్యంలో సందర్శించగా, ప్రిన్సిపల్, సిబ్బంది, అడ్డుకొనడంతో గురుకుల ముందు బిఆర్ఎస్వి నాయకులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకొని తాళ్ల గురుజాల ఎస్సై రమేష్ అక్కడకు చేరుకొని విద్యార్థులకు పాఠశాలలోనికి వెళ్లడానికి ఎలాంటి అనుమతులు లేవని చెప్పినప్పటికీ, చూపించుకోకుండా ఆందోళన చేపట్టడంతో, ప్రిన్సిపల్ కలగజేసుకొని కొందరిని మాత్రమే లోపలికి తీసుకువెళ్లారు. దీంతో బి బి ఆర్ ఎస్ వి నాయకులు పాఠశాలలో ఉన్నటువంటి వసతులను పరిశీలించి, వండిన వంటలను పరిశీలించడం జరిగింది.
పప్పులో పూర్తిగా నీళ్లు ఉన్నాయని మీ ఇంటిలో ఇలానే తింటారా అని, వంట మనుషులను ప్రశ్నించారు. అనంతరం పాఠశాలలో ఉన్న సరుకులను కూరగాయలను పరిశీలించి. అనంతరం పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులను మీ పిల్లలకు వస్తువులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.
పిల్లలకు తామర, జ్వరం లాంటివి ఉన్నాయని, మమ్మల్ని పిల్లల్ని చూడనివ్వడం లేదని, పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తే సరైన వైద్యం అందడం లేదంటూ విద్యార్థి నాయకులకు తల్లిదండ్రులు చెప్పుకోవడం జరిగింది. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా గురుకులాన్ని సందర్శించడం జరిగిందని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకులాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా , పిల్లలకు నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం అందించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 11 నెలల్లో గురుకులాల్లో అనేక ఆత్మహత్యలు, ఆహార వికటించి విద్యార్థుల మరణాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. వెంటనే విద్యార్థులకు నాణ్యమైన భోజనం, నాణ్యమైన విద్య, అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు చైతన్య, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనాథ్,పట్టణ అధ్యక్షులు అరుణ్,నాయకులు అఖిల్,అశోక్,సాయి కిరణ్ ,శివ,పవన్ గణేష్ బి ఆర్ ఎస్ వి కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల ఆశలను అందుకోలేకపోయిన గుర్తింపు సంఘం

రామకృష్ణాపూర్, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి):
రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటస్వామి, అల్లి.రాజేందర్ ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంపై కార్మికులు అనుకున్న అంశాలపై యాజమాన్యంతో జరిగిన సమావేశంలో ప్రస్తావించకపోవడంతో పనిచేస్తున్న కార్మికులతో పాటు రిటైర్డ్, కాంట్రాక్టు కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేశారని విమర్శించారు. గుర్తింపు సంఘం స్ట్రక్చరల్ సమావేశంలో ప్రస్తావించిన అంశాలు కమిటీలు చైర్మన్ పరిధిలో అని దాటవేసినా పలు అంశాలపై అంగీకారం కుదిరిందని చెప్పుకోవడం సరైనది కాదన్నారు.మైనింగ్ స్టాఫ్ కు ఒప్పుకున్నప్పుడు ట్రేడ్స్ మెన్, ఈపీ ఆపరేటర్లకు ఇవ్వడానికి అడ్డంకులు ఏమిటని ప్రశ్నించారు. కార్పొరేట్ లో జరిగినట్లు ఏరియాలో జరిగిన సమావేశంలోనూ యాజమాన్యంను పూర్తిస్థాయిలో ఒప్పించలేదన్నారు. చలికాలంలో ఇవ్వాల్సిన గరం కోట్లను అరకొరగా యాజమాన్యం ఇస్తున్న కూడా పట్టించుకోవడంలేదని మరోవైపు ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్ కొరకు గర్భిణీ స్త్రీలు మంచిర్యాల వరకు వెళ్లి వస్తూ ఇబ్బందులు పడుతున్న పట్టించుకోలేదని కేకే ఒకటి డిస్పెన్సరీలో రక్త పరీక్షలు,ఫిజియోథెరపీ వంటి సేవలను ఏర్పాటు చేసి చర్యలను చేపట్టాలని, క్వార్టర్స్ ఎక్కువగా ఉన్నాయని కేకే ఓసీపీ కార్మికులకు మునిసిపాలిటీ ప్రకారం ఇంటికిరాయి చెల్లించకపోయినా గతంలో ప్రాతినిధ్య సంఘం ఉండి, ఇప్పుడు గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఎలాంటి ఒత్తిడి చేయకపోవడం సరైనది కాదన్నారు. మరోవైపు కార్మికులు హెల్మెట్, బూట్లు, వస్తువులు భద్రపరచుకోవడానికి సేఫ్టీ లాకర్లు లేక బైకులలో పెట్టుకుంటున్న పట్టించు కోవడంలేదని, గనులపై జరుగుతున్న సేఫ్టీ, మైన్స్ కమిటీ సమావేశాల మినట్స్

నోటీసు బోర్డుపై వేయడం లేదని విమర్శించారు. రిటైర్డ్ కార్మికులు 11వ వేతన ఒప్పందం జరిగిన ఇప్పటివరకు రివైజ్డ్ పెన్షన్ కాక చివరికి యూనియన్ ఆఫీసుల ముందు ధర్నా చేస్తామని అంటున్నా వారి సమస్యను పట్టించుకోకపోవడం వారి లాభాల వాటాను 27న చెల్లిస్తామని చెప్పి ఇప్పటివరకు వారి ఖాతాలో జమ చేయకపోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా గుర్తింపు సంఘం నాయకులు గనిలో పనిచేస్తూ పని ప్రదేశాల్లో సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, అలవాల సంజీవ్, జడల ప్రవీణ్, ఆదర్శ్, లింగాల.రమేష్ పాల్గొన్నారు.

సింహా గర్జన సభకు తరలివెళ్లిన అంబేద్కర్ యూవజన సంఘ నాయకులు

ముధోల్, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి):
బైంసా మండలం లోని దేగాం గ్రామానికి చెందిన అంబేద్కర్ యూవజన సంఘం నాయకులు మాలల సింహా గర్జన సభకు హైదరాబాద్ లోని పరేడ్ మైదానంలో జరిగే సభకు వెళ్లారు.అంబేద్కర్ యూవజన సంఘ ప్రధాన కార్యదర్శి వాగ్మరే కపిల్ మాట్లాడుతూ మాలల జాతి ఆత్మీయ సబను ఉద్దేశించి మాట్లాడుతూ,ఎదైతే భారత దేశంలో ఉన్నటువంటి మాల మాదిగలు, మరియు ఉపకులలు, ఉన్న అన్నదమ్ములవాలే ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం కులాల మధ్య చిచ్చు పెట్టి విడదీయడానికి ప్రయత్నం చేస్తోందో వర్గీకరణ అంశాన్ని మానుకోవాలని పేర్కొన్నారు.దేశంలో జరుగుతున్న ఎస్సి కులస్థులులపై అన్యాయాలని కేంద్రం ప్రభుత్వం పట్టించుకోవడంల లేదు అని

వాపోయారు ఇకనైనా మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ అనుసరిస్తున్న వైఖరి ఇకనైనా మానుకోవాలని కేంద్రం ప్రభుత్వనికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూవజన సంఘ నాయకులు నాట్యవు ముత్యం, వాగ్మరే శ్రీనివాస్, వాగ్మరే సుమిత్,వాగ్మరే ప్రేమ్ కుమార్ సింహ గర్జన సభలో పాల్గొనడం జరిగింది.

గురుకుల పాఠశాలను సందర్శించిన నియోజవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్

రామకృష్ణాపూర్, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి):
క్యాతనపల్లి మున్సిపాలిటీలో చెన్నూరు నియోజవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ ఆదివారం గురుకుల పాఠశాలను సందర్శించి,

పరిశీలించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురుకుల పాఠశాలను సందర్శించడం జరుగుతుందని, గురుకుల బాట కార్యక్రమాన్ని నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.గడిచిన 11 నెలల్లో 52 మంది విద్యార్థులు మరణించారని ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటన జరిగాయని మండి పడ్డారు. గురుకుల బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం చేయడమే కాకుండా ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటుందని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం, నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదెలు, అనిల్ రావు, జిలకర మహేష్, గడ్డం విజయలక్ష్మి, అలుగుల శ్రీలత, పారుపల్లి తిరుపతి, కోఆప్షన్ సభ్యులు రజియా, సీనియర్ నాయకులు జక్కన్న బోయిన కుమార్,రామిడి లక్ష్మీకాంత్, బొమ్మ భూమయ్య గౌడ్, నందిపేట సదానందం, ఎల్లబెల్లి మూర్తి, అర్నె సతీష్, వేనంక శ్రీనివాస్, చంద్ర కిరణ్, జాన రాజశేఖర్, ఆశనవేణి సత్యనారాయణ, పిల్లి సతీష్, మనీ తదితరులు పాల్గొన్నారు.

సకల జనుల సమానత్వం కాంగ్రెస్ పార్టీతొనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షు డు మల్లికార్జున్ ఖర్గే
కాంగ్రెస్ పార్టీతొనే అందరికీ స మన్యాయం
మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్

ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి)
సకల జనుల సమానత్వం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు అజ్మీరా రేఖా రామ్ నాయక్ అన్నారు. ఆదివారం అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ డిల్లి అధినాయకత్వం పిలుపు మేరకు డిల్లి లొ జరిగి న చలో ఢిల్లీ

కార్యక్రమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా బడుగు,బలహీన, ఆదివాసి,గిరిజన జాతి కీ రావాల్సిన హక్కుల కో సం అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ వేదికగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాటి కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వక్ఫ్ బోర్డు ను కాపాడు కోవాల ని, అందరికీ సమాన న్యాయం, సముచిత స్థానం ఉండాలని, రిజర్వేషన్ ప్రకారం ఎవరికి ఏ వర్గానికి నష్టం జరగకుండా చ ర్యలు తీసుకోవాలని పెర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే కూడ హాజరై దేశ వ్యాప్తంగా ఉన్న బడుగు వర్గా ల గళం వినిపించారు. దేశంలో పేద ప్రజలు మర్చిపోలేనివన్నీ ప్రతిష్టాత్మక నిర్ణయాలు మరె న్నో పథకాలు అమలు చేశాం అని అన్నారు. నేటి ప్రభుత్వం అనుచరిస్తున్న ధోరణి తో పేద ప్రజలు కనీస సౌకర్యాలకు కూ డా నోచుకోలేక పోతున్నారని అన్నారు.

ముధోల్ లో మాజీ ఎమ్మెల్యేలకు పేద్దపిటా

అడిగిన వెంటనే నిధుల మంజూరు

ముధోల్, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి):
నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో ఘోరపరాజయం పాలైంది.నియోజకవర్గ లో బిజెపికి

గట్టి పట్టు ఉండడంతో బీజేపీ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అత్యధిక మేజరిటీతో గెలుపొందారు.దీంతో కాంగ్రెస్ అధినాయకత్వం ముధోల్ నియోజకవర్గ పై కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి ప్రత్యేక దృష్టి సారించింనట్లు తెలుస్తోంది. దింతోఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ రావు పటేల్ ఆదే పార్టీలో కొనసాగుతున్నారు.అయితే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లను బేరీజు వేసుకున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంది.అయితే ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు కొనసాగుతున్నారు.ఎవరికి వారు తమ అనుచరుల పనులను,అభివృద్ధి పనులకు పోటా పోటీగా నిధులు మంజూరు చేయించుకుంటున్నారు.ఇందుకు జిల్లా ఇంఛార్జ్ మంత్రి సీతక్క తో పాటు ఆయా మంత్రులకు కూడా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలకు పెద్ద పీట వేస్తూ,ఆయా నిధులనుండి కోట్ల రూపాయలు మంజూరు చేయటం నియోజకవర్గంలో రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గామారింది.రాష్ట్ర లో మంత్రి గా మంచి పేరు సంపాదించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలకు నిధులు విషయంలో సమాన అవకాశలు ఇస్తూ,ఇటు పార్టీకోసం పనిచేయాలిని సూచిస్తూ, ప్రజా అవసరలకు సదరు నాయకులు చెప్పిన పనులకు కూడా నిధులు ఇస్తున్నారు.దీంతో ఇరువురి నాయకుల గ్రామాల్లో పాత పట్టును నిలుపుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ మాజీ ఎమ్మెల్యే లను కలుస్తూ నిధులు మంజూరు చేయాలని స్థానిక నాయకులు విన్నవించుకుంటున్నారు.సీఎం రీలిఫ్ పాండ్ కుడా ఈ నాయకులు ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తూ ఏకంగా మంజూరు అయిన చెక్కులను మాజీ ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు.అయితే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలహీన పడకుండ కాంగ్రెస్ అధిష్టానం అన్ని రకాల చర్యలు తిసుకుంటుదన్నా వాదనలు వినిపిస్తున్నాయి. ఇదేఏమైన ముధోల్ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయటం హర్షించదగ్గ పరిణామం అని పలువురు పేర్కొంటున్నారు.ఏది ఏమైనా ముధోల్ నియోజకవర్గంలో బీజేపీ దాటితట్టుకొని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం అయితుందో లేదో వేచి చూడాలి.

బోథ్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

బోథ్, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)
బోథ్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలోని ప్రైవేట్ కళాశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత్రికేయ సంఘం నూతన అధ్యక్షుడిగా సూది నరేష్ వి6 వెలుగు ప్రధాన కార్యదర్శిగా గొడిసెల రమణ గౌడ్ ముద్ర, కోశాధికారిగా లింగంపల్లి సంతోష్ ప్రజా పక్షంలు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా షేక్ అలీ ప్రజా జ్యోతి, మల్లెపూల గంగయ్య ఆంధ్రజ్యోతి ఇర్ల ఎర్రన్న మన తెలంగాణ, జగదీశ్వర్ రెడ్డి నమస్తే, తెలంగాణ, రాథోడ్ దేవిదాస్ నవ తెలంగాణ, మల్లేష్ ఆంధ్ర ప్రభ, బొనగిరి కార్తీక్ సాక్షి, పురుషోత్తం వార్త,నంది కేశ్వర్ ఈనాడు, సాయిని గంగాధర్ ప్రభాత సమాచారం, టి,రమేష్ తెలంగాణ వాణి, కే. ప్రవీణ్ అరణ్య, తూము సూర్యం దిశ, మునిగెల శ్రీధర్ ప్రజా శంఖారావం, కుమ్మరి వంశీ జనం సాక్షి, రాజేష్ సూర్య, మోహన్ జర్నలిస్ట్ వార్త, సంతోష్ మన చౌరస్తా,మంచికుంట సతీష్ హన్స్ ఇండియా, వర ప్రసాద్ సాక్షర,లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం తో పాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను

పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు.

బాలమల్లేష్ మృతి తీరని లోటు

నాగర్ కర్నూల్,డిసెంబర్ 01(ప్రజా జ్యోతి)
సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాల మల్లేష్ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్,జి.వార్ల వెంకటయ్యలు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కామ్రేడ్ బాల మల్లేష్ చిత్రపటానికి

పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ బాల మల్లేష్ గుండెపోటుతో శనివారం సాయంత్రం అకాలమరణం చెందారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షుడిగా,ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా,వ్యవసాయ కార్మిక సంఘాల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి స్థాయికి ఎదిగారని అన్నారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యాప్రాల్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో 1966 జూన్ 15న బాల మల్లేష్ జన్మించారని బాల మల్లేష్ ఐదేళ్ల ప్రయాయంలోనే తండ్రి సాయిలు మరణించడంతో తల్లి మల్లమ్మ అన్ని తానై పెంచారని,బాల మల్లేష్ విద్యార్థి దశలో తన ఉద్యమ సహచరుడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు ఏ.ఆర్ దేవరాజ్ కుమార్తె వందనను వివాహం చేసుకున్నారని విద్యార్థి దశలో సికింద్రాబాద్ న్యూ గవర్నర్ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తూ విద్యార్థి సంఘం కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన బాల మల్లేష్ భారత అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ లో చేరి పార్టీలో ఏ పని అప్పజెప్పినా వీర సైనికుడిగా పనిని స్వీకరించి పూర్తి చేసే వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మారేడు శివ శంకర్,రవీందర్, కపిలవాయి గోపిచారి,వెంకటమ్మ,పి కృష్ణ,కొత్త రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాలమల్లేష్ మరణం ఉద్యమానికి తీరని లోటు

–డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్

నాగర్ కర్నూల్, డిసెంబర్ 01(ప్రజా జ్యోతి)
సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాల మల్లేష్ అకాల మరణం పట్ల దళిత హక్కుల పోరాట సమితి తీవ్ర

దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆదివాదం తాడూరు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉద్యమాల వైపు మరలి తుది శ్వాస విడిచే వరకు వివిధ హోదాలలో బాధితులతో రాష్ట్రస్థాయిలో ఆయన సేవలు పార్టీకి ప్రజా సంఘాలకు అందించారని, ఇటీవల ఆయన సేవలను గుర్తించి పార్టీ సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారన్నారు. బాల మల్లేష్ మరణం కమ్యూనిస్టు పార్టీకే కాకుండా ప్రజా ఉద్యమాలకు తీవ్రని లోటని ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగడం ప్రజాసంఘాలను విస్తరింప చేయడం, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను ఉధృతం చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య,కృష్ణయ్య, నాగరాజు,శివుడు,ఆంజనేయులు,అరవింద్, బహుగుణ,వెంకటయ్య,కేశవులు,రాములు, సుల్తాన్లు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనలో వైద్య సిబ్బంది కృషి చేయాలి

–డిసెంబర్ 2 నుండి 15 వరకు ఇంటింటి సర్వే
–జిల్లా వైద్యాధికారి కె వి.స్వరాజ్యలక్ష్మి

నాగర్ కర్నూల్,డిసెంబర్ 01(ప్రజా జ్యోతి)
కుష్టు వ్యాధి నిర్మూలనలో వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె వి. స్వరాజ్యలక్ష్మి సిబ్బందికి సూచించారు.డిసెంబర్ 2 నుండి 15 వరకు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే ఉద్యమంగా సర్వే చేయాలని, దీని కోసం ఇప్పటికే కార్యాచరణ సూక్ష్మ ప్రణాళికలను

సిద్ధం చేశామని 900 బృందాలను సిద్ధం చేశామని ఆమె అన్నారు. ప్రజలు కూడా ఆరోగ్య సిబ్బందికి సహకరించి కుష్ఠ వ్యాధిని ఆరంభంలోనే గుర్తించి కేవలం 6 నుంచి 12 నెలల వరకు సంపూర్ణ చికిత్స చేసుకుంటే సులభంగా తగ్గుతుందని అన్నారు.ఈ చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉందని, మందులు ఉచితంగా లభిస్తాయని ప్రజలు తమ శరీరంపై స్పర్శ లేని తెలుపు లేదా రాగి రంగులో ఉన్న మచ్చలు కనిపిస్తే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలన్నారు.

రోడ్డు మధ్యలో గుంత,ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్01: నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని భూనీడు నుండి మద్దూరు వెళ్ళె ప్రదాన రొడ్డు మార్గంలో భూనీడు గ్రామ సమీపంలో రోడ్డు మధ్యలో భారీ వర్షాలకు రోడ్డుకిరువైపులా కోతకుగురైనాయి.అలాగే కల్వర్టుల దగ్గర గుంతలు ఏర్పడ్డాయి.ఈ ప్రదాన రొడ్డుపై ప్రతి నిత్యం వందలాది వాహనాలలో మద్దూరు వాయ భూనీడు నుండి మహబూబ్ నగర్ బయలుదేరుతుంటారు.రాత్రి వేలల్లో ప్రయాణించే సమయాల్లో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు.సంబదిత అదికారులు స్పందించి రోడ్ల మధ్యలో ఏర్పడ్డ గుంతలను పూడ్చాలని ప్రయాణికులు కోరుచున్నారు.

ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుందాం

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బద్మి శివకుమార్

జడ్చర్ల డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)
సమిష్టి కృషితో బాదేపల్లి జెడ్పిహైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు

విజయవంతం చేద్దామని రాష్ట్ర సంగీత నాటక అకాడమి మాజి చైర్మన్ బద్మీ శివకుమార్ పిలుపునిచ్చారు.ఆదివారం జెడ్పిహైస్కూల్లో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1925లో ప్రారంభమైన హైస్కూల్ వచ్చే ఏడాది 100 ఏళ్లు అవుతున్న సందర్భంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిద్దామన్నారు. అందుకు పూర్వ విద్యార్థులు అందరి సహకారం తీసుకుందామన్నారు. అదీ విదంగా ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజి ప్రజాప్రతినిధులు, ఎన్ఆర్ఎలు, వ్యాపారవేత్తలు, మేధావుల సలహాలు సూచనలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వందేళ్లు అవుతున్న సందర్భంగా అందుకు తగినట్లుగానే ఉత్సవాలు నిర్వహించుకుందామని పూర్వ విద్యార్థులు పెద్ది పెంటయ్య,కాట్రపల్లి లక్ష్మయ్య,ఎడ్ల సుదర్శన్ గౌడ్,అమరవాది విశ్వనాథం,జగదీశ్వర్, ఇంజనీర్ నర్సింహులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఉత్సవాలను వచ్చే ఏడాది నవంబర్ మాసంలో నిర్వహిస్తే బాగుంటుందన్న అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమయం ఎక్కువగా తీసుకుని అందరిని భాగస్వాములు చేయాలని, అందుకు ముందుగా కో ఆర్డినేషన్ కమిటిని వేసుకోవాలని నిర్ణయించారు. కమిటి ద్వారా ఉత్సవాల నిర్వహణకు ముందుకు వెళ్లాలని తీర్మాణించారు. దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను ఒకతాటిపైకి తీసుకువచ్చేందుకు కృషిచేద్దామని అభిప్రాయాలు వ్యక్తపరిచారు. ఈనెల 14న నిర్వహించే సమావేశానికి పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో వచ్చేందుకు ప్రయత్నించాలని, చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని, దానిని సద్వినియోగం చేసుకుందామని పూర్వ విద్యార్థులు వి.కృష్ణ, రమణాచార్య,ఇబ్రహీం, గోపాల్,ఆనంద్,కిట్టు, వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

ఏడాదిలోపే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ

రైతు పక్షపాతి ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం: మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):
తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. కేవలం 25 రోజుల్లో 21 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉందంటే అది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు.పాలమూరు లో శనివారం జరిగిన రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉమ్మడి జిల్లా రైతన్నలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన %–% ప్రజా విజయోత్సవాలలో భాగంగా మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్లో మూడు రోజులపాటు జరిగిన రైతు పండుగ ముగింపు కార్యక్రమంలో రైతన్నలు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రివర్గ సహచరులు, సలహాదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగిందన్నారు.
దాదాపు 18 వేల కోట్ల రూపాయలతో 22 లక్షల రైతు కుటుంబాలకు ఇప్పటికే రుణమాఫీ చేయగా, తాజాగా ఈ వేదిక నుంచి మరో 3,13,897 మంది రైతు కుటుంబాలకు రుణ మాఫీ చేస్తూ అందుకు అవసరమైన 2747.67 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి విడుదల చేశారని అన్నారు.తాజాగా విడుదల చేసిన నిధులతో రాష్ట్రంలో మొత్తంగా 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ జరిగింది. ఈ నిధులను విడుదల చేయడంతో పాటు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎంగారు వర్చువల్ గా ప్రారంభించారన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ప్రతి ఏడాది 20 వేల కోట్ల చొప్పున రానున్న నాలుగేళ్ళలో లక్ష కోట్ల రూపాయలతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహిళా సమాఖ్య కోసం 255 కోట్ల రూపాయలను విడుదల చేశారని చెప్పారు. ప్రజా ప్రభుత్వానికి ఇకనుంచి రైతులే బ్రాండ్ అంబాసిడర్లు. కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా, ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించిడం జరిగిందన్నారు. రైతే రాజు అని ప్రభుత్వం రైతన్నలకు రుణమాఫీ చేయడంతో పాటు వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అన్న పరిస్థితుల నుంచి రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధించడమే కాకుండా ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇచ్చిన సందర్భంలో రైతు పండుగ చేసుకుంటున్నామన్నారు.గ్రీన్ చానెల్లో నిధులు విడుదల చేయించి ఉమ్మడి పాలమూరు జిల్లాలో 20 లక్షల ఎకరాలకు నీళ్లు పారించే బాధ్యత తీసుకుంటామన్నారు. కొడంగల్ రుణం తీర్చుకోవాలని 1300 భూ సేకరణ చేసి పరిశ్రమలు స్థాపించి 25 వేల మంది మహిళలకు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ప్రయత్నం చేస్తుంటే కొందరు అడ్డుపడుతున్నరని అన్నారు. అమాయకులను

రెచ్చగొడుతున్నరు అలాంటి వారి ఉచ్చులో ప్రజలు పడవద్దని ఎమ్మెల్యే వాకిటి శ్రీ హరి విజ్ఞప్తి చేశారు. రైతు పక్షపాతైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా రైతులకు అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము ప్రజల్లో మన్నల పొందుతున్న ప్రభుత్వం పట్ల ప్రతిపక్ష పార్టీలు అసూయతో అక్కస్సుతో బురద జల్లుతున్నాయి దశాబ్ద కాలం పాటు రైతులను పట్టించుకోకుండా వ్యవసాయం దండగ అన్నవాళ్లు రైతుల పట్ల ప్రేమగా నటిస్తున్నారన్నారు. వారి నటనలను రైతులు గమనిస్తున్నారు , ప్రభుత్వం పై బురదజల్లే పని మానుకొని ప్రాంతానికి అభివృద్ధి కొరకై సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రతిపక్ష పార్టీలను ఆయన కోరారు. మాగనూరు హై స్కూల్ లో జరిగిన మధ్యాహ్నం భోజనం లో జరిగినటువంటి అవకతవకలను కారకులైన వారిని వెంటనే గుర్తించి కుట్రను చేదించి దోషులను సమాజం ముందుకు తీసుకొస్తామన్నారు. ఈ విలేకరుల సమస్యల్లో మాజీ జెడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి ,మాజీ ఎంపిపి చంద్రకాంత్ గౌడ్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.గణేష్ కుమార్, నాయకులు కట్ట సురేష్ కుమార్, గడ్డం రమేష్ ,ఫయాజ్ ,కోళ్ల వెంకటేష్ ,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లాకు రానున్న నాలుగు 108 నూతన అంబులెన్సు వాహనాలు

నారాయణపేట జిల్లా ప్రజాజ్యోతి డిసెంబర్01:
నారాయణపేట జిల్లాలో ప్రమాద సమయాల్లో అపర సంజీవనిగా సేవలం దించే '108' నూతన వాహ నాలు జిల్లాకుమరో నాలుగు అంబులెన్సులు రానున్నాయి. జిల్లాలో కొన్ని చోట్ల 108 వాహనాలు లేక ఇతర మండలాలపై ఆధారపడుతు న్నాయి. పక్క మండ లాల్లో వాహనాలు అందుబాటులో లేన ప్పుడు అత్యవసర పరి స్థితుల్లో సేవలు అందక పలువురు ప్రాణాలు కోల్పోతు న్నారు. అలాంటి పరిస్థితి రాకుండా ప్రతి మండలా నికి ఓ 108 అంబులెన్స్ ఉండేలా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మన నారం పేట్ జిల్లాకు ఊట్కూర్, దామరగిద్ద, నర్వ మాగనూరు, మండలాలకు నూతన అంబులెన్సు రానున్నాయి. డిసెంబరు 2న హైదరాబాద్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నారు. నారాయణపేట జిల్లాకు నూతన108 నాలుగు అంబులెన్సు కేటాయించినట్లుగా సమాచారంప్రతి అంబులెన్స్వాహనానికి ఆరుగురు సిబ్బంది ప్రతి వాహనంలో ఇద్దరు పైలట్లు, ఇద్దరు టెక్నీషియన్లతోపాటు వీరికి రిలీవ్ ఇచ్చేం దుకు మరో పైలట్, ఓ టెక్నీషియను ఇప్పటికే అధికారులు నియమించి ఆయా మండలాలకు కేటాయించారు.రేపు

హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారని సమాచారం ఉందని,108జిల్లా కోఆర్డినేటర్ రాఘవేంద్ర తెలిపారు

రూ.10 నాణేలను తిరస్కరిస్తున్న వ్యాపారులు

–ఆర్బిఐ నిబంధనలు పట్టని వ్యాపారులు –ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నాగర్ కర్నూల్,డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):
వ్యాపారులు కొనుగోలుదారులు ఇచ్చే రూ.10 నాణ్యాలు తీసుకోవాలని లేకపోతే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఆర్బిఐ తాజా ప్రకటన జారీ చేసిన సంగతి విధితమే.కానీ దీనికి విరుద్ధంగా వ్యాపారులు రూ.10 నాణేలు తిరస్కరిస్తున్నారని పొరుగు రాష్ట్రాలలో చెల్లుబాటులో ఉన్నాయని మన రాష్ట్రంలో ఎందుకు చెల్లుబాటు కావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు జీవనోపాధిని వెతుక్కుంటూ మన రాష్ట్రానికి వలస వస్తూ ఉంటారు, వారు ఆ రాష్ట్రం లో చెల్లుబాటులో ఉన్న రూ.10 నాణేలు ఇస్తుంటే మన వ్యాపారులు తిరస్కరిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఆర్.బి.ఐ ఉత్తర్వుల మేరకు అన్ని వ్యాపార కేంద్రాలలో రూ.10 నాణేలు చెల్లె విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి వ్యాపారులకు,వినియోగదారులకు అవగాహన కల్పించాలని,డిజిటల్ మనీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఫోన్ పే, గూగుల్ పే,పేటీఎం కు అలవాటు పడి రూ. 10 తోపాటు కొద్దిగా తిరిగిన నోట్లను వ్యాపారులు తిరస్కరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డిజిటల్ పేమెంట్లు తెలియని వారు తమ వద్ద ఉన్న నాణేలను,చిరిగిన నోట్లను ఏం చేయాలో తెలియక సందిగ్ధంలో ఉన్నారు.రూ.10 నాణేలు చెల్లుబాటులో ఉన్నాయని వాటిని తిరస్కరిస్తే ఐపిసి సెక్షన్ 124 ప్రకారం ఫిర్యాదు చేయాలని,విచారణలో

రుజువైతే మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని ఆర్బిఐ ఉత్తర్వులలో పేర్కొంది.ప్రజలకు,వ్యాపారులకు అవగాహన కల్పించి రూ.10 నాణ్యాలు తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం

కల్వకుర్తి డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):
కల్వకుర్తి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో దార సాయమ్మ అనారోగ్యంతో ఆదివారంమరణించింది.విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబసభ్యులను

పరామర్శించారు.అనంతరం తన వంతు మృతురాలి భర్త దార జంగయ్యకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేందర్, నాయకులు కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, ఎముక శ్రీహరి,పెరుమాల్ల శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

శనేశ్వర స్వామికి కార్తీక అమావాస్య అభిషేకాలు

నాగర్ కర్నూల్, డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):
బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో కార్తీకమాసం అమావాస్య ఆదివారం అనురాధ నక్షత్రంలో శ్రీ పార్థసప్త జేష్ట మాత సమేత

శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు గర్వమఠం విశ్వానాథశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారుఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తీలతాయిరా అభిషేక పూజలు నిర్వహించారని కార్తీక మాసంలో బ్రహ్మసూత్రంగల పరమ శివుని దర్శనం చేసుకుంటే పుణ్యఫలితం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ గోపాల్ రావు,సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య,అర్చకులు గర్వమఠం శాంతి కుమార్, ఉమామహేశ్వర్,గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మాలల సింహగర్జన సభకు పెద్ద ఎత్తున తరలిన మాలలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):
ఆదివారం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన

సభను విజయవంతం చేసేందుకు నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గం నుండి మాల యువకులు, మాలాలు పెద్ద ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా మఖ్తల్ కేంద్రంలోని 167 జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో మాలల సింహగర్జనకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కాదు ఎస్సీలకు 15% నుంచి 20% వరకు రిజర్వేషన్లు పెంచాలని,నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మాలలకు న్యాయం చేకూర్చాలన్న ఉద్దేశంతో నేడు హైదరాబాదులో మాలల సింహగర్జన సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి ఆనంద్, బండారి బాలు,బండారి చెన్నప్ప,రవి బండారి బండారి ఉపేందర్,బండారి రవి, బండారి కొత్త మాల రాజు, బండారి కొత్త మాలే చెన్నప్ప, మహాదేవ్,బ్యాగరి వెంకటేష్ బ్యాగరి నరసింహ నిఖిల్ బైని, బైని వెంకటేష్, బసప్ప, నరసింహ, కొప్పుల ఉదయ్,అరవింద్, నాని బండారి,కొలిమి శ్రీహరి,బండారి వెంకటేష్,అలియాస్ లెజెండ్, పుట్ట ఉదయ్ కుమార్, బేకరీ నరసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.

పేరుకే బీఎస్ఎన్ఎల్ టవర్–సేవలు ప్రైవేటు నెట్వర్క్ లవి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్01:
నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల కేంద్రములో పేరుకే బీఎస్ ఎన్ యల్ టవర్ ఉన్నా సేవలు అందించడంలో విఫలం అయిందని వినియోగదారులు వాపోతున్నారు.ఈ టవరకు అదనంగా ఏయిర్టెల్, ఐడియా, జియో సిగ్నల్ సేవలను అమర్చినారు.ప్రవేటు కంపనీలకు చెందిన సేవలు నిరంతరాయంగా అందుతున్నా గత 15 సం"ల క్రితం అమర్చిన బీ యస్ ఎన్ యల్ సేవలను మరచి ప్రైవేటు సిగ్నల్లకు ప్రాముఖ్యతను ఇస్తున్నారు.నిరంతరం ప్రత్యేక ప్యాకేజీలతో వినియోగదారులను ఆకర్షిస్తున్నా బీ యస్ ఎన్ యల్ సేవల్లో మాత్రం తరచూ అంతరాయాలు కలిగిస్తూ వారి విశ్వాసాన్ని కోల్పోయేలా చేస్తుంది.మండలంలో 19 గ్రామ పంచాయతీలలో వందల్లో ఉన్న వినియోగదారులు నేడు ప్రైవేటు సిగ్నల్ల వైపు వెళ్తున్నారు. కావునా సంబదిత అదికారులు స్పందించి బీఎస్ ఎన్ యల్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తారని కోరుచున్నారు.

నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీకి రక్తదానం

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్01:
నారాయణపేట జిల్లా మద్దూర్ మండలానికి చెందిన శ్వేత డెలివరీ కోసం పాలమూరు జిల్లా ఎస్ వి ఎస్ హాస్పటల్ లో అడ్మిట్ అవ్వగా ఆమెకు రక్తం తక్కువగా ఉంది వెంటనే బ్లడ్ ఎక్కించాలి లేదంటే హైదరాబాద్ గాంధీ హాస్పటల్ కి పంపించాలి అని డాక్టర్స్ చెప్పడంతో కుటుంబ సభ్యులు ఓ–విఈ బ్లడ్ కోసం వెతికారు.పాలమూరు లో బ్లడ్ బ్యాంకులలో ఎక్కడ దొరకక పోవడంతో ఎస్ వి ఎస్ హాస్పటల్ గైనకాలజిస్ట్ స్నేహ మేడం యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు కి సమాచారం ఇవ్వడంతో అందుబాటులో ఉన్న సోను టీం వెంటనే స్పందించి బ్లడ్ ఇపించడం జరిగింది. ఒక నిండు గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసిన దీపక్ కి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదములుతెలిపారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు,సోనూసూద్ శివ, దీపక్ నవీన్, రమేష్ పాల్గొన్నారు

కార్మిక హక్కుల కోసం పోరాడాలి

* బీసీడబ్ల్యూ -సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

మరిపెడ,డిసెంబర్01(ప్రజాజ్యోతి) కార్మిక చట్టంలో కార్మికులకు రావాల్సిన హక్కులను సాధన కోసం ఉద్యమించాలని బీసీ డబ్ల్యూ సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. ఆదివారం మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అనుబంధ సంస్థ గ్రామ కమిటీ సమావేశం అమీన్ సాబ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి హాజరైన కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ కార్మికుల శ్రమ నుండి ప్రభుత్వానికి చెల్లించిన పన్నులను సెస్స్ రూపంలో కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు గుర్తింపు కార్డులను పొందాలని కార్మికులకు ఆయన గుర్తు చేశారు. భవన నిర్మాణ రంగంలో శ్రమను ధారబోసిన కార్మికునికి 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి రూ:5000 పెన్షన్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.లేబర్ కార్యాలయంలో తర్వాత లేని కార్మికులకు లేబర్ కార్డులను జారీ చేయకూడదని అధికారులు అప్రమత్తంగా ఉండి నకిలీలను గుర్తించాలని సూచించారు.కార్మిక శాఖలో ఉన్న అవకాశాలను ఉపయోగించుకొని కొంతమంది బోకర్లు అసలైన లబ్ధిదారులకు అవకాశాలు లేకుండా చేస్తున్నారని వాటిని నియంత్రించే శక్తి అధికారులపై ఉందని కొండ ఉప్పలయ్య ఘాటుగా ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కార్మికుల హక్కులను కాపాడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు బూష్పాక ముత్తయ్య గ్రామ పాతఅధ్యక్షులు అమీన్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

- బీసీ డబ్ల్యూ- సిఐటియు గ్రామ కమిటీ ఎన్నిక

బిల్లింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ యూనియన్ (సిఐటియు) అనుబంధ సంస్థ భవన నిర్మాణ కార్మిక సంఘంగ్రామ కమిటీ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. బురహాన్ పురం గ్రామ అధ్యక్షులుగా పోసాని శ్రీనివాస్, కార్యదర్శిగా సోమవారపు సైదులు,కోశాధికారిగా గుగ్గిళ్ళ గణేష్,ఉపాధ్యక్షులుగా గుగ్గిళ్ళ ఉప్పలయ్య,సహాయ కార్యదర్శిగా బొబ్బిలి నాగరాజ్, గౌరవ అధ్యక్షులుగా అమీన్ సాబ్,మరో 10 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రతినెల ఫస్ట్ తారీఖు నాడు ఈ కమిటీ సమావేశం కావాలని జిల్లా అధ్యక్షులు నూతన కార్యవర్గానికి సూచించారు.

మున్సిపాలిటీ సమస్యలను పరిష్కరించాలి

- సిపిఐఎం పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న

మరిపెడ,డిసెంబర్01(ప్రజాజ్యోతి) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలని సిపిఐఎం పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న అన్నారు.ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ కాలని లో పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న ఆధ్వర్యంలో మైనార్టీ కాలనీ సందర్శించారు. స్థానిక సమస్యలను గుర్తించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న మాట్లాడుతూ మరిపెడం మున్సిపాలిటీ కేంద్రంలో మైనార్టీ కాలనీలోని స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ కాలనీలో సిసి రోడ్లు గాని డ్రైనేజీలు గాని వీధిలైట్లు ఏర్పాటు చేయలేదన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీ లో సీసీ రోడ్లు పట్టించుకున్న పాపాన పోలేదు ఇప్పటికైనా మున్సిపాలిటీ కేంద్రంలో కొన్ని వార్డులలో రాయి చిప్స్ పోసి కొన్ని వార్డులలో మట్టి పోసి మైనార్టీ కాలనీ గాలికి వదిలేసి పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు.మునిసిపాలిటీ అధికారులు స్పందించి వెంటనే మైనార్టీ కాలని సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని సోమన్న డిమాండ్ చేశారు. స్పందించకపోతే దశలవారీగా ఆందోళన పోరాటాల ద్వారా మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సోమన్న హెచ్చరించారు.మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న, పట్టణ కమిటీ సభ్యురాలు పాల్వాయి ఎల్లక్క , స్థానిక ప్రజలు భూపతి వెంకటేశ్వర్లు,కే యాకూబ్, మారయ్య,చారి, అక్రమ్,నాగోల్ మీరా,ముని,సునీత, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీ

రాయపర్తి ,డిసెంబర్ 1 ,ప్రజా జ్యోతి. జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ ఆదేశాలకు అనుగుణంగా అదివారంప్రజా పాలన-ప్రజా విజయోత్సవంకార్యక్రమంలో భాగంగా రాయపర్తి మండల కేంద్రంలోని జడ్పీ.హెచ్.ఎస్ రాయపర్తి పాఠశాల యందుమండల స్థాయి వ్యాసరచన పోటీలు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి. ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భారతదేశ అభివృద్ధిలో రైతుల పాత్ర అనే అంశంపై 5వ, తరగతి నుంచి 7వ, తరగతి విద్యార్థులకు జూనియర్ విభాగంలో మరియు నేనే సీఎం అయితే నా పాత్ర ఏంటి అనే అంశంలో 8వ, తరగతి నుంచి 10వ తరగతి వరకు సీనియర్ విభాగంలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.మండల స్థాయిలో గల పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఐదు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది .ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.సి.ఇ.బి సెక్రెటరీ గారే కృష్ణమూర్తి స్థానిక మండల విద్యాశాఖ అధికారి నోముల రంగయ్య హాజరయ్యారు.గారే కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం చేపడుతున్నటువంటి కార్యక్రమాలలో అవగాహన కల్పించడం కోసం భారతదేశంలో రైతుల యొక్క పాత్ర అనే అంశంపై వివిధ పాఠశాల నుంచి వచ్చినటువంటి విద్యార్థులు రైతుల యొక్క ప్రాముఖ్యత మరియు దేశాభివృద్ధిలో వారి యొక్క ఆవశ్యకత అనే అంశంపై వారి వారి ఆలోచనల మేరకు రైతులను ప్రోత్సహించాలని వివిధ రకాల పంటలు సులభ తరమైనటువంటి పద్ధతిలో పంటలు పండించాలని ఎక్కువగా కెమికల్స్ వాడకుండా రసాయన రహిత పంటలు పండించేటువంటి రైతులను ప్రోత్సహించాలని అదేవిధంగా రైతులకు మద్దతు ధర మరియు గిట్టుబాటు ధరను కల్పిస్తూ రైతులను వ్యవసాయం పట్ల ఎక్కువ లాభాలు వచ్చే విధంగా చేసిన్నాడే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.

అంతరించి పోతున్న వ్యవసాయ భూముల ప్రాధాన్యతను కాపాడండి

* కార్పొరేట్ల యొక్క భూమి కొనుగోళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
* డిసిఐసి (కన్స్యూమర్ రెడ్రెసెల్) అధ్యక్షులు చంద్రశేఖర రావు

వరంగల్ సిటీ, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి): కార్పొరేట్ సంస్థలు తమ ఆదాయ పన్నుల లెక్కల కోసం వేలాది ఎకరాలు వ్యయసాయ భూములను కొనుగోలు చేయడం, తద్వారా వ్యవసాయ రంగం నష్టపోతుండడంపై హైదరాబాద్ జిల్లా డిసిఐసి (కన్స్యూమర్ రెడ్రెసెల్) అధ్యక్షులు చంద్రశేఖర రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పద్ధతుల వల్ల భూమి వ్యవసాయ ఉత్పత్తులకు అందుబాటులో లేకుండా పోవడంతో పాటు, దేశ ఆహార భద్రతపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలు ఆదాయపు పన్నుల చట్టాల్లో అభ్యమయ్యే ఉపశమనం కోసం వ్యవసాయ భూములను భారీ స్థాయిలో కొనుగోలు చేస్తున్నాయి. అయితే ఈ భూములను వ్యవసాయ పనులకు ఉపయోగించకుండా, భవిష్యత్తులో వాణిజ్య వినియోగానికి తారుమారు చేస్తూ, భారీగా నగరాల పక్కన భూములను నిల్వ చేస్తుండటం ఒక సమస్యగా మారింది. వ్యవసాయ భూములు కార్పొరేట్ సంస్థల ఆధీనంలోకి వెళ్లడం వల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గి, మార్కెట్లో సరపరా తగ్గడం, తద్వారా ధరలు పెరగడం సాధారణమైంది. ఇది సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెంచుతుంది. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులు భూమి కోల్పోతే, వలసలు పెరుగుతాయి. ఇది పల్లెల అభివృద్ధిని దెబ్బతిస్తుంది అని పేర్కొన్నారు. వ్యవసాయ భూములను అన్య వినియోగానికి మార్చడం వల్ల పర్యావరణ సమతూల్యత దెబ్బతింటుంది. మట్టి నాణ్యత తగ్గి నీటి వినియోగం పెరగడంతో భావితరాలకు మరిన్ని కష్టాలు ఎదురయ్య ప్రమాదం ఉందన్నారు. భూములను కార్పొరేట్ సంస్థల నుండి స్వాధీనం చేసుకొని, ప్రభుత్వమే వాటిని యువతకు రైతులకు అందజేయాలని కోరుతున్నారు. ఈ భూములను సేంద్రియ వ్యవసాయం కోసం ఉపయోగించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సేంద్రియ వ్యవసాయం దేశ ఆహార భద్రతను మెరుగుపరచడమే కాకుండా, ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులకు దోహదం చేస్తుంది. యువతను రంగంలో భాగస్వామ్యం చేయడం ద్వారా బిజినెస్ వలసలపై ఆధారపడకుండా దేశ ఆర్థిక వ్యవస్థను సమతుల్యం చేయవచ్చని పేర్కొన్నారు. భూములను వ్యవసాయేతర వినియోగానికి మార్చే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆదాయపు పన్నుల చట్టాల పునర్నిర్మాణానికి కృషి జరగవలసిన అవసరముందని చంద్రశేఖర్ రావు అన్నారు. వ్యవసాయ భూముల కొనుగోళ్లపై నిర్దిష్ట పరిమితులు విధించడం అవసరమని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ భూముల కొనుగోళ్లు, వినియోగం మరియు ప్రస్తుత పరిస్థితిపై ప్రభుత్వ పర్యవేక్షణ యంత్రాంగం దృఢంగా ఉండాలని ప్రభుత్వాలకు సూచించారు.ప్రభుత్వలు తక్షణమే వ్యవసాయ భూముల ప్రాధాన్యతను గుర్తించి, కార్పొరేట్ సంస్థల ద్వారా వాటి నిర్విర్యానికి అడ్డుకట్ట వేయాలని కోరారు. వ్యవసాయ మన దేశ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ యువతతో కలిసి సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా దేశ ఆహార భద్రతను పెంపొందించవచ్చు తద్వారా వ్యవసాయ రంగాన్ని పునర్జీవింప జేయ యచ్చు అని ఆయన కుండబద్దలు కొట్టారు.

చల్వాకలో భారీ ఎన్కౌంటర్

* ఎదురు కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి
* ఆరుగురు చత్తీస్గడ్ వాసులు ఒకరు తెలంగాణ వాసి
* మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్ బద్రు అలియాస్ పాపన్న మృతి

ఏటూరునాగారం, డిసెంబర్ 1, (ప్రజా జ్యోతి) ఏటురునాగారం మండలంలోని చల్వాక గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఆరుగురు చత్తీస్గడ్ వాసులు ఒక తెలంగాణ మావోయిస్టు ఉన్నారు. మరణించిన ఏడుగురిలో ఆరుగురు పురుషులు ఒక మహిళ ఉన్నారు తెల్లవారు జామున జరిగిన ఎదురుకాల్పులలో ఏడుగురు మావోయిస్టు మృతి చెందినట్లు ములుగు జిల్లా ఎస్పీ శబరిశ్ తెలిపారు.ములుగు జిల్లాలోని వాజేడు ప్రాంతంలో వారం రోజుల క్రితం పోలీసులు ఇన్ఫార్మన్ నెపంతో ఇద్దరు గిరిజనులను మావోయిస్టులు గొడ్డలితో నరికి చంపారు. దీన్ని చాలెంజిగా తీసుకున్న ములుగు జిల్లా పోలీసులు ఏజెన్సీ తో పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు కూంబింగ్ చేపట్టారు. మండలంలోని చల్వాక అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తుండగా మావోయిస్టు తారసపడడంతో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఎదురు కాల్పుల అనంతరం పోలీసులు వెళ్లి పరిశీలించగా ఏడుగురు మావోయిస్టు మృతదేహాలు లభ్యమయ్యాయి ఇంకా కొంతమంది తప్పించుకొని పారిపోయి వుంటారని భావించి వారికోసం గ్రేహౌండ్స్ ,స్పెషల్ పార్టీ పోలీసులతో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు.మృతి చెందిన మావోయిస్టుల వివరాలు. మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (ఛత్తీస్గఢ్) ఇల్లందు,నర్సంపేట ఏరియా దళ కమాండర్,మల్లయ్య అలియాస్ మధు డిప్యూటీ కమాండర్, (పెద్దపల్లి, తెలంగాణ),ముసక దేవల్, మసక జమున ,జైసింగ్,కిషోర్, కామేష్ దళ సభ్యులు (ఛత్తీస్గఢ్) మృతి చెందారు.

యువత సరైన మార్గాన్ని ఎంచుకొని లక్ష్యం వైపు సాగాలి

వరంగల్ సిటీ, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం (డిసెంబర్ 1) సందర్భంగా నగరంలోని ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఇట్టి ర్యాలిని కళాశాల నుండి ఎంజిఎం ఐఎంఏ హాల్ వరకు నిర్వహించారు. ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వినూత్న రీతిలో సరియైన మార్గం ఎంచుకో- నా ఆరోగ్యం నా హక్కు అనే థీముపై మాస్కులు ధరించి 87 ఫీట్ల రెడ్ రిబ్బన్ తో ప్రజలను, అధికారులను అందర్నీ దృష్టిని ఆకర్షించడం ఈ ర్యాలీ యొక్క ప్రత్యేకత. వీరిని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మరియు జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా. సాంబశివరావు మరియు ఇతర అధికారులు హెచ్ఐవిపై ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రశంసాపత్రంతో కొడిమాల శ్రీనివాసరావును అభినందించడం జరిగినది.

ఈ సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ చాప కింద నీరులా ఉధృతంగా వ్యాప్తి చెందుతున్నదని గత సంవత్సరం తెలంగాణలోనే 11 వేల పైగా కొత్త హెచ్ఐవి పాజిటివ్ కేసులు నమోదైనవని ఇది చాలా ప్రమాదకరమైన విషయమని అన్నారు.

అందుచే యువత దీని బారిన పడవద్దని ఉన్నత లక్ష్యం, ఆరోగ్యం వైపు శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని హెచ్ఐవి పై ప్రజలకు క్షేత్రస్థాయి స్థాయిలో అవగాహన కల్పించవలసిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు పవన్ కళ్యాణ్, ఎస్ రాజేష్, శివరాజ్, ఫయాజ్, దేవి శ్రీ ప్రసాద్, మాన్విత, నవ్య శ్రీ, మిన్ను, స్వాతి, చిరంజీవి, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా పరిరక్షణకై విద్యార్థులు పోరాడాలి

* ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
* పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి

బచ్చన్నపేట డిసెంబర్ 01(ప్రజాజ్యోతి): ప్రభుత్వ విద్య పరిరక్షణకై విద్యార్థులు పోరాటం చేయాలని పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి అన్నారు. ఆదివారం జనగామ జిల్లా,బచ్చన్నపేట మండల కేంద్రంలో పిడి ఎస్ యు మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ముప్పై మందితో జరిగింది.ఈ సమావేశంలో పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి మాట్లాడుతూ.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ నిరుపేద,పేద,మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అందని ద్రాక్షలా తయారు చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం విద్యార్థులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పిడి ఎస్ యు జిల్లా కార్యదర్శి ఎం రాజు ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కమిటీని ఎన్నుకున్నారు పిడి ఎస్ యు మండల అధ్యక్షులుగా ఎం అజయ్,కార్యదర్శిగా టి నితిన్,కోశాధికారిగా జి బన్నీ,కార్యవర్గ సభ్యులుగా కె ప్రవీణ్,ఏ సాగర్,జి అజయ్,జి వివేకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తెలంగాణ ఉద్యమ తొలి ఉద్యమకారుడు ముదిరాజ్ కృష్ణయ్యకు ఘన నివాళులు

రాయపర్తి, డిసెంబర్ 1 ,ప్రజా జ్యోతి. రాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు పోలీసు కిష్టన్న ముదిరాజ్ అమరుడై నేటికీ 15 సంవత్సరాలు అయినా సందర్భంగా నేడు రాయపర్తి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాయపర్తి మండల అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముద్ర బోయిన సుధాకర్ ముదిరాజ్, గుంటుక యాకయ్య ముదిరాజ్ ,ముద్ర బోయిన నరేష్ ముదిరాజ్,, ముద్ర పోయిన ప్రశాంత్ ముదిరాజ్ ,బండారి దినేష్ ముదిరాజ్ బండారి శ్రీకాంత్ ముదిరాజ్ ముద్రబోయిన అభిల్ ముదిరాజ్ సోడెపు రాజు ముదిరాజ్ కుక్కల సాయి ముదిరాజ్ భాష బోయిన శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

మాలల సింహ గర్జన సభకు బయలుదేరిన రాయపర్తి మండల మాలలు

రాయపర్తి ,డిసెంబర్ 1, ప్రజా జ్యోతి. రాయపర్తి మండల జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు ఉబ్బని సింహాద్రి ఆధ్వర్యంలో హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహ గర్జన సభకు ఆదివారం బయలుదేరిన మాల మహానాడు శ్రేణులు.హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం జరిగే రాష్ట్ర స్థాయి మాలల సింహ గర్జన మహా సభకు బయలుదేరిన వరంగల్ జిల్లా,రాయపర్తి మండల మాల మహానాడు శ్రేణులు.

సాగునీటి కాలువ మరమ్మతులకు 20,000 ఆర్థిక సహాయం అందించిన ఎస్సా. అర్.అర్

రాయపర్తి ,డిసెంబర్ 1 ,ప్రజా జ్యోతి. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో చెరువు కింద పొలాలు రాళ్ల పొలం, బూరు పంపు పొలాలకు రైతుల అభ్యర్థన మేరకు జే.సీ.బీ సహాయంతో సాగునీరు పోవడానికి 20,000 రూపాయలు ఖర్చుతో కాలువ పనులను చేయించిన ఎస్సార్ .అర్.అర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో అక్కడి సమీప పొలాలకు చెందిన రైతులు గాడిపెల్లి రాములు, గుడెల్లి వెంకన్న, ఐత కొమురయ్య, మైసయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రానికి అంబులెన్స్ వచ్చేనా

* సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

మొగుళ్ళపల్లి డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి): ఈ నెల రెండవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 108 అంబులెన్సులు 213 నూతనంగా సీఎం గారి చేతుల మీదుగా ప్రారంభించబోతుండగా జయశంకర్ భూ పాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి 108 అంబులెన్స్ వచ్చేనా అని అనుమానంగా ఉందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా అయన మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ వెనుకబడిన మండలానికి కేంద్రానికి తప్పకుండా నిరుపేదలకు సౌకర్యంగా 108 అంబులెన్సు కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేస్తున్నామని నిరుపేదలు ప్రభుత్వ దవఖానకు పోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారని మొగుళ్ళపల్లి నుండి చిట్యాల కు పోవాలన్న అక్కడనుండి భూపాలపల్లికి వంద పడకల ఆసుపత్రికి పోవాలన్న నిరుపేద ప్రజలు ప్రైవేట్ వెహికల్స్ మీద ఆధారపడే పరిస్థితి ఉన్నదని . డబ్బులు లేక వైద్యం సరిగా అందగా నిరుపేదల అల్లాడిపోతున్నారని తక్షణమే రేపు మొగుళ్లపల్లి మండలానికి 108 అంబులెన్స్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అయన అన్నారు.

దుబాయ్‌లో ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు

మహాముత్తారం,డిసెంబర్ 1. ప్రజాజ్యోతి: విద్యా రంగంలో సామాజిక సేవా రంగాల్లో చేస్తున్న ఎనలేని సేవలకు గాను స్పందన ఇదా అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశంలోని దుబాయ్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ములుగుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి, రక్తదాత సామాజిక కార్యకర్త మరియు బయాలజీ ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డిలకు దుబాయ్ లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయి టీచింగ్ ఎక్సెన్స్ అవార్డులను ప్రధానం చేసి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు డా .దీప,డాక్టర్ మయాంక్ ,కిరణ్ కుమార్, ఇదా ఫౌండేషన్ చైర్మన్ శామ్యూల్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో చేస్తున్న సేవలు కు గుర్తింపు గా స్పందన ఈదా అంతర్జాతీయ సంస్థ ద్వారా అవార్డు ఇవ్వడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో సామాజిక కార్యక్రమాలు చేపట్టి పాఠశాలను ముందంజలో ఉంచాలని అన్నారు. దుబాయ్ లో అంతర్జాతీయ స్థాయి టీచింగ్ అవార్డును సంజీవరెడ్డి సతీష్ రెడ్డి అందుకోవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

టీఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్.లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

రాయపర్తి ,డిసెంబర్ 1 ,ప్రజా జ్యోతి. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనప్రజా విజయోత్సవాలుతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం అయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డిసెంబర్ 1 నుండి 9 వరకు అట్టహాసంగా ప్రజా విజయోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా 01_12_ 2024 నాడు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల రాయపర్తి నందు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అదేవిధంగా రాయపర్తి మండల స్థాయిలో నిర్వహించిన ఈ వ్యాస రచన పోటీలో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల రాయపర్తి నుండి జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో .అక్షర సాయి, సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో సహస్ర విజేతలుగా నిలిచారు. ఇందుకు పాఠశాల ప్రిన్సిపాల్ సరిత మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

రైతులకు తీపి కబురు

నాలుగో విడత రుణమాఫీకి ఏర్పాట్లు

జిల్లా వ్యాప్తంగా రూ 236.90 కోట్ల రుణమాఫీ చేసేందుకు సిద్ధం

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. రెండు లక్షల రుణమాఫీ హామీ అమలు ప్రక్రియలో భగంగాప్రభుత్వం మరోసారి నిధులను విడుదల చేసింది. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగో విడత రుణమాఫీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే మూడు విడుదలుగా

రుణమాఫీ చేసిన సర్కార్ నాలుగో విడత రుణమాఫీ కి సంబంధించి ఆదివారం జాబితాను సిద్ధం చేసి విడుదల చేసింది.మొదటి విడతగా జిల్లా వ్యాప్తంగా 99,839 మంది రైతులకు 579.14 కోట్ల రుణమాఫీ చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతగా 54551 మంది రైతులకు 632.92 కోట్లు మాఫీ చేసింది. ఆ తర్వాత మూడో విడత 33804 మంది రైతులకు 55.92 కోట్లు రుణమాఫీ చేసి నిలిపివేసింది. అయితే మిగిలిన వాళ్లకి పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని రైతులు ఆందోళన చేసిన నేపథ్యంలో ఎన్నో అరకోరల మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం మరో విడతగా రైతుల పేర్లను విడుదల చేస్తూ రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించింది. నాలుగో విడతలో నల్లగొండ జిల్లాలో 21432 మంది రైతులకు 236.90 కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే నాలుగో విడత తో రైతులందరికీ రుణమాఫీ అవుతుందా లేదా అనే దానిపై త్వరలోనే స్పష్టత రానుంది. దీనికి సంబంధించి జిల్లా వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు సిబ్బంది కూడా లిస్టు అందింది.

తెలంగాణ మలి దశ ఉద్యమ అమరుడు పోలీస్ కృష్ణయ్యకు ఘనంగా నివాళులు

మిర్యాలగూడ, డిసెంబర్ 01,(ప్రజాజ్యోతి): తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు,పోలీస్ కానిస్టేబుల్ పుట్టకొక్కుల కృష్ణయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ

సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా సైదులు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుతోనే రాష్ట్ర ప్రజల జీవితాలు బాగుపడతాయని, నీళ్లు, నిధులు, నియామకాలు దక్కుతాయని తన ప్రాణాలను లెక్క చేయని తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య అని అన్నారు.ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు బంటు సైదులు, శిరసనగండ్ల ఈశ్వర చారి,కొంక వెంకన్న, నల్లగంతుల నాగభూషణం, చేగొండి మురళి యాదవ్,సింగు రాంబాబు,వెంకటేశ్వర్లు, సలికిలాపురం యాదగిరి, జలనీల రాజశేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత బృందం అవగాహన

తుంగతుర్తి, డిసెంబర్ 0, (ప్రజా జ్యోతి):

ప్రభుత్వ పథకాలపై ఆదివారం తుంగతుర్తి మండలంలోని మొండికుంటతండా, కేశవాపురం, గానుగుబండ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కళాజాతా నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ సాంస్కృతిక

సారథి జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకు గ్యాస్ సిలిండర్, రూ.2 లక్షల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, స్కిల్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్, స్వయం సహాయక సంఘాలకు నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలపై కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, దప్పు శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మంజుల, రాధ, శిరీష, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

రైతులను ఎండబెట్టి ప్రభుత్వం పండుగలు చేస్తోంది: తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, డిసెంబర్ 1, (ప్రజా జ్యోతి):

రైతులను ఎండబెట్టి ప్రభుత్వం పండుగలు చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడు తూ... ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలమైనా రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, రైతులకు రబీ పంటలకు కాల్వల ద్వారా నీళ్లు ఎప్పుడు విడుదల చేస్తారో షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తునికి సాయిలు గౌడ్, గాజుల యాదగిరి పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్స్ కోమటిరెడ్డి బ్రదర్స్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి

నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు

పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల, వైస్ చైర్మన్ అబ్బగోని, పలువురు కౌన్సిలర్లు

క్రికెట్ టోర్నమెంట్ కు విశేష స్పందన

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

పేదలకు, చదువుకునే విద్యార్థులకు సహాయం చేయడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు అన్నారు. ఆదివారం ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో నిర్వహిస్తున్న నల్లగొండ ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ టోర్నమెంట్ కు వారు ముఖ్య అతిథిగా హాజరై నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు, పేద విద్యార్థులకు సహాయం చేయడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ ముందుంటారని అన్నారు. జిల్లా అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనయుడు ప్రతీక్ రెడ్డిని కోల్పోయిన తర్వాత ఎంతోమంది పేద విద్యార్థుల చదువుకు సహకారం అందిస్తూ వారిలో తన కొడుకుని చూసుకుంటున్నాడని పేర్కొన్నారు.ఆపదలో ఉన్న వారికి సహాయం అందించడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ మంచి మనసున్న మహోన్నత వ్యక్తులని కొనియాడారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యకు, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ సేవకు మారుపేరుగా నిల్చారని అన్నారు.ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా వారు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో మంది పేదలకు, పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఎంబిబిఎస్ విద్యార్థులతో పాటు ఉన్నత విద్యకు ఆర్థిక సహకారం అందించడంలో వారిది గొప్ప వ్యక్తిత్వం అని అన్నారు. పేదలకు సహాయం అందించడంలో వారికి రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు ఉందని తెలిపారు.

నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహ దారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తూ క్రీడాకారులకు అండగా నిలుస్తున్నాడని అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మొదటి నుంచి క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు అండగా నిలుస్తున్నాడని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా చదువుకునే ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక చేయుతనందిస్తున్నాడని పేర్కొన్నారు.

కాగా, ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల నుంచి క్రికెట్ జట్లు రావడంతో విశేష స్పందన లభించింది.

నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు, క్రికెట్ ఆర్గనైజర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఆంగోతు ప్రదీప్ నాయక్, బోనగిరి ప్రభాకర్, ముత్తినేని నాగేశ్వరరావు, జూలకంటి శ్రీనివాస్, ఆలకుంట్ల మోహన్ బాబు,బొజ్జ శంకర్, ఇంతియాజ్, బోగరి ఆనంద్, ఏర్పుల రవి, ఆమేద్, చిన్నాల జానయ్య, మధుసూదన్ రెడ్డి, పున్న గణేష్, ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, నాళ్ల వెంకటేశ్వర్లు, పారేపల్లి శ్రీనివాస్, ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, పిల్లి రమేష్ యాదవ్, ముత్తినేని శ్యామ్,ఎండి ఖలీల్, నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి, గుండగోని సాయి, వజ్జ రమేష్, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, పేర్ల ఈశ్వర్, మహమ్మద్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్, ఏర్పుల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే కేసుల తగ్గుముఖం

జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ హరికృష్ణ

ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ కార్యాలయంలో సెమినార్

హాజరైన పాఠశాల విద్యార్థులు, ఆధ్యాపకులు

రీల్ మేకింగ్, డ్రామా స్కిట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

హెచ్ఐవి నిర్మూలనకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

ప్రజలలో అవగాహన పెరగడం వల్లే 9.0 శాతం గా వున్న హెచ్ఐవి పాసిటివిటీ 0.5 శాతం కు తగ్గిందని జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ హరికృష్ణ అన్నారు.గర్భిణీ స్త్రీలలో తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి

సోకకుండా కాపాడటం, ఏఆర్టి మందుల ప్రభావం కూడా హెచ్ఐవి తీవ్రత తగ్గించడం లో ప్రముఖ పాత్ర వుందని పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఆదివారం ఎయిడ్స్ పై సెమినార్ నిర్వహించారు.

ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ హరి కృష్ణ హాజరుకాగా, ఆర్ఆర్సి కన్వీనర్ డాక్టర్ సమత, ప్రభుత్వ, ప్రైవేట్, స్వచంద సంస్థలు ప్రతినిదులు, నల్లగొండ పట్టణం లోని వివిద కళాశాలల విద్యార్థులు, అధ్యపకులు ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమ అధికారి సుధాకర్ మాట్లాడుతూ హెచ్ఐవి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న పలు హెచ్ఐవి నియంత్రణ కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమం అనంతరం రిల్ మేకింగ్,డ్రామా స్కిట్, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమాతులను అందజేశారు. అదేవిధంగా సేవలందిస్తున్న సిబ్బంది కి మొమెంటోలు, ప్రశంస పత్రాలు అందజేశారు. చివరగా హెచ్ఐవి నివారణ కోసం ప్రతి

ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం సాయంత్రం స్థానిక ఏ ఆర్ టి కేంద్రంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆద్వర్యంలో వివిద ప్రభుత్వ, ప్రైవేట్ స్వచంద సంస్థల సహకారం తో హెచ్ఐవి తో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని క్యాండిల్ లైట్, విజిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పలువురు ఎన్జీవోలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

"2 కె రన్" ర్యాలీ ప్రారంభం

ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా" 2 కె రన్"

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి)

జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మట్లాడుతూ తెలంగాణ

ప్రభుత్వము ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతోందని డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు జరిగే అన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు 2 కె రన్ ప్రోగ్రాం చాలా విజయవంతంగా నిర్వహించామని ఇదే స్ఫూర్తితో జిల్లా అధికారులు వారి వారి షెడ్యూల్స్ ప్రకారంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలని తెలియజేస్తూ ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని అన్నారు . విజయ పథములో ముందుకు తీసుకుపోవాలి అని ఇట్టి విజయోత్సవాలు ప్రజల కు అర్థం అయ్యే విధంగా ముందుకు తీసుకుపోవాలని సూచించారు. సెల్ ఫోన్ వద్దు ఆటలే ముద్దు, మహిళ లకు వరం మహాలక్ష్మి పథకం, రైతుల

అండ రైతు బరోసా , అంటూ నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమం లో , ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి , మున్సిపల్ కమీషనర్ రామాంజనేయ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కే. ధనంజనేయులు, హెరిటేజ్ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి , అంజయ్య ,దిడ్డి బాలాజీ . జిల్లా అధికారులు మరియు సిబ్బంది, నవభారత్ యువజన సంఘం నాయకులు కరుణ్ , విద్యార్థులు, జాతీయ , అంతర్ జాతీయ క్రీడాకారులు, యువతి యువకులు, క్రీడా ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

ప్రభుత్వం పెండింగ్ డీఏలను చెల్లించి నూతన పిఆర్సి ప్రకటించాలి

- టి జి యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణ కాంత్ నాయక్

మిర్యాలగూడ, డిసెంబర్ 01,(ప్రజాజ్యోతి):

తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు మంజూరు చేయవలసిన మూడు డి ఎ బకాయిలను చెల్లించి, నూతన పిఆర్సి అమలు చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణకాంత్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు పట్టణంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బానోత్ సైదులు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూడ్ తిరుపతి నాయక్, ఆధ్వర్యంలో

సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని, ఉపాధ్యాయులందరూ ఐక్యతతో ముందుకు వెళ్లాలన్నారు. ఉపాధ్యాయుల క్షేమం కోసమే తమ సంఘం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని మండలాలకు రెగ్యులర్ ఎంఈఓ లను నియామకం చేయాలని కోరారు. అనంతరం దామరచర్ల, అడవిదేవులపల్లి, త్రిపురారం, వేములపల్లి మండలాలకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మక్లా నాయక్, అరుణ, శంకర్, శ్రీనివాసరావు, బాలు, గిరి, విద్యాచందర్, రాంజీ, కపురా, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బానోత్ సైదులు నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, జిల్లా నాయకులు భాషా నాయక్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్ మాట్లాడుతూ సంఘం బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఐక్యతతో ముందుకు వెళ్లాలని కోరినారు.ప్రభుత్వం ఉద్యోగులకు మంజూరు చేయవలసిన పెండింగ్ లో ఉన్న 3 డీఏ లను సకాలంలో చెల్లించి, నూతన పి ఆర్ సి అమలు చేయాలని కోరారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బానోత్ సైదులు నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసమే తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం కట్టబడి పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడు తిరుపతి నాయక్ మాట్లాడుతూ రాష్ట్రం లో రెగ్యులర్ మండల విద్యాధికారులను నియమించాలని అన్నారు ఈ సమావేశంలో మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి, త్రిపురారం, వేములపల్లి మండలాల నూతన కార్యవర్గానికి ఎన్నికల అధికారిగా తిరుపతి నాయక్ భాషా నాయక్ వ్యవహరించి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టిజియుఎస్ నాయకులు మక్లా నాయక్, అరుణ,శంకర్, శ్రీనివాసరావు, బాలు నాయక్,గిరి నాయక్, విద్యాచందర్ నాయక్,రాంజీ, కపూర నాయక్, రాందాస్ నాయక్, బాబు నాయక్, కొర్ర శ్రీను, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమ తొలి అమరవీరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకుని మండల ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం

ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండ్ల భాస్కర్ ముదిరాజ్ జింకల బసవయ్య చిట్టి శ్రీనివాస్ జినుకల యాదగిరి ముదిరాజ్ చింతల రామచంద్రం వనం అశోక్ జింకల భాష వనం శ్రీనివాస్ జినుకల కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు..

చండూర్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి)

చండూరులో రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం ఆదివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పన్నెండవ నెల

నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణలు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు,అభివృద్ధి సమానంగా ప్రజలకు అందించాం

*** డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఏడాది పాలనాలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలను ప్రజలకు సమానంగా అందించడం జరిగిందని డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడానికి ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి రాక్షస పాలనను పక్కకు పెట్టి ప్రజా పాలన ను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందనీ, టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పలు చేసి అన్ని శాఖలను విచ్ఛినం చేసిందని, టిఆర్ఎస్ రాష్ట్రాన్ని చేసిన విచిన్నాని బాగు చేస్తునే మరో ప్రక్క ప్రజలకు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్ అందించడం గానీ, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ఇందిరమ్మ కమిటీలను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రజా పాలన లో ప్రజా దర్బార్, అభయహస్తం, ప్రజావాణి ఏర్పాటు చేయడం జరిగిందని, వ్యవసాయ రంగంలో రైతుల కొరకు రైతు రుణమాఫీ చేయడం గానీ, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేయడం గానీ, రైతు భరోసా అందించడం గానీ, పంటల బీమా అందించడంగాని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం గానీ, కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక అధికారులను నియమించడం గాని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, అదే విధంగా గడిచిన సంవత్సర కాలంలోనే 50 వేల ఉద్యోగాలను నియమించడం జరిగిందని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని ,గతంలో ఆట బొమ్మగా చూసిన టిఎస్పిఎస్సి ని ప్రక్షాళన చేసి విద్యార్థుల జీవితాలు ఆగమ్యగోచరంగా కాకుండా బలంగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తూ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గల్ఫ్ కార్మికుల కొరకు ప్రజావాణి ఏర్పాటు చేసి గల్ఫ్ బాధితులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. విదేశీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని, గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విపరీతమైన అప్పులు చేయడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని మానాల మోహన్ రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదిలోనే తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు 57 వేల కోట్లు ఖర్చు చేసిందని, రెండు లక్షల రుణమాఫీ ద్వారా 25 లక్షల మంది రైతులను రుణ విముక్తి చేయడం జరిగిందని, వీటికి తోడుగా రైతులకు సాగునీరు అందించే ప్రాజెక్టుల పనుల నిర్వహణకు దాదాపు పదివేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, గడిచిన పది ఏళ్లలో టిఆర్ఎస్ చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు ప్రతినెల 59,509 కోట్ల మిత్తిని చెల్లిస్తుందని, అదేవిధంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, విద్యుత్ సబ్సిడీ, స్కాలర్షిప్ పథకాలకు 60 వేల కోట్లు ఖర్చు చేసిందని, బిసి మైనారిటీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలకు గల్ఫ్ కార్మికుల సంక్షేమం కొరకు 9240 కోట్లు ఖర్చు చేసిందనీ ఆయన అన్నారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా తొలి 48 గంటల్లోనే మహిళలకు, ట్రాన్స్ జెండార్లకు, విద్యార్థినిలకు, బాలికలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పథకం ద్వారా ఇప్పటివరకు మూడు కోట్ల 26 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, తద్వారా మహిళలకు 129.53 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని, సగటున జిల్లాలో రోజుకు 93 వేల మంది మహిళలు బస్సులు ఉచిత సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో ఇచ్చిన హామీ మేరకు 500 కే వంట గ్యాస్ సిలిండర్ అందించడం ద్వారా జిల్లాలో 2.20 లక్షల కుటుంబాలకు 20. 50 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగిస్తున్న 2.47 కోట్ల కుటుంబాలకు జీరో బిల్లు అమలు అవుతుందని, తద్వారా 86.48 కోట్ల మేరకు లబ్ధి చేకూరిందని ఆయన తెలిపారు. అందులో 75.85 కోట్ల రూపాయలను ట్రాన్స్కో కు తెలంగాణ ప్రభుత్వం చెల్లించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పంట రుణాల మాఫీ ద్వారా రెండు లక్షల లోపు ఉన్న రైతులకు దాదాపు జి ల్లాలో 100612 మంది రైతులకు వారి వారి ఖాతాలో 782.30 కోట్లు జమ చేయడం జరిగిందని తద్వారా రైతులు రుణ విముక్తి చెందారని తెలిపారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు నిజం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రభుత్వం ఇప్పటికే రెండు వేల కోట్ల రూపాయలను వడ్డీ రూపంలో చెల్లించడం జరిగిందని, త్వరలోనే నిజం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి, ఉత్తర తెలంగాణలోని రైతులకు మేలు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇంత చేస్తున్న కూడా ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని, ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతిపక్షాల కండ్లకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూడా చైర్మన్ కేశవేణు, గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ ,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్ ,జిల్లా సేవదళ్ అధ్యక్షులు సంతోష్ ,జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు అఖిల్, శశి కుమార్ ,సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు వయసుతో సంబంధం లేదు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: క్రీడలకు వయసుతో సంబంధం లేదని, ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు నిరంతర ప్రక్రియ అని ఏఆర్ ఏసీపీ కందులూరి నాగయ్య తెలిపారు. నిజామాబాద్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులు ఫోన్లకు దూరంగా ఉండి మైదానానికి రావాలని పిలుపునిచ్చారు. 30 నుంచి 75 ఏళ్లలోపు సుమారు 200 మంది మాస్టర్ అథ్లెట్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీను, నాయక్ గోపిరెడ్డి, నితా రెడ్డి రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ కార్యదర్శి విజయ్ కాంత్, ప్రభు కుమార్, రేఖా రాణి, పల్లవి, ప్రతిభ, అనురాధ పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

జిల్లా ఎస్పీ	8712686100
సీసీ ఎస్పీ	8712686099
అడిషనల్ ఎస్పీ	8712686101
సిసి అడిషనల్ ఎస్పీ	8712686098
అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్	8712686102
డీఎస్పీ కామారెడ్డి	8712686103
డీఎస్పీ ఎల్లారెడ్డి	8712686104
డి.ఎస్.పి బాన్సువాడ	8712686105
డి ఎస్పీ వర్టికల్	8712686106
డిఎస్పి ఏఆర్	8712686107
ఎస్ బి సి ఐ 1	8712686108
ఎస్పి సీఐ 2	8712686109
ఎస్పి ఎస్ఐ	8712686110
రిజర్వ్ ఇన్స్పెక్టర్	8712686111
సిఐ సి సి ఎస్	8712686112
ఎమ్‌టివో	8712686115
పోలీస్ కంట్రోల్ రూమ్	8712686133
ఎస్పి కంట్రోల్ అండ్‌డిఎస్ ఆర్	8712686135
సీఐ కామారెడ్డిటౌన్	8712686145
కామారెడ్డి ఎస్సై వన్	8712686146
కామారెడ్డి ఎస్ఐ 2	8712686147
కామారెడ్డి రూరల్ సీఐ	8712686148
ఎస్సైఓ దేవన్ పల్లి	8712686149
ఎస్సైఓ దేవన్ పల్లి	8712686150
ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి	8712686151
ఎస్ హెచ్ఓ రామారెడ్డి	8712686152
బిక్నూర్ సర్కిల్ సిఐ	8712686153
ఎస్ హెచ్ ఓ బిక్కనూర్	8712686154
ఎస్సై టూ బిక్కనూర్	8712686155
ఎస్ హెచ్ ఓ దోమకొండ	8712686156
ఎస్ హెచ్ ఓ బిబిపేట	8712686157
ఎస్ హెచ్ ఓ రాజంపేట	8712686158
సీఐ ఎల్లారెడి	8712686159
ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి	8712686160
ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట	8712686161
ఎస్ హెచ్ ఓ లింగంపేట	8712686162
సీఐ సదాశివనగర్	8712686163
ఎస్ హెచ్ ఓ సదాశివనగర్	8712686164
ఎస్ హెచ్ ఓ గాంధారి	8712686165
ఎస్ హెచ్ ఓ తాడువాయి	8712686166
సీఐ బాన్సువాడ టౌన్	8712686167
ఎస్సై బాన్సువాడ వన్	8712686168
ఎస్సైబాన్సువాడ టు	8712686169
సీఐ బాన్సువాడ రూరల్	8712686170
ఎస్ హెచ్ ఓ పిట్లం	8712686171
ఎస్ హెచ్ ఓ నిజం సాగర్	8712686172
ఎస్ హెచ్ ఓ బీర్ కూర్	8712686173
ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్	8712686174
బిచ్కుంద సిఐ	8712686175
ఎస్ హెచ్ ఓ బిచ్కుంద	8712686176
ఏస్ ఎచ్ వో మద్నూర్	8712686177
ఎస్ హెచ్ ఓ జుక్కల్	8712686178
ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్	8712686179
షీ టీం కామారెడ్డి	8712686094

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

విద్యార్థి మృతి చెందటం బాధాకరం

కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ రజినీకాంత్.

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: మా విద్యా సంస్థలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి శివ జశ్విత్ రెడ్డి మృతి చెందటం బాధాకరమని కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ రజినీకాంత్ అన్నారు. ఆదివారం విద్యార్థి మృతి పై విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. విద్యార్థి మృతి చెందడానికి ఒక రోజు ముందు నుంచి ఘటన చోటు చేసుకునే వరకు జరిగిన, సీసీ ఫుటేజీలను విడుదల చేశారు. రోజూలాగే తోటి విద్యార్థులతో హుషారుగా ఉన్న విద్యార్థి గురువారం ఉదయం అందరితోపాటు 6గంటలకు నిద్రలేచాడని, అతడు టిఫిన్ చేయడంతోపాటు క్లాస్ లకు హాజరయ్యాడని, వాలీబాల్ ఆడాడని అన్నారు. అదే రోజు రాత్రి 7.30 గంటలకు స్టడీ అవర్స్ ప్రారంభం కాగా, 7.45 గంటలకు శివ జశ్విత్ బెడ్ షీట్ వెంట తీసుకురావడంతో ఉపాధ్యాయుడు బెడ్ షీట్ ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించగా చలిగా ఉందని సమాధానం ఇచ్చాడని, వెంటనే సదరు ఉపాధ్యాయుడు మరో ఇద్దరు విద్యార్థులను తోడుగా జశ్విత్ ను రూమ్ కి పంపించాడని, రాత్రి 11 నుంచి 12 గంటల మధ్య వాంతి చేసుకోవడం తోటి విద్యార్థులు వచ్చి అక్కడే ఉన్న ఉపాధ్యాయుడికి తెలిపారన్నారు.

ఉపాధ్యాయుడు వామిడెక్స్- ఎండీ టాబ్లెట్ తోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ తాగించారని అన్నారు. ఆ తరువాత నిద్రపోగా ఉపాధ్యాయుడు ఒంటి గంటకు వెళ్లి మళ్లీ అడుగగా సమస్యేమీ లేదని బాగానే ఉన్నానని సమాధానమిచ్చాడన్నారు.

29 ఉదయం రాహుల్ వార్డెన్ నిద్ర

లేపి ప్రయత్నం చేయగా, విద్యార్థులు ఎవరు నిద్రలో నుంచి మేల్కొనలేదని, 6.30 నిమిషాలకు వంశీ అనే ఉపాధ్యాయుడు రూమ్ కి వెళ్లి విద్యార్థులను నిద్రలేపారని, 6:30 నుంచి ఏడున్నర వరకు విద్యార్థులు అందరూ కాలకృత్యాలు తీసుకొని, పాఠశాల వెళ్లేందుకు సిద్ధమయ్యారన్నారు. హాస్టల్లో ఉన్న బోండ టిఫిన్ తిననని చెప్పడంతో దోషకావాలని అనడంతో బయట హోటల్ నుంచి దోష కోసం పంపించారని, 7:48 నిమిషాలకు తల్లిదండ్రులతో మాట్లాడించగా, పాలు తాగానని విద్యార్థి తల్లిదండ్రులతో చెప్పాడన్నారు. ఈశ్వర్ ఉపాధ్యాయుడు హాస్పిటల్ తీసుకు వెళ్తా అంటే తల్లిదండ్రులు వచ్చిన తర్వాతనే వారితో వెళ్తానని చెప్పడంతో ఆలోపు దోష తీసుకురావడంతో బయట నుంచి తీసుకువచ్చిన దోష తినిపించారని అన్నారు. 9:50 నిమిషాలకు తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకోగా, తల్లిదండ్రులు వచ్చారని చెప్పడంతో విద్యార్థిని 9:55 నిమిషాలకు కృష్ణ అనే అతనితో బాబుని కిందికి తీసుకు వస్తున్న సమయంలో కిందికి వచ్చిన తర్వాత నడవలేక కూర్చున్నాడని అన్నారు. విద్యార్థి అమ్మానాన్న గంగాధర్ సార్ తో కలిసి కారులో తీసుకువెళ్లి ప్రతి హాస్పిటల్ లో అడ్మిట్ చేసారని అన్నారు. డాక్టర్లు చూసి విద్యార్థి చనిపోయినట్లు నిర్ధారించారని అన్నారు. మా పాఠశాలలో విద్యార్థులను కంటికి రెప్పల కాపాడుకుంటామని, ఆ విద్యార్థికి అనారోగ్య కారణంగా చనిపోవడం మమ్మల్లి ఎంతగానో బాధకు గురి చేసిందన్నారు. మా పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు విద్యనుభ్యసించి ఉన్నతంగా ఎదిగారన్నారు. కావాలని మేము విద్యార్థిని చావుకు కారణం కావాలని ఎవరు చూడరని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పేరు గాంచిన విద్య సంస్థగా మేము నిర్లక్ష్యంగా వ్యవహరించలేదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మాపై నమ్మకం, విశ్వాసంతో తమ పాఠశాలలో వేలాదిమందికి జీవనోపాధిని అందిస్తున్న సంస్థ అని అన్నారు. ఏది ఏమైనా విద్యార్థి మృతికి మా విద్యా సంస్థ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం అన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

*** బోనస్ ఇవ్వకుండా కొనుగోలు కేంద్రాలు ఆలస్యం**
*** రైతుబంధు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు**
*** మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కెసిఆర్ అంటే అభిమానం ఉన్న రుణ మాఫీ కోసం కాంగ్రెస్ కు ఓట్లు వేసి గెలిపించారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రెస్ మీట్ లో పచ్చి అబద్ధాలు, నీతి మాలిన మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. ఆయన ప్రస్టేషన్ లో గ్రాఫ్ దిగిపోతున్న సందర్భంగా, అత్యంత వేగంగా దిగిపోతున్న గ్రాఫ్ ఉన్న ముఖ్యమంత్రి అని ఆయన వద్దకు చేరిందని అన్నారు. ఆడలేక మద్దెల మీద ఏడ్చినట్లు ఉందన్నారు. 6 గ్యారంటీ, 630 ఎన్నికల సమయంలో 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి. ఇప్పుడు ఒక్క హామీ కూడా పూర్తి కావటం లేదన్నారు. బుడబుక్కలోడు, బుద్దర్ ఖాన్ పాలన, బుల్డోజర్ పాలన అయ్యిందని విమర్శించారు. మహబూబ్ నగర లో నిండా ముంచి రుణ మాఫీ చేశామని మాట్లాడుతున్నారని తెలిపారు. చెప్పిన అబద్ధాలు 100 సార్లు చెబితే నిజం అవుతదనుకుంటే అది సరికాదు అని అన్నారు. రుణ మాఫీ విషయంలో 60 లక్షల మంది అంచనా ఉంటే 40 వేల కోట్లు రుణాలు తీస్కున్నారని తెలిపారు. 39 లక్షల మంది రైతులు ఉంటే కేవలం 3 లక్షల మందికి రూ. 2700 కోట్లు చేసి మొత్తం రుణ మాఫీ చేశామని రైతు పండగ చేసారని ఎద్దేవా చేశారు. 36 లక్షల మందికి, రూ.20 వేల కోట్లు చేయాలి అని డిమాండ్ చేశారు. ఇంకా 50 శాతం చేయాల్సి ఉందని అన్నారు. జిల్లా లో 37952 1రైతులు ఉంటే 201967 మందికి రుణ మాఫీ అయిందని, ఉమ్మడి జిల్లాలో ఇంకా 179000 మందికి రుణ మాఫీ కావాలని తెలిపారు. 100 శాతం అయింది అని అనటం సరికాదన్నారు. నిజామాబాద్ రుణ మాఫీ 51 శాతం మందికి ఇంకా కాలేదని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో కేసీఆర్ రుణమాఫీ రూ.2511కోట్లు చేస్తే రూ.1518 కోట్లు కాంగ్రెస్ చేసిందని తెలిపారు. కల్లబొల్లి మాటలు ఆపి అందరికీ రెండు లక్షల రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా 179000 రైతులకు రుణ మాఫీ చేయాలని తెలిపారు. అందరికీ రుణమాఫీ అయ్యేవరకు వెంటాడుతామని హెచ్చరించారు. వరి 12 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని, బోనస్ 12 లక్షలకు ఇవ్వాల్సింది 3 లక్షలకు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. బోనస్ రూ.99 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 5 లక్ష మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. తాము 8, 9 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని అన్నారు. 434000 ఎకరాల్లో వరి పడిందని, ఎకరానికి రూ.12 500 చొప్పున బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బయట అమ్ముకున్న వారికి కూడా బోనస్ ఇవ్వాలని అన్నారు. కెసిఆర్ 11 పంటలకు రైతు బంధు వేశారని, రేవంత్ రెడ్డి 15000 వేస్తామని చెప్పి ఓట్లు దండుకుని రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బంధు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

ఆవగాహనతోనే హెచ్ఐవి దూరం

- అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్1 (ప్రజాజ్యోతి): వరల్డ్ ఎయిడ్స్ డే 2024 సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి తదుపరి కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మనము ఈ వ్యాధిని దూరం చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఒకప్పుడు ఈ వ్యాధి అంటే చాలామంది భయపడే వారిని అలాగే ఆత్మహత్యలు కూడా చేసుకునే వారిని కానీ ప్రస్తుతం ఆధునిక చికిత్స ద్వారా హెచ్ఐవి సోకిన వారికి క్రమంగా మందులు వాడితే ఎటువంటి ఇబ్బంది లేకుండా అందరిలాగే జీవించే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే మనము రాబోయే రోజుల్లో హెచ్ఐవి నిర్మూలించే అవకాశం ఉందని తెలియజేశారు.

వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా ఎయిడ్స్ నివారణ మరి నియంత్రణ సంస్థ వివిధ కళాశాల మరియు పాఠశాలలో వ్యాసరచన పోటీలు, పోస్టర్లు తయారీ అలాగే రంగోలి పోటీల నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే హెచ్ఐవి నిర్మూలన కోసం పనిచేసే ఆరోగ్య సిబ్బందిని మరియు స్వచ్ఛంద సంస్థల సిబ్బందిని ప్రశంస పత్రాలతో తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాధిక ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డా ఫరీదా,ఏ ఆర్ టి నోడలు ఆఫీసర్ డాక్టర్ శరత్ , ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ, డిపిఓ పద్మజ, డి పిఎం సుధాకర్, జిల్లా ఎయిడ్స్ నివారణ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, (వై ఆర్ జి కేర్, వర్డ్ , పాజిటివ్ నెట్ వర్క్, సాయి చారిటబుల్ ట్రస్ట్, హెల్పింగ్ హ్యాండ్స్)మరియు వివిధ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపల్స్ (ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ , సౌత్ క్యాంపస్ తెలంగాణ యూనివర్సిటీ , పి జె ఆర్ స్ఫూర్తి, కళాశాల, గంజి స్కూల్ , ప్రభుత్వ పాఠశాల దేవునిపల్లి) విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచ్ నేషనల్ అవార్డుకు ఎంపికైన సాటాపూర్ సర్పంచ్ ఏకార్ పాషా.

రెంజల్, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి): ఉత్తమ సర్పంచ్ నేషనల్ అవార్డు 2024 గాను సాటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఏకార్ పాషా ఎన్నికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలోఅందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మరియు మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు కవులకు, మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేయున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం డిసెంబర్ 15వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ 5వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా 2018 నుండి 2023 సంవత్సరాలకు గాను ఉత్తమ సర్పంచ్ అవార్డులను అందజేయనున్నట్లు తెలియజేశారు. ఆలిండియాలోని 27 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం గౌతం,రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్లు, విష్ణు,మరియు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ గంధం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలు రుజువు చేస్తే, నా యావదాస్తి ధారా దత్తం చేస్తా

***ద్రోణవల్లి సతీష్**

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 1(ప్రజా జ్యోతి) బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు రోజు రోజుకి తారాస్థాయికి చేరుతున్నాయి. బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల ప్రమాణ స్వీకారోజానికి నవంబర్ 27న విచ్చేసిన పోచారం భాస్కర్ రెడ్డి , ద్రోణవల్లి సతీష్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై, ఈరోజు ద్రోణావల్లి సతీష్ మల్లాపూర్ ఆయన నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించి, ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను అక్రమాలకు పాల్పడినట్లు ఇసుకలో డబ్బులుతీసుకున్నట్లు, ఆస్తులు కూడబెట్టినట్టు రుజువు చేస్తే, నా యావదస్తిని బీర్కూరు మండలప్రజలకు ధారా దత్తం చేస్తానని అయనకున్న అప్పులు, ఆస్తులు ఎవడి అబ్బా జాగిరు కాదని, తాతల నుండి సంక్రమించిన ఆస్తులని పత్రిక ముఖంగా అన్నారు. లేదంటే పోచారం భాస్కర్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేదంటే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి పాదాల సాక్షిగా భాస్కర్ రెడ్డి అస్తులని ప్రజలకు పంచిపెట్టాలని హెచ్చరించారు. ఈ సవాల్ కు నేను రెడీ, నువ్వు రెడీ య అంటూ సవాలు విసిరారు. ఇక ముందు లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, మీ ఇంట్లో పని చేసే బంట్రవుతూని కానని, భయమేంటో చూపిస్తానాని అన్నావు కదా, ఎక్కడికి రమ్మంటావో , ఎప్పుడు రమ్మంటావని చెప్పాలని ప్రెస్ మీట్ లో సవాల్ చేశారు.

కీ.శే మురికి అంజమ్మ వర్ధంతి సందర్భంగా అమావాస్య అన్న ప్రసాద కార్యక్రమం

-అన్న ప్రసాద దాతలు మురికి శ్యాంసుందర్ రావు అరుణ దంపతులు

మర్కూక్ డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం రోజు కీ.శే మురికి అంజమ్మ గారి వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు మురికి శ్యాంసుందర్ రావు అరుణ దంపతులు వారి కుటుంబ సభ్యులు అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పితృదేవతల పేరు మీద అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమానికి విచ్చేసి అన్న ప్రసాదం స్వీకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాతి సంతోష్,బేల్దే కృష్ణమూర్తి,బేతి వెంకటరెడ్డి,బచ్చు ఆంజనేయులు,బేతి కిష్టారెడ్డి,ఉప్పరి నర్సింగ రావు,బేతి భాను ప్రకాష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పాలనలోనే ప్రగతి విప్లవం

కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్

చేర్యాల ప్రజాజ్యోతి: బిఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలోని పట్టణాల్లో, గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగిందని బిఆర్ఎస్ నేత, చేర్యాల మున్సిపల్ 12వ వార్డ్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ తెలిపారు. 12 వార్డుకు మంజూరైనా రూ.10 లక్షల నిధులతో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ చేర్యాల మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పల్లెలు,పట్టణాలకు మహర్దశ వచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు బిఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధి, మాజీ సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ నాగేందర్,మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి వార్డు కౌన్సిలర్లు , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి గీత పోటీలకు ఎంపికైన అక్షర పాఠశాల విద్యార్థి విష్ణుప్రియ

జగదేవపూర్;డిసెంబర్01(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండల కేంద్రంలో గత కొద్దిరోజుల క్రితం జిల్లా స్థాయి గీత పోటీలను నిర్వహించగా జగదేవపూర్ లో గల అక్షర పాఠశాల నుండి విష్ణుప్రియ, జ్ఞానశ్రీ, ప్రణయ్ లు జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక అయ్యారు. కాగా ఆదివారం సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర పోటీల్లో కూడా అక్షర పాఠశాల విద్యార్థి విష్ణుప్రియ ఎంపికై రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. సిద్దిపేట స్థాయిలో జ్ఞానశ్రీ మూడవ స్థాయిలో నిలవగా ప్రణయ్ పాల్గొన్నారు. జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పేరు తీసుకువచ్చిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

కడవేర్గు వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

చేర్యాల ప్రజాజ్యోతి : చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సీపీఐ కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు వంతెన నిర్మాణ పనులను, సామగ్రిలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుంచి సీపీఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, నిరసనలు, వినతి పత్రాలు, ధర్నాలు నిర్వహించి వంతెన సాధించుకున్నామన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి సుమారు 2 కోట్ల 70 లక్షల నిధులు కేటాయించారని, ఆ నిధులను దండుకునేందుకు కాంట్రాక్టర్, సుపర్వైజర్ లు కుమ్మక్కై నాసిరకం సిమెంటు, కంకర, ఇసుక, కంకర పొడి వాడుతున్నారని ఇలా వాడితే కొద్ది కాలానికే పగుళ్లు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. వెంటనే ఉన్నతాధికారులు పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, డివిజనల్ కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, గుడిసె రాజు, పోతుగంటి మల్లయ్య, రవికుమా ర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కిష్టన్న వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

*ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్

చిన్నకోడూర్, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి): మలి దశ ఉద్యమకారుడు తొలి అమరుడు పోలీసు కిష్టన్న వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తూ డిసెంబర్ 1నితెలంగాణ రాష్ట్ర సాధన అమరులస్మృతి దినంగప్రకటించాలని. ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పోలీస్కిష్టన్నవర్ధంతినిపురస్కరించుకని ఆదివారం మండల కేంద్రంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముదిరాజులుఆయన చిత్రపటానికి పూలమాలవేసిఘనంగానివాళులర్పించారు .ఈ సందర్భంగాముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా రైతు బంధు మాజీ డైరెక్టర్ మేడికాయల వెంకటేశం, మాజీ వైస్ యంపిపి కీసరి పాపయ్య లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన దయంగా ఉద్యమంఎక్కడకూడాసన్నగిల్లకూడదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఉద్యమకారులు పోరాటం చేయాలనిఉద్దేశంతోతనప్రాణాలను అర్పించి ఉద్యమాన్ని ఉధృతం చేసిన మహానీయుడు పోలీస్ కిష్టన్నఅన్నారు. తెలంగాణప్రభుత్వం డిసెంబర్ 1 ని తెలంగాణ అమరుల స్మృతి దినంగా ప్రకటించి పోలీస్ కిష్టన్న వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అదేవిధంగా రాష్ట్రసచివాలయంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనిడిమాండ్ .చేశారు.అదేవిధంగా పోలీస్ కిష్టన్న జీవిత చరిత్రను ఆయన పోరాట ప్రాణ త్యాగాన్ని పార్టీ అంశాలలో చేర్చాలనిప్రభుత్వాన్నికోరారు.ఈ కార్యక్రమంలో బాలయ్య, ఆనందం, బాల్ రాజు, శంకర్, శ్రీశైలం, కుందేల దశరథం, బాబు, చంద్రం, లింగం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో బోరు వేసి నీటి కష్టాలు తీర్చిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య

- పదవి ఉన్నా,లేకున్నా ప్రజలకు అండగా ఉంటానన్న నాయకుడు
- నీటి కష్టాలు తీర్చడంతో కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు

మర్కూక్ డిసెంబర్ 01(ప్రజాజ్యోతి) మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ కాలనీలో గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఎలాంటి నీటి కరువు లేకుండా ఉండేదని,ప్రస్తుతం గ్రామంలో నీళ్లు చాలీచాలని నీళ్లు వస్తున్నాయి.నీళ్లు సరిపోతలేవని డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు సమావేశం నిర్వహించుకొని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన తుమ్మల కనకయ్యను కలసి తమ బాధను వెల్లడించి బోర్ వెయ్యాలని కోరారు.వారి సమస్యకు తుమ్మల కనకయ్య వెంటనే స్పందించి డబల్ బెడ్ రూమ్ కాలనీవాసుల కోరిక మేరకు,ఆదివారం రోజు నూతన బోరును వేయించి డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల కోరికను తీర్చారు.అడిగిన వెంటనే డబల్ బెడ్ రూమ్ కాలనీవాసుల నీటి కష్టాలు తీర్చిన తుమ్మల కనకయ్యకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య, మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నడూ ఈ విధంగా జరగలేదని నీటి అవసరాలు మిషన్ భగీరథ పథకం ద్వారా ఎప్పటికప్పుడు తీర్చిందని,ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం కనీసం ప్రజలను పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చల జహంగీర్, పుట్ట సత్యనారాయణ,పుట్ట కిష్టయ్య, పుట్ట దయానంద్, పుట్ట కిష్టయ్య, పందెమైన స్వామి,పర్వతలు, కిష్టయ్య, మల్లేశం, మహేందర్,ఇస్తారి, వెంకటేష్, ప్రవీణ్,భాస్కర్, శ్రీను అశోక్, ప్రభాకర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మంచికట్ల అనిల్ కుమార్‌కు టెక్నాలజీ ఫర్ సోషల్ గుడ్ అవార్డు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ మానవహక్కుల వ్యవస్థపాక చైర్మన్ ,సెంటర్ ఫర్ ట్రైనింగ్, ఎంప్లాయ్మెంట్ అకాడమీ డైరెక్టర్ మంచికట్ల అనిల్ కుమార్" టెక్నాలజీ ఫర్ సోషల్ గుడ్ అవార్డును అందుకున్నారు సామాజిక మార్పు కోసం కృషి చేస్తున్న వ్యక్తిగా టెక్నాలజీని ఉపయోగించి సమాజాన్ని అభివృద్ధి చేయడంలో, సామాజిక ప్రభావాన్ని అందించడంలో ఆయన విశిష్ట కృషిని ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత టీ-హబ్ లో శనివారం రాత్రి జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ మాజీ స్పీకర్ మధుసుతనాచారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. సీసీఆర్ వ్యవస్థాపక చైర్మన్‌గా, జాతీయ స్థాయిలో పౌర - మానవ హక్కులు, ఆర్టీఐ, అవినీతి నిర్మూలన - అవగాహన పై ప్రచారం చేస్తున్నారు. టెక్నాలజీ వినియోగంతో 25000 పైగా వాలంటియర్లతో కూడిన NGO స్థాపించడమే కాకుండా, 6000 లకు పైగా సామాజిక, అవినీతి నిర్మూలన స్వచ్ఛంద కార్యకలాపాలకు నేతృత్వం వహించారు. సెంటర్ ఫర్ ట్రైనింగ్ & ఎంప్లాయ్ మెంట్ (CTE) అకాడమి,సెంటర్ ఫర్ లీగల్ సర్వీసెస్ (CLS) మేనేజింగ్ డైరెక్టర్‌గా, విద్య, ఉపాధి న్యాయ సేవల రంగాలను మారుస్తున్నారు. 15 సంవత్సరాల ఐటీ పరిశ్రమ అనుభవంతో, వినూత్న పరిష్కారాలు ప్రభావవంతమైన నాయకత్వం కోసం పేరు గాంచారు.ఐఐటీ రూర్కీ ముంబాయి యూనివర్సిటీ విద్యార్థిగా, విద్యా ప్రావీణ్యాన్ని ఆచరణాత్మక ఆవిష్కరణలతో కలిపారు. టెక్నాలజీ సామాజిక శ్రేయస్సును కలిపే అనేక కార్యక్రమాలకు ఆద్యులుగా నిలిచారు. సామాజిక ప్రగతికి టెక్నాలజీ శక్తిని చూపించడంలో అనిల్ కుమార్ ప్రముఖంగా ఉన్నారు. ఆయన కార్యక్రమాలు అనేకమందికి ప్రయోజనం కలిగించాయి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదానం చేశాయి. ఈ అవార్డు, సామాజిక ప్రయోజనంతో కూడిన ఆవిష్కరణలపట్ల ఆయన నిరంతర కృషిని గుర్తించడమే కాక, ఆయనను స్ఫూర్తిదాయక మార్పుల చోదకుడిగా నిలిపింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీటీఈ సభ్యులు చరణ్ కాంత్ సీనియర్ లెర్నింగ్ మేనేజర్ , లక్ష్మిమన్ మార్కెటింగ్ మేనేజర్ , అభిరామ్ ఎన్లోర్మెంట్ ఇంచెరేజ్ , చంద్రకాంత్ రీసెర్చ్ సభ్యులు పాల్గొన్నారు.

మాల మహానాడు సింహ గర్జనకు తరలిన మాల మహానాడు శ్రేణులు

గజ్వేల్ డిసెంబర్ 01(ప్రజాజ్యోతి) సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం నుండి మాల మహానాడు శ్రేణులు హైదరాబాద్ పెరెడ్ గ్రౌండ్ లో జరిగే మాల సింహ గర్జనకు గజ్వేల్ నుండి భారీగా తరలి వెళ్లారు, గజ్వేల్ నడి బొడ్డున ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేసి బయలు దేరడం జరిగింది ఈ కార్యక్రమనికి నేతృత్వం వహిస్తున్న మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ మాలలు తెలంగాణ రాష్ట్రము లో అత్యధికంగా ఉన్నారు, మాల ల చరిత్ర ఎవరు చెరిపివేయలేరు అని మాల ల మీద చేస్తున్న విష ప్రచారం మానుకోవాలి అని ఎన్నో ఉద్యమాలకు మాలలు నేతృత్వం వహించారు సమాజ హితం కోరే వ్యక్తులు వారు అని అన్నారు తెలంగాణ ఉద్యమం సమయములో కూడా మాల లు ముందు ఉండి ఉద్యమం చేశారు అని గుర్తు చేశారు ,దేశాన్ని పెత్తందార్లు పరిపాలించాలని, ఆనాటి నుండి విభజించు పాలించు అనే సూత్రాన్ని అమలు చేస్తున్నారు నేడు అదే జరిగింది అని వర్గీకరణ పేరుతో అగ్రవర్ణాలు రాజకీయ పబ్బము గడుపుతున్నారు, నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లకు మాత్రమే ఈ రాజకీయ పార్టీలు అమలు చేస్తున్నవి తప్ప ఎ ఒక్క అగ్ర పార్టి నాయకులు రిజర్వేషన్లు పెంచే ప్రయత్నం చేయలేదు వారికి మాల మాదిగలు కలిసి ఉంటే వారి రాజకీయ భవిష్యత్తు శూన్యము అని తెలిసి వర్గీకరణ ద్వారా మాల మాదిగలను వీడియో కొడుతున్నారు, మాలలకు జరుగుతున్న ఆర్థిక , సామాజికంగా , రాజకీయ అన్యాయాలకు ఎదిరించడానికి ఈ మాలల బహిరంగ సభ అని అన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు చిప్పల యాదగిరి, బండారు దేవేందర్, నాయకులు మన్నె కృపానందం, గంట సత్యనారాయణ, కుక్కల శ్రీనివాస్, ఎడ్ల భూమయ్య , మంగోల్ అనిల్, నిరుడు ప్రవీణ్, సత్యనారాయణ, మన్నే అరుణ్ కుమార్, శేఖర్ ,మలేష , చిప్పల యాదగిరి, తుమ్మ యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాలికల పాఠశాలలో ప్రజాపాలనా - ప్రజా విజయోత్సవాలు

* కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్

జహీరాబాద్, డిసెంబర్ 01(ప్రజాజ్యోతిన్యూస్) ఆదివారం కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రజాపాలనా - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం కోహిర్ స్థానిక బాలికల పాఠశాలలో నిర్వహించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో మొదటి రోజు పునరుత్పాదాక వనరులు అనే అంశం పై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో దిగ్వాల్, కవేలి, కోహిర్ ప్రభుత్వ మరియు టెర్మిస్ పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు హసీబ్ ఉద్దీన్ వికార్, ఇలియాస్, హామీద్బిన్ సాయిద్, హాజ్రా బేగం, డిలీషాద్ బేగం, జర్నప్ప, భానుశ్రీ, డాక్టర్ వసంత రాజు పాల్గొన్నారు. ఈ వ్యాసరచనలో తెలుగు మీడియం నుండి నరేష్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కోహిర్ ప్రథమ స్థానంలో, ఊర్దు మీడియం నుండి కవేలి పాఠశాలకు చెందిన ప్రాథమ స్థానంలో మస్రత్ బేగం ద్వితీయ స్థానంలో షాయిస్తా బేగం నిలిచారు. ఇంగ్లీష్ మీడియం నుండి టెర్మిస్ కోహిర్ బాలికలు పి.మహేశ్వరి ప్రాథమ స్థానంలో, పి.దివ్యకృప ద్వితీయ స్థానంలో, రంషా తబస్సుమ్ తృతీయ స్థానంలో నిలిచారు. వ్యాసారచనలో పాల్గొన్న విద్యార్థులను ఎంఈఓ అభినందించి, ప్రభుత్వం పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని విద్యార్థు. లు బాగా చదివి మంచి స్థాయిలో నిలిచి రాష్ట్రానికి దేశానికి సేవచేయాలని తెలిపి, గెలుపొందిన వారికి బహుమతులు అందచేసారు.

చెరుకు తోట దగ్ధంకాలి బూడిదైన ఎకరం చెరుకు

జహీరాబాద్, డిసెంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 122 గల కోట హేమలత అనే రైతుకు చెందిన ఎకరా చెరుకు తోట ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని కాలి బూడిదైంది. చెరుకు తోట తో పాటు డ్రిప్పు పరికరాలు సైతం కాలిపోయి బూడిద పాలయ్యాయి. సుమారుగా రూ. 2 లక్షల పంట నష్టం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఆరుగాలం కష్టపడి చేతికొచ్చిన పంట నష్టపోవడంతో రైతు హేమలత కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న జహీరాబాద్ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసిన ఫలితం దక్కలేదు. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మల్గి మల్లన్న బోనాల జాతర కరపత్రాలు విడుదల

* చేసిన ఆలయ కమిటీ అధ్యక్షుడు జట్గొండ మారుతి

జహీరాబాద్, డిసెంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ మండల న్యాలకల్ గ్రామం మల్గి శివారులో గల డిసెంబర్ 7 నుండి డిసెంబర్ 15 వరకు జరిగే అంగరంగ వైభవంగా మల్గి మల్లన్న బోనాల జాతర కరపత్రాలు విడుదల చేసిన ఆలయ కమిటీ అధ్యక్షుడు జట్గొండ మారుతి. వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బడక రాజు మాజీ వార్డు సభ్యులు సిద్దారెడ్డి విట్టల్ గ్రామ పెద్దలు అర్జున్ బీమన్న విట్టల్ కంటెప్పగుండప్ప క్రిషన్ రెడ్డి యువ నాయకులు సంజు రెడ్డి మానిక్ సంజు శంకర్ మారుతి సాయి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్‌లో ప్రజా పాలన విజయోత్సవాలు

* పాల్గొన్న జహీరాబాద్ మండల విద్యాధికారి బస్వరాజ్

జహీరాబాద్, డిసెంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్) ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖానుసారం జహీరాబాద్ మండల విద్యాధికారి బసవరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా ఆదివారం జడ్పీహెచ్ఎస్ శాంతినగర్ విద్యార్థి విద్యార్థినులు నందు ప్రధాన ఉపాధ్యాయులు కె.శివరాజ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బీరయ్య, ఇర్ఫాన్, నసీం, కరణ్ లు పాల్గొన్నారు. పునరుత్పాదక ఇంధన వనరు అనే అంశం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీని నిర్వహించడం జరిగింది. బహుమతులను ప్రధాన చేయడం జరిగింది. ప్రత్యేక ఆహ్వానితు లుగా జడ్పిహెచ్ఎస్ శేకపూర్ ప్రధానోపాధ్యాయులు బాలగోపాల్ మాజీ రెగోడ్ మండల విద్యాధికారి అశోక్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

అప్పుడే మొదలైన నీటి ఘోష

జహీరాబాద్, డిసెంబర్ 01(ప్రజా జ్యోతిన్యూస్) ఝరాసంగం గ్రామాలలో పాలకమండలి లేక, ప్రత్యేక అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామాల ప్రజలతో పాటు తండావాసులు సైతం తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బోజ్యా నాయక్ గ్రామ పంచాయతీ పరిధిలోని టోప్యా నాయక్ తండాలో గత నెల రోజులుగా తాగునీటి ఎద్దడి ఏర్పడడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ ట్యాంక్ ఉన్నప్పటికీ ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది. తండాలో ఉన్న బోరుకు సింగిల్ ఫేస్ మోటార్ బిగించి నీటి సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం సింగల్ ఫేస్ బోరు పనిచేయక పోవడంతో నీటి సమస్య తీవ్రమైంది. గత నెల రోజుల క్రితం కొత్తగా బోరు వేసినప్పటికీ విద్యుత్ సరఫరా లేక పోవడంతో తండావాసులు నీటి సమస్యతో సతమత మవుతున్నారు. విద్యుత్ సమస్యతో పాటు నీటి సమస్య తీర్చాలని తండా ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పరిగి బాలసదనంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు

పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):
వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ లోని బాలసదనంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఆదివారం చేపట్టారు. 10వ తరగతి 2002-2003 బ్యాచ్ పరిగి జడ్పీహెచ్ఎస్

బాలుర నెంబర్ - 2 పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ వంతుగా డబ్బులు సమకూర్చుకోని 30 మంది విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, బాలసదనం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మలిదశ కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి

పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):
తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి

కార్యక్రమాన్ని ఆదివారం పరిగి పట్టణంలో జేఏసీ, ప్రజాసంఘాలు, ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు అలాగే అమరవీరుల ఆశయ సాధనకు ప్రభుత్వము తో పాటు ప్రజలందరూ కృషి చేయాలని కోరుతున్నమని జేఏసీ, ప్రజాసంఘాల నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ పరిగి మండల వైస్ ఎంపీపీ కావలి సత్యనారాయణ, వివిధ సంఘాల నాయకులు ముకుంద నాగేశ్వర్, వర్షమోని బాబాయ్య, బాబు, వెంకట్ రెడ్డి, గోపాల్, ఆంజనేయులు, యాదయ్య, గట్యా నాయక్, గోవింద్ నాయక్, హరి నాయక్, కావలి శ్రీశైలం, మంచన్పల్లి శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న వడ్ల నందు

మోమిన్ పెట్ నవంబర్ 1(ప్రజా జ్యోతి)
వికారాబాద్ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తుండగా బంటారం మండల్ సల్బతాపూర్ మీదుగా బిజెపి నేతృత్వంలోబైక్ ర్యాలీ నిర్వహిస్తుండగా ర్యాలీ సల్బక్తాపూర్ గ్రామానికి చేరుకోగానే గ్రామంలో ఎక్కిలి రామయ్య చనిపోగా అంతటి అంతిమయాత్ర జరగగా ఆదివారం అది చూసి బిజెపి వికారాబాద్ జిల్లా నియోజకవర్గ కోఆర్డినేటర్ నందు అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు చనిపోయిన కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.

సింహగర్జనకు భారీగా తరలి వెళ్ళిన మాలలు

తాండూర్ డిసెంబర్1 ప్రజా జ్యోతి :- హైదరాబాద్ నగరంలో జరిగే మాలల సింహ గర్జన సభకు వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం నుంచి భారీగా తరలి వెళ్లారు. మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు తరలి వెళ్లిన మాలలు తాండూరు బస్ స్టేషన్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళులు

అర్పిర్పించారు. అనంతరం ఇందిర చౌకు వరకు ర్యాలీ నిర్వహించిన మాలల సింహ గర్జన సభకు తరలి వెళ్లినట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమం మాజీ సర్పంచ్లు జగదీష్,మల్లప్ప, మాల మహానాడు ప్రతినిధులు విజయ్ కుమార్, కృష్ణ,రాములు, గోవింద్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ కనబరచాలి

కూకట్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :
ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఎవరికి వారు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు రోగాల నిర్ధారణకు పరీక్షలు చేయించుకోవాలని తద్వారా రోగాల నివారణకు చర్యలు గైకొన వచ్చన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించిన తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు రాజేష్ గౌడ్ ను అభినందించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ దోమలగూడ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి సహకార అందించారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ మణిశంకర్ (క్రిటికల్ కేర్ కన్సల్టెంట్), డాక్టర్ సౌరబ్ చిల్లూరు (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాజారెడ్డి (ఇంటర్నల్ మెడిసిన్), డాక్టర్ జాహ్నవి(డైటీషన్), డాక్టర్ శ్రీనివాస్ (మాస్టర్ ఇన్ ఫిజియోథెరపీ-స్పోర్ట్స్ మెడిసిన్), డాక్టర్ అభిజీయాల్(కడియా లిస్ట్) బి, పీ, ఈసీజీ, షుగర్, కంటి, ఒబేసిటీ, గైనకాలజీ, జనరల్ ఫిజీషియన్, ఆర్తో, డైటీషియన్, న్యూరో, స్కిలిటన్, మజిల్, అసెస్మెంట్ తదితర పరీక్షలను ఉచితంగా చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజీవ రావు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కూన సత్యం గౌడ్, నజిరుద్దీన్, శ్రీధర్ ఆచారి, గిరి నాయుడు, అక్బర్, మణి గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రేష్మ, స్వరూప గౌడ్, గౌడ సంఘం నాయకులు పి కిషోర్ గౌడ్, విజయకుమార్ గౌడ్, ప్రేమ్ కుమార్, గౌడ్, జి వినోద్ కుమార్ గౌడ్, శివరాం గౌడ్, రాజశేఖర్ గౌడ్, ఎస్ వెంకట్ గౌడ్, నితీష్ గౌడ్, మణికంత గౌడ్, పి సాగర్ గౌడ్, భీమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాల సింహ గర్జన.. మాలల ఆత్మగౌరవ పోరాటం

-వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు సుల్తాన్పూర్ వెంకటయ్య

పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):
చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సుల్తాన్పూర్ వెంకటయ్య ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాల సింహగర్జనకు పరిగి నియోజకవర్గం నుంచి మాలలు, మాల మహానాడు నాయకులు భారీగా తరలి వెళ్లారు. కోడంగల్ చౌరస్తా దగ్గర జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం కు పూలమాలలు వేసి అనంతరం మాలల సింహగర్జనకు బయలుదేరారు.

ప్రభుత్వాలు మాలలను తక్కువ చేసి చూస్తుండడంతో ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నాంమని మాలలకు రాజ్యాంగబద్ధంగా ఫలాలు దక్కించుకున్నందుకే ఈ పోరాటం అని సుల్తాన్పూర్ వెంకటయ్య అన్నారు. రాష్ట్రంలో మాలల జనాభా ప్రాతిపదికన తక్కుందని చెప్తున్న రాజకీయ నాయకులకు హైదరాబాద్లో జరిగే మాల సింహ గర్జన కనువిప్పు కలిగించనుందని, రాష్ట్ర జనాభాలో రెండవ అతిపెద్ద జనాభా కలిగిన మాలలు

33 లక్షలపై ఉన్నారు అది ఈరోజు చూపిస్తామని అని అన్నారు. మాలలు జాగో మాల నినాదంతో రాజ్యాంగఫలాలు దక్కేవరకు పోరాటం కొనసాగిస్తామని, నేడు జరిగే మాలల సింహా గర్జన కార్యక్రమానికి వివిధ మండలాల నుండి వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాల బిడ్డలందరికీ వికారాబాద్ జిల్లా మాల మహానాడు పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసారు. నియోజకవర్గం నుండి ప్రతి బస్సులు 40 తుఫాన్లు 30 వ్యక్తిగత వాహనాలపైన బయలుదేరి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యప్ప ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎం నరసింహులు ప్రధాన కార్యదర్శి ఎం నరసింహులు, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు విజయ్, కోళ్ల యాదయ్య, సైదుపల్లి రాములు, శాంతినగర్ కృష్ణ మాదారం చెన్నయ్య, మాటుగూడెం వెంకటయ్య, రాపోలు బాలకృష్ణ, నరసయ్య గూడెం, గంగపురి కృష్ణయ్య, దోమ వెంకటేష్, మోత్కూరు శ్రీను, నిజాంపేట్ మేడిపల్లి కృష్ణ, శీను, దుర్గానికి పల్లి అంజయ్య, మార్గూడెం రమేష్, సుల్తాన్పూర్ స్వామి, శ్రీనివాస్, రూపంపేట్ నర్సింలు, నర్సింగాపూర్ మాజీ ఎంపీపీ వెంకటయ్య, శ్రీనివాస్, లక్నపూర్ రాము, సైదుపల్లి యాదయ్య, నరసింహులు, వెంకట్, బాలయ్య, చౌడపూర్ రాములు, శ్రీను, కుల్కచర్ల సీనియర్ నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ రంగారెడ్డి జిల్లా రైతులకు రైతు పండుగ కలేనా?

-ముకుంద నాగేశ్వర్, టీజేఏసీ చైర్మన్, వికారాబాద్ జిల్లా

పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):
ప్రభుత్వాలు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వేల, లక్షల కోట్ల రూపాయలు కృష్ణ, గోదావరి నదులపై సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు పెడుతున్నా ఇప్పటి వరకు పూర్వ రంగారెడ్డి జిల్లాకు ఈ నదుల నుండి ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వకపోవడం ఈ ప్రాంతంపై గత ప్రభుత్వాల వివక్ష స్పష్టంగా కనిపిస్తుందని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. రాష్ట్ర బడ్జెట్ కు అత్యధిక నిధులు సమకూరుస్తున్న పూర్వ రంగారెడ్డి జిల్లా సాగునీటి రంగ అభివృద్ధిపై దీర్ఘకాలికంగా ప్రభుత్వాల వివక్ష మంచిది కాదని, గత ప్రభుత్వాలు గోదావరి నది నీటిని పూర్వ రంగారెడ్డి జిల్లాకు ఇవ్వడానికి 2008లో శంకుస్థాపన చేసిన ప్రాణహిత-చేవెళ్ల (కాలేశ్వరం) ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రభుత్వ కాలంలోనే నీరు ఇవ్వడానికి కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని ఆదివారం ఒ పత్రిక ప్రకటనలో ముకుంద నాగేశ్వర్ పేర్కొన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వాలు కృష్ణానది పై చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను లక్ష్మీదేవిపల్లి దగ్గర ప్రారంభించి ఈ ప్రభుత్వ కాలంలోనే పూర్తి చేసి పూర్వ రంగారెడ్డి జిల్లా ప్రాంత రైతులకు నీరిచ్చి న్యాయం చేయాల్సిందిగా కోరారు. పరిగి నియోజకవర్గంలో 2018లో శంకుస్థాపన చేసిన లక్నాపూర్ ప్రాజెక్టు పూడికతీత అలాగే సుందరీకరణ పనులను ఇప్పటికైనా పూర్తి చేసి రైతులకు మేలు చేయాలని, పరిగి పట్టణంలో 2015లో శంకుస్థాపన చేసిన రైతు బజార్, 2022లో శంకుస్థాపన చేసిన మోడల్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్లను పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.

గత 15 నుండి 20 సంవత్సరాలుగా జిల్లా నుండి మంత్రివర్గంలో ప్రాతినిత్యం వహించిన వ్యక్తులకు జిల్లా అభివృద్ధి అలాగే సాగునీటి రంగంపై అవగాహన లేకపోవడం లవల్ల జిల్లా పూర్తిగా వెనుకబడిపోయిందని, కావున ప్రభుత్వం సమర్థవంతమైన నాయకునికి జిల్లా నుంచి మంత్రి పదవి ఇచ్చి జిల్లా అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించి న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వ కాలంలో అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సుపరిపాలన అనిపించుకుంటుంది, కాని కొన్ని ప్రాంతాలకి ఎక్కువ నిధులు తరలించుకుపోయి వాటిని అభివృద్ధి చేసి మిగిలిన ప్రాంతాలను విస్మరించడం సుపరిపాలన అనిపించుకోదు కావున ప్రభుత్వాలు అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని వికారాబాద్ జిల్లా టీ-జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ కోరారు.

బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బండి రమేష్

కూకట్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :
కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న వి. అరుణ వీర్రాజు కు హార్ట్ స్ట్రోక్ రావడంతో వారికి స్టెంట్ వేయాల్సి రావడంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు వారి కుమారుడు సూరజ్ కూకట్ పల్లి లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గొట్టిముక్కల

వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి మంజూరైన రూ.1.50 వేల ఎల్ఓసి పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి కుమారుడు సూరజ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, అరుణ్, మస్తాన్ రెడ్డి, అస్లాం, పి అరుణ్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

మా, మాదిగ, బీసీల జనగణన జరిపి రిజర్వేషన్లు అమలు జరపాలి

-బిఎంపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యనాయక్

పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):
మన దేశంలో అధిక సంఖ్యలో ఉండి అతి తక్కువ ఫలాలు

పొందుతున్న మాల మాదిగ బీసీ కులాల అలాగే వాటి ఉపకులాల ఆధారంగా జనగణన జరిపి రిజర్వేషన్లు అమలు జరపాలని బహుజన ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ జింఖానా గ్రౌండ్ లో జరుగిన మాలల సింహ గర్జన సభకు మద్దతు తెలియజేస్తూ... ఈ దేశంలో మాల మాదిగలే కాకుండా ఆదివాసులు గిరిజనులు సంచార జాతులు అనేక మంది ఉండగా దేశంలో సగభాగం ఉన్న బీసీ వాటి అనుబంధ కులాల లెక్క తేల్చకుండా ఈ రోజూ అనాదిగా వెనుకబడి దోపిడీకి గురవుతున్న మాల మాదిగల మధ్య కుంపటి రగల్చడం సరి కాదని అన్నారు. అంటరానితనం పేరుతో సమాజానికి దూరంగా వెలివాడలుగా ఉంచిన ఈ కులాలను మళ్ళీ ఇలా విభజించి పాలించు సూత్రం తో ఐక్యం కాకుండా చేయడం దుర్మార్గం

అన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఆలోచించి అధిక సంఖ్యలో ఉన్న బహుజనులకు, ఆదివాసులకు గిరిజనులకు వారి సంఖ్య ఆధారంగా రిజర్వేషన్లు అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, బీఎంపీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, దోమ మండల బీఎంపీ ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, దోమ మండల బీఎంపీ కార్యదర్శి గణేష్ నాయక్, ఆనంద్ నాయక్, శంకర్, గట్టుపల్లి రవి, బాబ్య నాయక్, దోమ మండల బీఎంపీ నాయకులు మూడవత్ రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న మూటను అరెస్టు చేసిన చందానగర్ పోలీసులు

శేరిలింగంపల్లి, డిసెంబర్01 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ మందిరం వద్ద ఒడిశా నుంచి నగరానికి గంజాయిని తీసుకువస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన బాలానగర్ ఎస్ఓటీ, చందానగర్ పోలీసులు.ఈ ఘటనకు సంబంధించి మాదాపూర్ డీసీపీ వినీత్, అడిషనల్ డీసీపీ జయరాం, మియాపూర్ ఏసీపీ నరసింహరావు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి హర్యానా రాష్ట్రానికి చెందిన చమన్, బోయిన్ పల్లికి చెందిన శివంపేట ఉమాకాంత్, రాకేష్.అర్జున్ సాయికృష్ణ లు హర్యానా నుంచి నగరానికి గంజాయి తీసుకువచ్చి ఇక్కడ విక్రయించేందుకు ప్రణాళికలు వేసుకున్నారనీ. పక్కా సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ ఓటీ పోలీసులు చందానగర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చందానగర్ సీఐ పాలవెల్లి సూచనల మేరకు ఎస్సై ఆంజనేయులు, తన సిబ్బంది సహాయంతో గంగారం లోని హనుమాన్ టెంపుల్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్నటు వంటి టీఎస్ 22హెచ్ 5068 వాహనాన్ని ఆపి తనిఖీ చేయ్యగా.కారులో రహస్యంగా తరలిస్తున్న గంజాయి బయట పడింది. వారి వద్ద నుంచి పోలీసులు రూ.8 లక్షల రూపాయల విలువచేసే 57 కిలోల గంజాయినీ స్వాధీనం చేసుకున్నారు.అలాగే ఈ వాహనానికి ఎస్కార్ట్ గా ముందు వెళ్తున్న పల్సర్ బైక్ ను, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.భారీ ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్న చందానగర్ సీఐ పాలవెల్లి,ఎస్సై ఆంజనేయులును డీసీపీ వినీత్ అభినందించారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ తో నిండుగా.. రైతన్నకు పండుగ..

బీఆర్ఎస్ హయాంలో అప్పులు.. ఆత్మహత్యలు
కాంగ్రెస్ వచ్చాక రుణమాఫీ, వరికి బోనస్
అన్ని వర్గాల పైన సీఎం రేవంత్ రెడ్డి దృష్టి
భవిష్యత్తులో మరిన్ని సంక్షేమం కార్యక్రమాలు
షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి):
బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది.. ప్రజా సంక్షేమం మసకబారింది.. రైతులకు అప్పులు.. ఆత్మహత్యలే మిగిలాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారింది. రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్ కార్యక్రమాల ద్వారా రైతులకు నిజమైన పండుగ తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని, పాలమూరులో జరిగిన రైతు పండుగ ద్వారా ఇది స్పష్టం అవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ తన నియంతృత్వ పాలనతో ఏడు లక్షల కోట్లు అప్పులు రాష్ట్రంపై రుద్దిందని ఆరోపించారు. ఒకవైపు ఈ అప్పుల ఊబి నుంచి బయటపడుతూనే రాష్ట్రాన్ని ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారని, ముఖ్యంగా రైతులకు సంబంధించి ఏకకాలంలో రుణమాఫీ, వరి ధాన్యానికి రూ. 500 బోనస్ వంటి కార్యక్రమాల ద్వారా రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా 25 రోజుల్లో 21,000 కోట్ల రూపాయలు రైతుల పక్షపాతి అని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి నిరూపించుకున్నారని పేర్కొన్నారు. గతంలో సమైక్యరాష్ట్రంలో ఉన్నప్పుడు సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీలో నేతృత్వంలో 70 వేల కోట్లు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. మరోవైపు పాలమూరు జిల్లా అభివృద్ధి పైన కూడా సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే అన్నారు. పాలమూరు సంక్షేమం కోసం పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టుతో పాటు లక్ష్మీదేవి పల్లి, నారాయణపేట తదితర ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తారని తెలిపారు. పాలమూరు జిల్లా ప్రతి సంవత్సరం బడ్జెట్లో 20000 కోట్లు అదనంగా ఇచ్చేలా సీఎం చర్యలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. రాష్ట్రం కోసం సీఎం అహర్నిశలు కష్టపడుతుంటే ప్రతిపక్షాలు అలజడిని సృష్టించి ప్రభుత్వం పైన బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ శాంతి మార్గంలోనే స్వాతంత్రం తెచ్చిందని, భవిష్యత్తులోనూ అదే మార్గంలో ముందుకు వెళ్లి సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. దేశాన్ని పదేండ్ల పాటు చిన్నాభిన్నం చేసిన బీఆర్ఎస్ దీక్షా దివస్త చేయడం హాస్యాస్పదమన్నారు. నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు, ఉచిత బస్సు సదుపాయం, ఉచిత విద్యుత్, చౌకధర సిలిండర్లు కాంగ్రెస్ ఘనత అని గుర్తు చేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. సమస్యలన్నీ తీర్చి పాఠశాలను ఆదర్శవంతంగా తయారు చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం దాతల సహకారంతో ప్రభుత్వ కళాశాల కూడా అద్భుతంగా రూపొందుతుందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి శ్యాసుందర్ రెడ్డి, అగ్గనూరు విశ్వం, చంది తిరుపతిరెడ్డి, అగునూరు బస్వం, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కొంకళ్ల చెన్నయ్య, బాలరాజు గౌడ్, రాయికల్ శ్రీనివాస్, వీర్లపల్లి అన్వర్, సంగేమ్ ఇబ్రహీం, చించోడు అనంతం, శ్రీధర్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ కి ఘన నివాళి అర్పించిన జగిత్యాల ముదిరాజ్ సోదరులు

ప్రజాజ్యోతి జగిత్యాల డిసెంబర్ 1
పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ గారి 15వ వర్ధంతి సందర్భంగా స్థానిక మంచి నీళ్ల బావి చౌరస్తా

వద్ద పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ గారికి ఘన నివాళి అర్పించడం జరిగింది. మొట్టమొదటిసారిగా ప్రత్యేక తెలంగాణ కోసం తను ఆత్మ బలిదానం చేసుకోవడం జరిగింది కావున వారికి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నీలం పెద్దులు పట్టణ అధ్యక్షుడు జంగిలి రాజేష్ కౌన్సిలర్ పంబాల రాము, బొజ్జ రామకృష్ణ, పెండల నవీన్, కొక్కు రాజేందర్ కట్ట గంగాధర్, నారవేణి హరికృష్ణ, జైనపురం గణేష్, జంగిలి భూమయ్య ,గండి గంగరాజం జంగిల్ గంగమల్లు ,జికూరి రాములు మరియు ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

దేశాయిపేట ఎం ఆర్ పి ఎస్ కార్యవర్గం ఏర్పాటు

చొప్పదండి ,డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామ ఎమ్మార్పీఎస్ కార్యవర్గాన్ని

ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మణ్ తెలిపారు. అధ్యక్షునిగా కాంపల్లి చంద్రయ్య మాదిగ,ఉపాధ్యక్షులుగా ఆసంపల్లి అంజయ్య మాదిగ ను ఎన్నుకున్నారు. సభ్యులుగా సంటి బాబు మాదిగ, కసపాక గంగ స్వామి మాదిగ, కట్కూరి అనిల్ మాదిగ, గజ్జల గంగయ్య మాదిగ, పులిపాక అజయ్ మాదిగ, కసాపక రవి మాదిగ, కాశపాక అనిల్ మాదిగ, పులిపాక బాబు మాదిగ, చంటి గంగయ్య మాదిగ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన చంద్రయ్య మాట్లాడుతూ తనను నియమించిన జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ కు ధన్యవాదాలు తెలిపారు. సంఘం పటిష్టత కోసం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రాజబాబు మాదిగ పాల్గొన్నారు.

శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులకు సన్మానం

చొప్పదండి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి): చొప్పదండి శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులు

ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య, డోలక్ కళాకారుడు రాజును సన్మానించారు. కరీంనగర్లో ప్రముఖ వైద్యుడు చెవి ,ముక్కు ,గొంతు స్పెషలిస్ట్ డాక్టర్ రమణాచారి గృహంలో మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య తన మధుర గానంతో భక్తులను అలరించారు. రాజు డోలక్ నైపుణ్యం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వీరిరువురిని శాలువాలతో సత్కరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చొప్పదండి ,డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండల కేంద్రానికి చెందిన

పెరుమాండ్ల రవి అనే గీత కార్మికుడు ఇటీవల అకాల మరణం చెందాడు. బాధిత కుటుంబానికి గౌడ యువజన సంఘం సభ్యులు రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. పౌడాల శ్రీనివాస్, పౌడాల సతీష్ 25 కేజీల చొప్పున బియ్యం అందించారు. గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య, గౌడ యువజన సంఘం నాయకులు బూరుగు నరేష్ ,బూరుగు శ్రీనివాస్, బూరుగు శ్రీనాథ్, పవుడాల శ్రీనివాస్, కట్ల రాజు, గుర్రం సాయి ,పూదరి మధు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంబరాలపై ఆనందం వ్యక్తం చేసిన జువ్వాడి కృష్ణారావు

- కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు ప్రభుత్వం
- ఇచ్చిన మాట ప్రకారం సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నాం
- ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ 175 వేల కోట్ల బ్యాంకు బకాయి ప్రభుత్వం చెల్లించింది
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల డిసెంబర్ 01 ప్రజాజ్యోతి:
కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా నిర్వహించిన రైతు సంబరాల్లో రైతులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని కొన్ని సాంకేతిక కారణాల వల్ల మిగిలిన రైతులకు కూడా త్వరలోనే రుణమాఫీ చేస్తామని శనివారం నిర్వహించిన రైతు పండుగలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేయడం జరిగిందన్నారు రుణమాఫీ కాకుండా మిగిలి ఉన్న 2740 కోట్ల రుణమాఫీ త్వరలోనే పూర్తి చేస్తామని రైతు బీమా తో పాటు సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని కేవలం అయిలాపూర్ గ్రామంలోనే 44 మంది రైతులకు 3376 క్వింటాళ్ల వరి ధాన్యానికి 16 లక్షల 88 వేల 100 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు కోరుట్ల నియోజకవర్గ పరిధిలో 15957 మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు ప్రభుత్వమని రేవంత్ రెడ్డి పాదయాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద బస

చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ సూచన మేరకు 4 బ్యాంకుల్లో ఉన్న 175 కోట్ల రుణాన్ని ప్రభుత్వం చెల్లించిందని మిగతా 25 వేల కోట్లు మేనేజ్మెంట్ వారు చెల్లించడం జరిగిందన్నారు త్వరలోనే ఫ్యాక్టరీ పున ప్రారంభం కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు ఎన్నికల్లో వచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఆరోగ్య శ్రీ 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థుల సౌకర్యార్థం 40శాతం మెస్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు కోరుట్ల పట్టణంలో త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుందన్నారు ఎన్ఆర్ఐజిఎస్ నుంచి 5 కోట్ల రూపాయలు ఏస్ డి ఎఫ్ నుంచి 10 కోట్ల రూపాయలు చిన్న చిన్న మౌలిక వసతుల కోసం ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందన్నారు అంగన్వాడీల కోసం 12 లక్షల రూపాయలతో అంగన్వాడి భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు రైతుల సౌకర్యార్థం వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా మంజూరు చేయడం జరుగుతుందని అందులో డ్రిప్ ద్వారా నీటిని పొదుపు చేయవచ్చునన్నారు గల్ఫ్ దేశంలో మృతి చెందిన గల్ఫ్ బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల రూపాయల మంజూరు చేయడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కోరుట్ల నియోజకవర్గంలో మృతి చెందిన 8 మంది గల్ఫ్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల రూపాయలు మృతుల కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు రైతు బీమా కూడా కొనసాగుతుందని అలాగే అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతుల కోసం ఇన్సూరెన్స్ కూడా చేయడం జరిగిందన్నారు విద్య వైద్యంపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఈ సమావేశంలో కోరుట్ల పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, పుల్లూరి వెంకటేష్ గౌడ్, ఎంఏ నయిం, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ,కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, సోగ్రాఖి, కట్కమ్ దివాకర్, చిట్యాల లక్ష్మీనారాయణ,కాసా సంజీవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల గంగాధర్ ,నేతి శ్రీనివాస్, తెడ్డు విజయ్, సోహైల్, నసీర్ షేక్, మహ్మద్ రసూల్, బుస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న సమగ్ర సర్వే

ప్రజాప్రతినిధుల ఇండ్లలోనూ సమగ్ర సర్వే
ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారం
జిల్లా కలెక్టర్ సర్వే పై ప్రతి రోజూ పర్యవేక్షణ
ఇప్పటివరకు 3,34,227 కుటుంబాల్లో పూర్తయిన సర్వే
కరీంనగర్ కార్పొరేషన్, పట్టణ ప్రాంతాల్లో 1,21,320 కుటుంబాలు
గ్రామీణ ప్రాంతాల్లో రెండు లక్షల 12,957 కుటుంబాలలో పూర్తి అయిన సర్వే
సర్వే వివరాలను వెల్లడించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 01, (ప్రజాజ్యోతి)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర, సామజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న దని అదనపు కలెక్టర్ ప్రఫుల్

దేశాయ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయము తో సమగ్ర సర్వే విజయవంతంగా కొనసాగేందుకు సంపూర్ణ సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధుల ఇండ్లల్లోనూ సమగ్ర సర్వే చేపట్టామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రతి రోజు ఈ సర్వే పై పర్యవేక్షస్తున్నారని తెలిపారు.మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు.
దాదాపు ఇరవై రోజులకు పైగా అధికారులు, సిబ్బంది యుద్ధ ప్రతిపదికన ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారని, ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నదని, అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 2864 మంది ఎన్యుమరేటర్లు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఈ సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 3,34,227 కుటుంబాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు. ఇప్పటివరకు కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు కొత్తపల్లి, హుజురాబాద్ చొప్పదండి, జమ్మికుంట పట్టణాల్లో 1,21,320 కుటుంబాల్లో సర్వే చేశారని తెలిపారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లాల్లో 15 మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో 2,12,957 కుటుంబాల్లో సర్వే పూర్తి అయిందని వెల్లడించారు. ఈ సర్వేలో 287 పర్యవేక్షకులు, 20 మంది స్పెషల్ ఆఫీసర్లు ఈ ప్రక్రియ లో పాల్గొంటున్నారని తెలిపారు.గ్రామాలు, వార్డుల్లో సేకరించిన సర్వే వివరాలను నమోదు చేసేందుకు మున్సిపల్ కార్యాలయాలు, మండల కేంద్రాల్లోని తహసీల్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వేకు సంబంధించిన వివరాలన్నీ నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. సర్వే చేసిన సిబ్బందిని సైతం ఆన్లైన్ ప్రక్రియ లో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలను పారదర్శకత తోపాటు గోప్యతతో నమోదు చేస్తున్నామని అన్నారు .జిల్లా యంత్రాంగం అంతా ఈ సర్వే ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వే వివరాలను ఒక్కో కుటుంబం వారీగా జాగ్రత్తగా ఆన్లైన్లో ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రభుత్వానికి సర్వే నివేదిక సమర్పిస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు.

విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో నేర్చుకున్న విషయాలను నిత్యజీవితంలో అన్వయించుకోవాలి

జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు
రెండవ రోజు బాలల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు అనూహ్య స్పందన

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 1, (ప్రజాజ్యోతి)
నిన్నటి నుండి రేపటి వరకు స్థానిక కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్

ఇంటర్నేషనల్ స్కూల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లాలోని పాఠశాలల నుండి అనూహ్య స్పందన వచ్చింది.ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల నుండి దాదాపుగా 1150 మంది ఈ ప్రదర్శనను తిలకించడం జరిగింది అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు పుర ప్రజలు కూడా వచ్చి ఈ వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించడం అనేది చాలా గొప్ప విషయంగా చెప్పవచ్చు. రెండవ రోజు సైన్స్ ఫెయిర్ లోని అన్ని ప్రదర్శనలను తిలకించిన జిల్లా విద్యాధికారి సి.హెచ్.వి.ఎస్.జనార్దన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో నేర్చుకున్న విషయాలను నిత్య జీవితానికి అనువదించుకోవాలని అనువదించుకోవాలని అప్పుడే నేర్చుకున్న అంశాలకు సార్థకత వస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి విద్యార్థితో ముచ్చటించారు విద్యార్థులు చేసిన మోడల్స్ ను పరిశీలించి అవి ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకున్నారు. అంతే కాకుండా చిన్నచిన్న విషయాలను కూడా లోతుగా పరిశీలించి వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కోణాన్ని అర్థం చేసుకోవాలని, ప్రతిదీ శాస్త్రీయంగా ఆలోచించడం అలవాటు చేసుకుంటే అభివృద్ధి వైపు మన అడుగులు పడతాయని ఆయన తెలిపారు.తదనంతరం సైన్స్ ఫెయిర్ లో పాల్గొంటున్న విద్యార్థులకు సుస్థిర భవిష్యత్ కోసం ఆరోగ్య సంరక్షణలో చిరుధాన్యాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది. 66 మంది విద్యార్థులు పాల్గొన్నారు.జవహర్ బాల భవన్ విద్యార్థులచే ఏర్పాటుచేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులందరిని ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ ఫాతిమా రెడ్డి,డి.సి.ఇ.బి.సెక్రెటరి మారం స్వదేశీ కుమార్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కర్ర అశోక్ రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రావు,గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, కె.ఎస్ అనంతాచార్య, యం.ఇ.ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతో విధులు నిర్వహించాలి

– ఎస్సై కొట్టె ప్రసాద్

రామగిరి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :
క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో కానిస్టేబుళ్లు విధులు నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సై కొట్టె ప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని కమాన్పూర్ పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరిన 08 మంది

నూతన కానిస్టేబుళ్లకు ఆదివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కొట్టే ప్రసాద్ మాట్లాడుతూ పై అధికారుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలని అన్నారు. క్రైమ్ జరిగిన చోట తప్పకుండా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై కలుపుగోలుగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రతిక్షణం అలర్ట్ గా ఉండాలని అన్నారు. ముత్తె ప్రకాష్ కందుకూరి వంశీకృష్ణ ,జొన్న రాజేష్ కుమార్, నర్మెటి వినోద్, కల్లేపల్లి శ్రీనాథ్, షేర్ల సరిత, బంగారు సంగీత, ఎలుకపల్లి జాహ్నవి లు విధుల్లో చేరారు.

షానగర్– కొత్తపల్లి రోడ్డు పూర్తి చేయకుంటే ఎస్ ఇ కార్యాలయం ముట్టడి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

చొప్పదండి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో షానగర్ – కొత్తపల్లి రోడ్డు గురించి విలేకరుల సమావేశం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ షానగర్ నుండి మోతె,కొరటపెల్లి మీదుగా కొత్తపెల్లి వరకు ఆర్ అండ్ బి రోడ్డు 2.14 కోట్ల రూపాయల తో మంజూరు అయిందని తెలిపారు. అయితే ఇంతవరకు కూడా పూర్తి చేయలేదని,రోడ్డు పూర్తి చేయక పోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పలు గ్రామాల ప్రజలు ఆ రోడ్డు మీద పడి

ప్రమాదాల బారిన పడ్డారని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ఎవరు భరోసా కల్పిస్తారని ప్రశ్నించారు.వారి కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం చెల్లించాలని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే రోడ్డు పనులు రెండు రోజుల్లో ప్రారంభించాలని హెచ్చరించారు.లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరుపున ఈ నెల 3 వ తేదీన ఎస్ ఇ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ ఎంపీటీసీ మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్,మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్,బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలు

చొప్పదండి ,డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):
చొప్పదండి ముదిరాజ్ సంఘం భవనంలో ఆదివారం తెలంగాణ మలిదశ తొలిఅమరుడైన పుట్టకొక్కులఅలియాస్ (పోలీస్) కిష్టయ్య ముదిరాజ్ 15వ

వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టయ్య త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేష్, ఉపాధ్యక్షులు నూనె శేఖర్, ప్రధాన కార్యదర్శి పిట్టల సంపత్, గణవేని లచ్చయ్య, సుంచు శ్రీను,ఉత్తర్ల శ్రీను, కీర్తి కనకయ్య, పిట్టల ఎల్లయ్య, సుంచు కొమురయ్య,పిట్టల తిరుపతి, పిట్టల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రాక సందర్భంగా సన్నాహక సమావేశం

చొప్పదండి ,డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి): ఈనెల 4న పెద్ద పల్లి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసే బహిరంగ సభకు మండలం నుండి భారీగా జన సమీకరణ చేయాలని నిర్ణయించారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, మండల కాంగ్రెస్ నాయకులు గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, తోడేటి దేవిడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, కళ్యాణపు శ్రీనివాస్, మావురం రాములు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

పాల్వంచ/ డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధి కిన్నెరసాని పర్యాటక

ప్రాంతాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని కలియ తిరుగుతూ మరింత అభివృద్ధి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. టూరిజం, ఫారెస్ట్, కేటీపీఎస్ అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించాలని, పర్యాటకులను ఆకర్షించే విధంగా వెదురు బొంగు లతో కట్టడాలు చేయాలని కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం, ఫారెస్ట్, కేటీపీఎస్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాసనసభ్యుడే సామాన్యుడిగా....

వన సమారాధనలో వరుసలో నిలబడిన ఎమ్మెల్యే... నిరాడంబరతకు నిలువెత్తు రూపం....

భద్రాచలం /డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి) :
నేటి ప్రజాస్వామ్య దేశంలో గ్రామపంచాయతీ వార్డు మెంబరే ఆర్భాటాలు చేస్తుంటే ఆయన సాక్షాత్తు భద్రాచలం నియోజకవర్గానికి శాసనసభ్యులు. వృత్తిపరంగా వైద్యుడిగా ఉన్న ఎమ్మెల్యే వెంకట్రావు సాదాసీదా మనిషిగా అందరిలో కలిసి పోయే గుణం కలిగిన వ్యక్తిగా పేరు ఉంది. ఆ విషయాన్ని మరోసారి రుజువు

చేశారు. ఆదివారం స్థానిక రాజుగారి తోటలో ద్వారకానగర్ కాలనీ వాసులు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అదే కాలనీలో ఉంటున్న ఏమ్మెల్యే తెల్లం వెంకట్రావు కుటుంబ సభ్యులతో హాజరైయ్యారు ... అందరితో ఆడుతూపాడుతూ చక్కగా గడిపారు ... అనంతరం మధ్యాహన భోజన సమయంలో అందరితో పాటు సామాన్యుడిలా ప్లేట్ ను పట్టుకొని వరుస లో నిల్చున్నారు. శాసనసభ్యుడు అయిన సామాన్యుడిగా వరుస లో నిల్చోవడంతో ... నిరాడంబరతకు నిలువెత్తు రూపం ఎమ్మెల్యే వెంకట్రావు అంటూ కాలనీ వాసులు చర్చించుకున్నారు.

ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి –రమ

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి) :
భద్రాచలం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు రమ

గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అగ్రగామిగా ఉండాలి అంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోని అభివృద్ధి చెందాలని సూచించారు. వ్యవసాయం, తరగని ఇంధన వనరులు మొదలైన వాటిని వినియోగించుకుని భారతదేశంలోనే మన రాష్ట్రాన్ని ప్రప్రథమంగా ఉంచేందుకు విద్యార్థి దశ నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఉండి విద్యార్థులు విద్యలో 100 శాతం ఉత్తీర్ణతకి కృషి చేయాలని విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందాలని వివరించారు. ఈ సందర్భంగా పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై వ్యాసరచన నిర్వహించారు. పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

8వ డివిజన్ వైయస్సార్ కాలనీ లో టిడిపి సభ్యత్వ నమోదు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం కార్పొరేషన్ లోని ఎనిమిదవ డివిజన్ వైయస్సార్ కాలనీలో డివిజన్ నాయకురాలు మేకల సత్యవతి ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు దేశం పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై కార్యకర్తలందరూ అభిమానులు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని గతంలో రెండు లక్షల రూపాయలు ఉన్న ప్రమాద బీమా సౌకర్యాన్ని 2024 26 సంవత్సరానికి 5 లక్షల రూపాయ లకు పెంచడం జరిగింది అని అన్నారు ఈ సభ్యత్వ నమోదుకు ప్రజలు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా సీతయ్య పార్లమెంటు అడహకు కమిటీ సభ్యులు వడ్డె%శీ%.విజయ్, ఖమ్మం నగర నాయకులు గుండె పిన్ని నాగేశ్వరావు ఆర్ నాగాచారి సృజన తదితరులు పాల్గొన్నారు.

గందోత్సవంతో గుబాంచిన మతసామరస్యం

ఇల్లందులో ఘనంగా 22వ ఉర్సు ఉత్సవాలు.. ఉర్సు ఉత్సవంలో పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మికం

అలరించిన నృత్యాలు, కోలాటాలు

ఇల్లందు/ డిసెంబర్ 1(ప్రజాజ్యోతి) :
ఉర్సు మహోత్సవంలో ఇల్లందు ప్రాంతమంతా ఆధ్యాత్మిక చింతలతో పరవశించిపోయింది.

వేలాదిగా ఉర్సు మహోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన భక్త జనంతో పట్టణంలోని పురవీధులన్నీ కిక్కిరిసిపోయాయి. 22 ఏళ్లుగా ఇల్లందులో జరుగుతున్న ఉర్సు వేడుకల్లో కుల మతాలకు అతీతంగా వేలాదిగా భక్తులు తరలివచ్చారు. శాంతికి ప్రతిరూపంగా భక్తజనం అంతా తెల్లని వస్త్రాలు ధరించి ఎంతో క్రమశిక్షణతో పట్టణంలోని హుసేన్–హుసేన్ నాల్ హైదర్ నుంచి సత్యనారాయణ పురం లోని దర్గాకు పవిత్ర సందళ్, నిషానీలను బగ్గీలతో ఎంతో క్రమశిక్షణతో ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించారు. సందల్ ఊరేగింపులో భాగంగా భక్తజనం అంతా ఎంతో భక్తిశ్రద్ధలతో అడుగడుగున పవిత్ర జనాలతో స్వాగతం పలికారు. పట్టణం నుండి ప్రారంభమైన ఉర్సె షరీఫ్ ఉత్సవాలు ఆలయ మాలిక్ లు, భక్తులు, అయ్యప్ప మాలదారులు తీసుకొచ్చారు. ఊరేగింపు అనంతరం సత్యనారాయణ పురం దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉర్సు మహోత్సవంలో కుల మతాలకతీతంగా జిల్లా నుంచి కాకుండా ఉమ్మడి రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. 22 సంవత్సరాలుగా ఇల్లందులో కొనసాగుతున్న హజరత్ ఖాసీం దుల్హ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఇల్లందు పట్టణంలోని నెంబర్ 2 బస్తీలో వెలసిన హజరత్ కాసిం దుల్హ దర్గా షరీఫ్ కు సంబంధించిన ఉర్సు ఉత్సవం ఎంతో

కన్నుల పండుగగా సాగుతుంది. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి తరువాత వచ్చే అమావాస్య రోజున నిర్వహించే ఈ ఉర్సు మహోత్సవం ప్రతి ఏటా భక్తజనం పెరుగుతూ వస్తున్నారు. గతంలో పట్టణానికే పరిమితమైన ఈ ఉర్సు ఉత్సవాలను రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పోటేత్తుతున్నారు. నమ్మి కొలిచిన వారి కోరికలు తీర్చే విధంగా హాజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్ విరాజిల్లుతుందని భక్తులు పేర్కొంటున్నారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో మతాలకతీతంగా భక్తులు పాల్గొంటూ మతసామరస్యానికి భిన్నత్వంలో ఏకత్వంగా హజరత్ నాగుల్ మీరా ఉర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయని భక్తులు పేర్కొంటున్నారు.

భద్రాద్రి రామయ్యకు సువర్ణ పుష్పార్చన

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 1(ప్రజాజ్యోతి) :
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి అర్చకులు సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఉదయం 4 గంటలకే అర్చకులు

స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, నిత్య బలిహరణం, పవిత్ర గోదావరి జలంతో అభిషేకం తదితర నిత్య పూజా కార్యక్రమాలు యథావిధిగా జరిపారు. అనంతరం రామయ్య నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భద్రాచలం రామాలయంలో ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల తాకిడి పెరిగింది. ఖమ్మం, భద్రాద్రి జిల్లా నుంచి కాకుండా పలు జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు ఉదయాన్నే రామాలయానికి చేరుకున్నారు. ముందుగా పవిత్ర గోదావరిలో భక్తులు స్నానాలను ఆచరించి మొక్కులు చెల్లించారు. తదనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

దేవస్థానంలో ప్రజా పాలన విజయోత్సవాలు ప్రారంభం

భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం ప్రజా పాలన విజయోత్సవాలను ఆలయ ఈవో రమాదేవి ప్రారంభించారు.
ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు దేవస్థానంలో ప్రజా పాలన విజయోత్సవాలు గోపూజతో ప్రారంభం అయిందని ఈవో తెలిపారు. నేటి నుంచి తొమ్మిది రోజులపాటు ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు.

ఉత్సాహంగా కొనసాగిన ప్రజా పాలన విజయోత్సవ 2కె రన్

జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సునీల్ రెడ్డి సర్దార్ పటేల్ స్టేడియం నుండి జెడ్పీ సెంటర్ వరకు 2కె రన్ నిర్వహణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయిన సందర్భంగా ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ప్రజాపాలన విజయోత్సవ 2కె రన్ నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సునీల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం సర్దార్ పటేల్ స్టేడియం నుండి నిర్వహించిన 2కె రన్ ను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు కలిసి జిల్లా పరిషత్ సెంటర్ వరకు 2కె రన్ ను ఉత్సాహంగా కొనసాగించారు. యువత, ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా అవగాహన కల్పిస్తూ 2కె రన్ నిర్వహించడం జరిగిందని, నిత్యం తమ దైనందిన జీవితంలో ఎన్నో ఒత్తిడులకు గురి అవుతూ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయడం వలన ఎన్నో సమస్యలు ఎదురౌతున్నాయని ఎల్లప్పుడూ ధృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా ఆరోగ్య వ్యాయామాలు, ఆహార నియమాలు పాటించి వ్యక్తిగత శ్రద్ధ వహిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువతీ, యువకులు, ఉద్యోగులు, క్రీడాకారులు, పోలీసు, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల పై బీఆర్ఎస్ ది కపట ప్రేమ

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
గురుకులాల పై బీ ఆర్ ఎస్ చూపిస్తుంది కపట ప్రేమ మాత్రమే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఎద్దేవా చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ రెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వంకెడ్ మండలం ఆశ్రమ పాఠశాలలో చిన్నారి మరణించడం చాలా బాధాకరం వారి మరణం పట్ల ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. గురుకులాలపై బీఆర్ఎస్ ది ద్రుత్రరాష్ట్ర ప్రేమనే. అంటే అది ముమ్మాటికి గుడ్డి ప్రేమనే తెరాస నాయకులు శవాలపై రాజకీయాలు చేస్తున్నారు గురుకుల పాఠశాల నందు ఒక విద్యార్థిని ఫుడ్ పాయిజన్ ద్వారా మరణించింది సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడం జరిగింది..

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మరియు మంత్రిమండలి ఎమ్మెల్యే అక్కడ జరిగిన విషయంపై పర్యవేక్షణ చేస్తూ ఇంకోసారి అలాంటి తప్పు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తూ వారికి అన్ని విధాలుగా తోడు ఉంటున్న ఈ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు వారి ప్రభుత్వం కోల్పోయిన దగ్గర్నుంచి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు వారికి ఆనాడు చిత్తశుద్ధి ఉంటే ఈనాడు ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేవి గతంలోని మీ పార్టీలో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు గురుకులాల సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు నియమించిన కాంట్రాక్టర్లు సోమరిపోతు అధికారులు నిర్లక్ష్యం ద్వారా ఈరోజు ఘటన జరిగింది దాన్ని సరిదిద్దుకొని మా ప్రభుత్వ ముందుకు నడుస్తుంది ఎన్నో తప్పులు చేసిన మీ గత ప్రభుత్వం ఈరోజు తెలంగాణ ప్రజలకు శాపంగా మారిందని తెలియజేస్తున్నాను.
గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేపర్ లీకేజిలు నిరుద్యోగుల బలిదానాలు చూశామనీ కానీ నేడు ప్రజా ప్రభుత్వంలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని అన్నారు. మా ప్రభుత్వంపై మా మంత్రి మండలి పై బురదజల్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చేతులు ముడుచుకొని కూర్చోరని మీకు తగిన బుద్ధి చెప్పడానికి మేము ఎప్పుడు సిద్ధంగానే ఉన్నామని మీ వక్రబుద్ధిని మానుకొని అసలైన ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకురండి లేనియెడల బీఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగానే ఉంటుందని హెచ్చరించినారు.

అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం స్థానిక రామాలయం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఇరుముడి కార్యక్రమం సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమం

ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత 40 రోజుల నుండి ఎంతో నిష్టతో, కఠినమైన నియమాలతో దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకున్న బానోత్ వీరన్న గురుస్వామి, జక్కంపూడి ఉపేందర్ గురు స్వామి బాదావత్ నాగరాజ్ స్వామి, భూక్య రవి స్వామి దాదాపు 40 మంది అయ్యప్ప స్వాముల శబరి యాత్ర ప్రశాంతంగా జరగాలని, కోరుకుంటున్నట్లుగా తెలిపారు. తమిళనాడులో కురుస్తున్న భారీ వర్షాలను జాగ్రత్తగా గమనించి, అందరూ ఎట్టి పరిస్థితులలో కూడా అందరూఒకే చోట ఉండేటట్లుగా కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జున రావు, గుంటుపల్లి వెంకట్రావు, శీలం పుల్లయ్య భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దిండిగల శబరి నాథ్, అల్లిక బక్కయ్య గుగులోత్ కిషన్, మొగిలి ముత్తిలింగం, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి. జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు

కారేపల్లి,డిసెంబర్ 1,ప్రజా జ్యోతి:
మున్నూరు కాపు కులస్తులంతా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు అన్నారు.సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన వేడుకను ఇల్లందు ఖమ్మం– ప్రధానా రహదారి పక్కన గల మామిడి తోటలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ.. కాపులు రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అందరం సంఘటితంగా ఉండి ఏదైనాసాధించవచ్చునని, ఐక్యమత్యంతో మెలిగి మన హక్కులు,సమస్యల సాధన కోసం ముందుకు సాగి మున్నూరు కాపు బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వన మహోత్సవ వేడుకలో చిన్న, పెద్దలు, మహిళలు ఆటా,పాటలతో రోజంతా సరదాగా గడిపారు. ఆట పాటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ,జిల్లా నాయకులు కనీశెట్టి నరసయ్య,పగడాల మంజుల, నర్సింగ్ శ్రీనివాసరావు,అడప పుల్లారావు,హనుమకొండ రమేష్,వై ప్రకాష్, తేళ్ల శ్రీనివాసరావు,పగడాల నాగేశ్వరావు,నూకల శ్రీదర్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్, కోశాధికారి వాకాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 16న పీసీ జువెలర్స్ స్టాక్ స్ప్లిట్ ఖరారు

బంజారాహిల్స్, డిసంబర్1(ప్రజాజ్యోతి) :
భారతదేశంలో అతి వేగంగా విస్తరిస్తున్న ఆభరణాల సంస్థలలో ఒకటైన పీసీజీ జువెలర్ లిమిటెడ్ తన ఈక్విటీ షేర్లను 1:10 నిష్పత్తిలో విభజించి (స్టాక్ స్ప్లిట్) కోసం 16డిసెంబర్ 2024న రికార్డ్ డేట్‌గా ప్రకటించిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక ఈక్విటీ షేర్‌ను 10ఈక్విటీ షేర్లుగా విభజించడమే స్టాక్ స్ప్లిట్ అని వివరించారు. ఇటీవలి కాలంలో తమ కంపెనీ 3,38,85,000 వారెంట్లను ఈక్విటీ షేర్లుగా మార్చడం ద్వారా రూ.142.82 కోట్ల నిధులు సమీకరించిందని, ఈ వాటాలను 'నాన్-ప్రొమోటర్, పబ్లిక్ కేటగిరీ'కి చెందిన 35మందికి కేటాయించిందని వెల్లడించారు. 30సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసికంలో అత్యుత్తమ ఆర్థిక ఫలితాలను కంపెనీ ప్రకటించిందని పేర్కొన్నారు.

హైదరాబాద్ టైమ్స్ ఫ్యాషన్ వీక్ 2024

గ్రాండ్ ఫినాలే షో లో మెరిసిన సినీతారులు
ర్యాంప్ వాక్ తో అలరించిన మోడల్స్.

బంజారాహిల్స్, డిసంబర్1(ప్రజాజ్యోతి) :
బంజారా హిల్స్ లోని పార్క్ హయత్ హోటల్ లో రెండవ రోజు హైదరాబాద్ టైమ్స్

ఫ్యాషన్ వీక్' ఆకట్టుకుంది. శ్రీ ఆదిత్య లగ్జరీ వింటేజ్ సమర్పణలో రెండు రోజుల ప్రదర్శనలో భాగంగా చివరి రోజు థీమ్ లతో డిజైనర్ తీర్చిదిద్దిన డిజైనర్ దుస్తులను మోడల్స్ ర్యాంపు పై ప్రదర్శించారు. ప్రదర్శనలో భాగంగా డిజైనర్లు ఎన్ఐఎఫ్ గ్లోబల్ స్టూడెంట్స్, అధ్వారియా సిల్క్స్, స్టార్ లైఫ్ షాఫీక్ రెహ్మాన్, మనసా స్టూడియో, రాజ్యలక్ష్మి గుబ్బ పల్లవి జైపూర్ మరియు సాహిల్ కచ్చర్ ప్రముఖ డిజైనర్స్ లకు చెందిన డిజైన్ కలేషన్స్ ప్రముఖ సినీతారలు రెజినా, ఈషా రెబ్బ మరియు బాలీవుడ్ నటి దియా మీర్జా షో స్టాపర్స్ గా మెరిచారు. ర్యాంప్ వాక్ తో మోడల్స్ అలరించారు . దాదాపు 16 మంది డిజైనర్లు రూపొందించిన సరి కొత్త డిజైన్లను ఈ రెండు రోజుల ప్రదర్శనలో చూపనున్నారు నగరం తో పాటు ముంబై ఢిల్లీ ప్రాంతాలకు చెందిన మోడల్స్ పలువురు ఇక్కడ ర్యాంపుపై సందడి చేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత వైఖరిని ప్రజలకు తెలియపరచాలి

స్థానికంగా ఉన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలి
ఈనెల 9న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :
భారత రాష్ట్ర సమితి మేడ్చెల్ జిల్లా పార్టీ కార్యాలయం ఈనెల 9న ప్రారంభోత్సవ

కార్యాక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం లోని ప్రతీ ఒక్క బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త హాజరుకావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావుతో పాటు పలువురు మాజీ మంత్రులు, జిల్లా పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించేందుకు డివిజన్ ల వారీగా కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్యనాయకులు కృషి చేయాలని సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ ల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలి వచ్చేలా చూడాలని తెలిపారు. ప్రజా సమస్యల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కార్పొరేటర్లకు సూచించారు. అభివృద్ధి పనుల నిర్వహణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత వైఖరిని ప్రజలకు తెలియజేస్తూ స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, నబిహాగౌసుద్దీన్, రోజాదేవి రంగారావు, నియోజకవర్గం కో- ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ బాబురావు, శ్రీహరి, అధ్యక్షులు, శాఖయ్య, సురేష్ యాదవ్, ఐలయ్య, అంబటి శ్రీను, భిక్షపతి, ఇర్ఫాన్, సంతోష్, సెక్రటరీ వెంకటేష్, సుదర్శన్ రెడ్డి, హరినాథ్, ఖాజా, నరేష్, తిరుపతి, ఎర్రబెల్లి సతీష్, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు రెయిన్ అలర్ట్

రెండురోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు
పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు

తుపాన్ ప్రభావంతో తెలంగాణకు ఐఎండీ వర్ష సూచన ఇచ్చింది. రెండురోజులపాటుఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. ఎల్లుండి నుంచి తేలికపాటి నుంచి మోస్తారు వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నైరుతి బంగాళాఖాతంలోని 'ఫెంగల్ ' తుపాన్ శనివారం తీరాన్ని తాకింది. తమిళనాడు-పుదుచ్చేరి తీరాల దగ్గర కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరం దాటింది. అయితే తుపాన్ ప్రభావంతో ఏపీ, తెలంగాణలో వర్షాలు కురవనున్నాయి. తెలంగాణలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు చాలా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. తెలంగాణలోని (డిసెంబర్ 1) కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 2వ తేదీన మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట జిల్లాల్లోనూ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లోనూ వానలు పడనున్నాయి. ఈ జిల్లాలన్నింటికి హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

-కోర్టు తీర్పు సాకుతో కాలయాపన చేయొద్దు
-రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి
-విజయవంతంగా సికింద్రాబాద్ జర్నలిస్టుల సమావేశం

సికింద్రాబాద్, డిసంబర్1(ప్రజాజ్యోతి) :
జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై రాష్ట్ర ప్రభుత్వం కోర్టు తీర్పులను సాకుగా

చూపి గత ప్రభుత్వం లాగా అన్యాయం చేయొద్దని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సికింద్రాబాద్ నామాలగుండు సమీపంలోని బీఎన్ ఆర్ గార్డెన్స్ లో సికింద్రాబాద్ నియోజకవర్గం జర్నలిస్టుల సమావేశం, హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, జీహెచ్ ఎంసీ పరిధిలో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు స్థలం కేటాయింపులు చేయొద్దని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం అత్యంత బాధాకరమని, జర్నలిస్టులను ఉన్నత వర్గాలతో పోల్చడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల్లో ఇళ్ల స్థలాల సమస్య ప్రధానమైందని, గత ప్రభుత్వం కోర్టు కేసు సాకుతో పదేండ్లు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకుండా కాలయాపన చేసిందని ధ్వజమెత్తారు. జీహెచ్ ఎంసీ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ త్వరలో కార్యాచరణ చేపడుతుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, జర్నలిస్టుల ఈ సంఘంలో సభ్యత్వ తీసుకుని సమస్యల సాధన కోసం జరిగే పోరాటాల్లో

భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మాత్రమే జర్నలిస్టుల పక్షాన పోరాడుతుందని, కుల మతాలకు అతీతంగా కలం కార్మికులంతా ఒక్కటే అన్న నినాదంతో హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. జర్నలిస్టులంతా సమిష్టిగా సంఘంలో సభ్యులుగా చేరి సమస్యలపై జరగబోయే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

హెచ్ యూజే నాయకుడు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఈ.చంద్రశేఖర్, రాజశేఖర్, హెచ్ యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి

మొదటిపేజీ తరువాయి..

కలెక్టరేట్ హెలిపాడ్ వద్దకు చేరుకున్న మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం

పలికారు. ధాన్యం కొనుగోలు పై అధికారుల తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందని అన్నారు. డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులు/ ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100% ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలని అన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని అన్నారు. సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. తక్కువ ఖర్చుతో రైతులకు సాగు నీరు అందించే పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఉత్తమ్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సమృద్ధిగా నీరు అందుబాటులో ఉంటూ, కాస్ట్ బెనిఫిట్ నిష్పత్తి సానుకూలంగా ఉన్న పనులను సంబంధిత ఎమ్మెల్యేలతో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు.రోళ్ళ వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ, ఆర్ %డ% ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని అన్నారు. రోళ్ళ వాగు పై క్షేత్రస్థాయి నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. మన రాష్ట్రంలో ప్రస్తుత ప్రాజెక్టులలో సాగు నీరు ఎంత ఉంది, యాసంగి పంటకు ఎంత విడుదల చేస్తాం అనే అంశంపై సమగ్ర ప్రణాళిక తయారు చేసి రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించి భూ సేకరణ కోసం అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామని, గౌరవెల్లి కాల్వ పనులు త్వరగా చేపట్టేలా స్థానిక రైతులతో మాట్లాడి కోర్టు కేసు విత్ డ్రా చేయించాలని మంత్రి సూచించారు. పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న చెరువుల మరమ్మత్తు పనులు ప్రతిపాదనలు తయారు చేయాలని, వచ్చే వానకాలం నాటికి ఆ చెరువులను బాగు చేయాలని మంత్రి ఉత్తమ ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని అన్నారు. వరదల సమయంలో మరమ్మత్తుకు గురైన చెరువులను బాగు చేయాలని, జిల్లాలో ఉన్న చిన్న లిఫ్టుల నిర్వహణ నిధులు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్, ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానేళ్ళ ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని, కాలువల పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని, భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులు, మలక్ పేట రిజర్వాయర్ కాలువ, అప్పర్ మానేరు పనులు ప్రాధాన్యత అందించాలని కోరారు. అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ముఖ్య మంత్రి సభ నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు, సన్న రకం వడ్లకు బోనస్ వంటి అంశాల పై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.16.50 పెంపు

మొదటిపేజీ తరువాయి..

ధరపై రూ.4 వరకు పెంచింది. ఇక గృహ వినియోగ 14.2 కిలోల సిలిండర్ ధరలను మాత్రం పెంచలేదు. గత నెలల ప్రారంభంలో కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ లిండర్ ధరను రూ.62 పెంచగా.. అక్టోబర్ 1న రూ.48.5 పెరిగి రూ.1,740కి చేరింది. ఆగస్ట్ 1న సిలిండర్‌పై రూ.6.5 పెరిగింది. సెప్టెంబర్ 1న రూ.39 పెరిగింది. ఇప్పటికే పెరిగిన ధరలతో అందరూ ఇబ్బందులుకు గురవుతున్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో సిలిండర్ల ధరల పెంపుదలతో ఎల్‌పీజీపై ఆధారపడే వాణిజ్య సంస్థలు, చిరువ్యాపారులపై భారీగా ప్రభావం పడే అవకాశం ఉన్నది. కమర్షియల్ ఎల్‌పీజీ ధరలు పెరిగినప్పటికీ డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలో మార్పులు చేయకపోవడం స్వల్పంగా ఊరటనిచ్చినట్లయ్యింది. అంతర్జాతీయ చమురు ధరల ట్రెండ్‌కు అనుగుణంగా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరను ఆదివారం 1.45 శాతం పెంచారు. దేశ రాజధానిలో ఏవియేషన్ టర్బైన్ ఇంధనం (%ూఖీ%) ధర కిలోలీటర్‌కు రూ.1,318.12 పెరిగి రూ.91,856.84కి చేరింది. తాజాగా పెరిగిన ధరలతో కోల్‌కతాలో రూ.1927, ముంబయిలో రూ.1771, చెన్నైలో రూ.1980, హైదరాబాద్‌లో రూ.2066 పలుకుతున్నది. ఇక డొమెస్టిక్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.803 ఉండగా.. ఉజ్వల పథకం లబ్ధిదారులకు రూ.603కే అందుబాటులో ఉంది. ముంబయిలో రూ.802.50, చెన్నైలో రూ.818.50, హైదరాబాద్‌లో రూ.855 వద్ద కొనసాగుతున్నది.

కేసులు ఎదుర్కోవడం కొత్త కాదు

మొదటిపేజీ తరువాయి..

చూశామని అన్నారు. అదానీ గ్రూప్ కు ఇలాంటి కేసులను ఎదుర్కోవడం కొత్త కాదని స్పష్టం చేశారు. ఇలాంటి సమస్యలు, దాడులు తమను మరింత దృఢంగా మార్చుతాయని గౌతమ్ అదానీ పేర్కొన్నారు. మా సంస్థకు ఎదురయ్యే ప్రతి అడ్డంకి ఒక విజయసోపానంగా మారుతుంది అని వ్యాఖ్యానించారు. భారత్ లో సోలార్ ఎనర్జీ ఒప్పందాలు కుదుర్చుకునేందుకు లంచాలు ఇచ్చినట్టు అదానీ గ్రూప్ సంస్థలపై ఇటీవల ఆరోపణలు రావడం తెలిసిందే. ఈ ఆరోపణలతో అమెరికాలో కేసులు నమోదు కాగా, భారత్ లో తీవ్ర రాజకీయ దుమారం రేగింది.

రెండేళ్ల కనిష్టానికి జీడీపీ వృద్ధి రేటు

మొదటిపేజీ తరువాయి..

రిటైల్ ద్రవ్యోల్బణం 6.21 శాతానికి పెరిగిందని, గత ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే, ఆలుగడ్డలు, ఉల్లి ధరలు 50 శాతం పెరిగాయని, రూపాయి విలువ 84.50కు పడిపోయిందని అన్నారు. నిరుద్యోగం ఇప్పటికే 45 సంవత్సరాల కంటే అధిక నిరుద్యోగిత స్థాయిని నమోదు చేసిందని చెప్పారు. ఈ గణాంకాలు చూస్తే పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థమవుతుందన్నారు. గత ఐదేళ్లలో కార్మికులు, ఉద్యోగులు, చిన్నవ్యాపారుల ఆదాయం నిలిచిపోవడం, గణనీయంగా తగ్గపోవడం జరిందన్నారు. ఆదాయం తగ్గడంతో డిమాండ్ కూడా తగ్గిందని, రూ.10 లక్షల కంటే తక్కువ ధరల కార్ల షేర్లు 2019లో 80 శాతం ఉండగా ఇప్పుడు 50 శాతం కంటే తగ్గిపోయిందని రాహుల్ వివరించారు. తక్కువ ధరల ఇళ్ల మొత్తం అమ్మకాల వాటా గత ఏడాది 38 శాతం ఉండగా, అది ఇప్పుడు 22 శాతానికి పడిపోయిందని చెప్పారు. ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల డిమాండ్ ఇప్పటికే తగ్గిందని, కార్పొరేట్ పన్ను షేర్ గత పదేళ్లలో 7 శాతం తగ్గిందని వివరించారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగా ఆర్థిక వ్యవస్థలో తయారీ రంగం వాటా 50 సంవత్సరాలలో కనిష్టంగా 13 శాతానికి పడిపోయిందని, ఆ పరిస్థితిలో కొద్ది ఉద్యోగాలు ఎక్కడి నుంచి వస్తాయని రాహుల్ ప్రశ్నించారు. భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఆలోచన అవసరమని, వ్యాపారాల కోసం కొత్త ఒప్పందాలు ముఖ్యమని, అందరికీ సమానావకాశాలు కల్పించినప్పుడే దేశ ఆర్థిక చక్రాలు ముందుకు వెళ్తాయని రాహుల్ తన ట్వీట్‌లో సూచించారు.

ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

మొదటిపేజీ తరువాయి..

వాజేడులో ఇద్దరు అమాయకులను చంపారని వెల్లడించారు. ఇలాంటి ఘటనలు జరగకుండా జిల్లాలో గస్తీ పెంచామని చెప్పారు. ఈ క్రమంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీసు బృందానికి ఈ ఉదయం మావోయిస్టులు ఎదురుపడ్డారని, పోలీసులను చూసి వారు కాల్పులు జరిపారని ఎస్పీ శబరీశ్ వివరించారు. లొంగిపోవాలని హెచ్చరించినా కాల్పులు ఆపలేదని తెలిపారు.

ప్రతీఘాతుక యుద్ధాన్ని తిప్పికొడుతామని ప్రకటించింది. 2024 డిసెంబర్ 2 నాటికి పీ.ఎల్.జీ.ఏ కి 24 సంవత్సరాలు నిండుతాయి. 24 సంవత్సరాల వార్షికోత్సవాలను పురస్కరించుకొని డిసెంబర్ 2 నుండి 8 వరకు పీ.ఎల్.జీ.ఏ వార్షికోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో విప్లవోత్సాహంతో జరపాల్సిందిగా ప్రజలకు, పార్టీ శ్రేణులకు, పార్టీ కమిటీలకు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. దేశంలో

దాంతో, ఆత్మరక్షణ కోసం పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. కాల్పుల అనంతరం ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్టు గుర్తించామని చెప్పారు.

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరుకుంటున్నామని ములుగు ఎస్పీ తెలిపారు. మరోవైపు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ 24వ వార్షికోత్సవాలను డిసెంబర్ 2 నుండ